తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

RNI NO.TELTEL / 2013 /50370

Estd : 2002





# జనంసాక్షి





www.janamsakshi.org

శనివారం 30.11.2024 | సంపుటి : 11 సంచిక : 138 | పేజీలు : 12 వెల: రూ. 4/-

తెలంగాణ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్






రైతుకి పెట్టుబడి సహాయం **రూ. 7,625 కోట్లు** | వ్యవసాయానికి ఉచిత విద్యుత్ **రూ. 10,444 కోట్లు** | ధాన్యం కొనుగోలు **రూ. 10,547 కోట్లు** | వరదల వల్ల పంట నష్టానికి ఆర్థిక సహాయం ఎకరాకు **రూ. 10 వేలు**

42,15,670 మంది రైతులకు భీమా కవరేజ్ నిమిత్తం **రూ. 1,433.33 కోట్లు** ప్రీమియం చెల్లింపు.

పచ్చి రొట్టె ఎరువు తయారీకి 2,36,620 మంది రైతులకు **రూ. 64.65 కోట్లు** సబ్సిడీగా అందజేత.

అకాల వర్షాల మూలంగా నష్టపోయిన 94,672 మంది రైతులకు **రూ. 95.38 కోట్లు** పంట నష్టం చెల్లింపు.

మార్క్ ఫెడ్ ద్వారా **రూ. 611 కోట్లు** రూపాయలతో 87,094 మంది రైతుల నుండి ధాన్యం సేకరణ.

వ్యవసాయ సంబంధిత నీటి పారుదల ప్రాజెక్టుల నిర్మాణ పనులకు **రూ. 10,000 కోట్లు** చెల్లింపు.

హార్టికల్చర్ / ఆయిల్ పామ్ సాగు సబ్సిడీ కింద 50,425 మంది రైతులకు **రూ. 227.38 కోట్లు** అందజేత.

వ్యవసాయ మార్కెట్ యార్డులలో **రూ. 181.98 కోట్ల** వ్యయంతో వివిధ అభివృద్ధి పనుల నిర్మాణం.

## ప్రగతి పథం.. సకల జనహితం.. మన ప్రజా ప్రభుత్వం !

ప్రచురించినవారు: వ్యవసాయ శాఖ, తెలంగాణ ప్రభుత్వం


జనంసాక్షి
www.janamsakshi.org
శనివారం
30 నవంబర్ 2024


# మనుషుల్లో దేవుడిని చూసే దేశంలో చిచ్చు

మానవ సేవే మాధవ సేవ, మనుషుల్లో దేవుడు, ఆచార్య దేవోభవ, మనుషులంతా ఒక్కటే అనుకుంటూ, భావిస్తూ, కలిసి మెలిసి, కులమతాలకు అతీతంగా జీవిస్తున్న భారతదేశంలో ప్రస్తుతం ఏం జరుగుతున్నది. రామమందిరం, బాబ్రీ మస్జీద్ వివాదం అనంతరం రామమందిరం నిర్మాణం, ప్రతిష్టాపన అనంతరం ఇక ఇలాంటి వివాదాలు ఉండవు అన్నారు.మత, వర్గ విభేదాలు, రాజకీయాలకు ప్రార్ధన స్థలాల పరిరక్షణ చట్టం - 1991 స్ఫూర్తికి విరుద్ధంగా కోర్ట్‌ల వ్యవహారం ఉంటున్నది. సంభల్ లో ఇటీవల ఘర్షణలు, మరణాలకు కారణం కూడ ఇలాంటి చట్టం కు వ్యతిరేక తీర్పే అంటే అతిషయోక్తి కాదు. 1947 ఆగస్టు 15కు ముందున్న ధార్మిక విశ్వాసాల మేరకు, ప్రకారం ప్రార్ధనా ప్రదేశాలు ఉండాలి. కొనసాగాలి.

### 1991 చట్టంకు విలువ లేదా..

1991చట్టంకు విలువలేదా, లేదనే అనిపిస్తుంది. దీనికి ఒక అయోధ్య - బాబ్రీ వివాదం మాత్రమే మినహాయింపుగా 1991 చట్టం చేసారు. ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భాగ్వత్ కూడ ఇటీవల మాట్లాడుతూ ప్రతీ మస్జీద్ కింద శివలింగం ను వెతకడం బంద్ చేయాలన్నారు. అయినా ఈ వివాదాలు ఆగడం లేదు. దీనికి పీటిషన్ లు వేసే వారికి 1991 చట్టం కు విరుద్ధంగా కోర్ట్ లు సర్వే ల ఆదేశాలు ఇస్తూనే ఉన్నాయి. దేవుని పేరుమీద తరచూ రాజకీయాలు చేసే వారికి, ఓట్లు దండుకునే వారికి ఇదో అవకాశం అవుతున్నది. జ్ఞాన వాపి వివాదం అనక తప్పదు!మాజీ సిజెఐ చంద్రచుడ్ 2002 లో ప్రార్ధన స్థలాల ప్రాచీన స్వరూపం ఏమిటో నిర్ధారించడం చట్ట విరుద్ధం కాదంటూ చేసిన వ్యాఖ్యలు కూడ వివాదాలు లేవడానికి కారణం అయ్యాయి, అంటే అతిషయోక్తికాదు. ఎప్పటిదాకా ఇలా, ఎక్కడెక్కడ? రానున్న రోజుల్లో ప్రతీ దర్గా, మస్జీద్ కింద మందిరం ఉన్నదనే వాదన కొనసాగే పరిస్థితి వచ్చే ప్రమాదం ఉన్నది.




### అజ్మీర్‌ను టార్గెట్ చేశారు

తాజాగా 800 ఏండ్ల చరిత్ర గల, అప్పటి హిందూ రాజా 42,961తులాల వెండి తో అక్కడ ట్టక్చర ఏర్పాటు చేసి నమ్మకం గా ప్రార్ధనలు చేసిన అంతర్జాతీయంగా ప్రసిద్ధి గాంచిన హిందూ, ముస్లింలు అందరూ వెళ్లే అజ్మీర్ దర్గా కింద మందిరం ఉందని హిందూ సేన రాష్ట్ర అధ్యక్షుడు విష్ణు గుప్త కోర్ట్ లో పిటిషన్ వేయడం దానిని, కోర్ట్ 1991 చట్టంకు విరుద్ధంగా స్వీకరించడం జరిగింది.

### మరోసారి సుప్రీం కోర్ట్ జోక్యం అవసరం

మరోసారి సుప్రీం కోర్ట్ జోక్యం చేసుకుని 2019 లో మాదిరి 1991 ప్రార్ధనా స్థలాల పరిరక్షణ చట్టాన్ని మరోసారి సమర్దించాలి!ఈ దేశంలోని మనుషులకు గుర్తు చేయాలి! ఇదంతా దేశంలో ఏమి జరుగుతున్నది,ఎవరో ఒకరు ఇలా పిటిషన్స్ వేస్తూ వెళుతుంటే పరిస్థితి, వాటికీ కొందరు జడ్జిలు సమర్థిస్తూ సర్వేలు అంటూ ఆదేశాలు జారీ చేస్తుంటే, ఏమనగలం? దేశంలో అధిక ధరలు,భారీగా పెరిగినఅసమానతలు,నిరుద్యోగులు ఉద్యోగాలు లేకుండా పడుతున్న బాధలు,రైతులు అప్పుల భారంతో చేసుకుంటున్న ఆత్మహత్యలు, మహిళల మీద, బాలికల మీద పెరుగుతున్న అత్యాచారాలు,సంగతి ఏమిటి?




### ఆరని మణిపూర్ మంటలు

ఏడాది దాటినా ఆరని మణిపూర్ మంటలు, హింస, అత్యాచారాలు, ఈ దేశం సంపదను అంతా స్కాంల మీద స్కాంలు చేసి లక్షల కోట్లు సంపాదించుకున్న గౌతమ్ అదాని లాంటి కార్పొరేట్ లకు అండగా నిలబడుతున్న కేంద్రం విధానాలు, సైన్యం లో అగ్నివీర్ పేరిట నాలుగేండ్ల క్యాజువల్ లేబర్ లాంటి ఈపీఫ్, గ్రాట్యుటీ, పెన్షన్ లేని ఉద్యోగాల భర్తీ,ప్రభుత్వ ఉద్యోగాల పేపర్ లీకులు, ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని అధికారంలోకి వచ్చి, ఇప్పుడు కనీసం 11 ఏండ్ల పాలనలో ఇవ్వాల్సిన 22 కోట్ల ఉద్యోగాలు బదులు, కనీసం కోటి ఉద్యోగాలు ఇవ్వని పాలకుల ను నిలదీయాల్సింది పోయి ఎడ్డి బాగులోళ్ల మాదిరి ఇంకా మందిర్, మస్జీద్, చర్చ్, అంటూ, హిందూ, ముస్లిం, సిక్కు, ఈసాయిలు అంటూ మనుషుల మధ్యన చిచ్చు పెడుతున్న వారిని అనుసరించడం ఏమాత్రం సరికాదు.

### మానవ హక్కుల కోసం ఒక్కటి అవుదాం

రాజ్యాంగం ప్రకారం పౌరులకు సంక్రమించే హక్కులను హరిస్తున్న వారిని మనుషులంతా ఒక్కటై ప్రశ్నించాల్సిన సమయం ఇది. చెండాడాల్సిన సమయం ఇది. ఆవాజ్ దో హిందూస్తాన్ ఏక్ హై. యహాంకి జమిన్,పాని,జంగల్ కి, సాన్స్ ఏక్ హై. ఆవాజ్ ఏక్ హై. ఇక్కడి మనుషులందరిది. ముందు మనిషి కులం. మనిషి మతం, ఆ తర్వాతే అన్నీ. మానవహక్కుల పరిరక్షణ కోసం కుల, మతాలకు అతీతంగా కలిసి ఉందాం. కలిసి పోరాడుదాం. ఔర్ ఎక్బార్, బార్ బార్ ఆవాజ్ దో హమ్ సబ్ ఏక్ హై.. మనది అంతా మనిషి మతం, మనిషి కులం, మానవ హక్కుల పరిరక్షణ కోసం మనుషులంతా ఒక్కటై పోరాడుదాం. స్వార్ధ రాజకీయాల కోసం, ఓట్ల ద్వారా అధికారం కోసం విద్వేషాలను పెంచి పోషించే, వ్యాపింపచేసే పిడికెడు మందిని, వారి క్రూర మానసిక రోగం ను ఓడించడమే, లక్ష్యం గా ఆవాజ్ దో హమ్ సబ్ ఏక్ హై.. ఓ మనిషి జరా తిరిగి చూడు.



ఎండి.మునీర్
సీనియర్ జర్నలిస్ట్,
విశ్లేషకులు
9951865223

> దేశంలో అధిక ధరలు,భారీగా పెరిగిన అసమానతలు, నిరుద్యోగులు ఉద్యోగాలు లేకుండా పడుతున్న బాధలు, రైతులు అప్పుల భారంతో చేసుకుంటున్న ఆత్మహత్యలు, మహిళల మీద, బాలికల మీద పెరుగుతున్న అత్యాచారాలు, సంగతి ఏమిటి? ఎడ్డి బాగులోళ్ల మాదిరి ఇంకా మందిర్, మస్జీద్, చర్చ్, అంటూ, హిందూ, ముస్లిం, సిక్కు, ఈసాయిలు అంటూ మనుషుల మధ్యన చిచ్చు పెడుతున్న వారిని అనుసరించడం ఏమాత్రం సరికాదు.




# తెలుగు పేపర్ 3 నిర్వహించాలి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. అందులో ఎస్జీటి వారికి కోసం టెట్ పేపర్-1 స్కూల్ అసిస్టెంట్ వారికి టెట్ పేపర్ -2నిర్వహిస్తుంది. ఈ పరీక్ష విధానం వలన తెలుగు, హిందీ, ఉర్దూ భాషా పండిత అభ్యర్థులు, ఈ విధంగా నష్టపోతున్నారు. లాంగ్వేజ్ పండిట్ ల కోసం మన ఒక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ టెట్ పేపర్ -3 నిర్వహిస్తున్నది. అదే విధానాన్ని మన తెలంగాణలో కూడా అవలంబించాలి. లాంగ్వేజ్ పండిట్ లు పేపర్ 2 రాయడం వలన ఇబ్బందులు ఉంటాయి. ఈ పేపర్ లో పండిట్ లకు సంబంధం లేని సోషల్ స్టడీస్, మ్యాథ్స్, సబ్జెక్టులకు సంబంధించి 60 మార్కులు ఉంటాయి. దీంతో టెట్‌లో అర్హత సాధించలేకపోతు న్నామని భాషా పండితులు ఆందోళన చెందుతున్నారు. ప్రతిసారీ టెట్ విషయంలో భాషా పండితులకు నష్టం జరుగుతుంది.టెట్ అర్హత సాధించిన తర్వాత టీచర్ ఉద్యోగం వస్తే భాషా పండితులు, లాంగ్వేజ్ మాత్రమే బోధించాలి. అలాంటప్పుడు ఈ నియమాలు అభ్యర్థులను ఇబ్బందులు పెట్టడానికి విమర్శలున్నాయి. టెట్ ప్రారంభ మైనప్పటి నుండి భాషా పండితులు, సోషల్ కంటెంట్, & మెథడాలజీ, రాయాల్సి వస్తుంది. దీనివలన తాము ఎక్కువ మార్కులు స్కోర్ చేయలేకపోతున్నామని ఆవేదన చెందుతున్నారు. అందువలన సంబంధిత లాంగ్వేజ్, సబ్జెక్టుకు 90 మార్కులు, పెడగజికీ, 30 మార్కులు, ఇంగ్లీష్ కి 30 మార్కులు, కేటాయించాలని టెట్ లోపాలను, సవరించి రాష్ట్ర ప్రభుత్వం, భాషా పండితుల టెట్ పేపర్ 3 నిర్వహించి న్యాయం చేయాలన్నారు.



దేవులపల్లి రమేశ్
తెలుగు పండిట్,
9963701294


# ఆధునిక పెళ్లిళ్లు.. వింత పోకడలు

నేడు ఉన్న సమాజంలో రోజురోజుకి పెళ్లిలు చూస్తుంటే సమాజం ఎటు వైపు పయనిస్తుందో అర్థం కావటం లేదు, పెళ్లిళ్ల పేరుతో వింత పోకడలు కనిపిస్తున్నాయి, మనం చూశాం కొన్ని నెలల క్రితం దేశం లో అధిక ధనవంతుడు అయిన అంబానీ కొడుకు పెళ్లి సుమారు నెల రోజుల పాటు సాగింది, ప్రపంచం వ్యాప్తంగా ముఖ్యులు పెళ్లికి అతిథులు గా హాజరయ్యారు, ఇదే తంతు కాస్త పేద మధ్య తరగతి కుటుంబాల్లో కూడా వచ్చేసింది, పెళ్లి అనగానే అది ఏదో అద్భుతం జరుగుతుంది అన్నట్టు విచ్చలవిడిగా ఖర్చు పెట్టేస్తున్నారు సామాన్యులు.గతంలో పెళ్లి లు: మనం తొంబైయి ఎనభై దశకం లో పెళ్ళిలు గమనిస్తే ఇంత ఆడంబరాలు కనిపించవు, ఆ రోజుల్లో ఇంత డబ్బు కూడా జనాల్లో లేదు,ఉన్న కూడా అప్పుడున్న తరం వాళ్ళు కొద్దిగా డబ్బు విషయం లో ఆలోచన చేసే వాళ్ళు, ఇప్పుడు పర్ కాపీట పెరిగి విచ్చలవిడిగా పెళ్ళిళ్ళకి ఖర్చు పెడుతున్నారు, కొన్ని ఏండ్ల పాటు కష్ట పడి ఆ ఒక్కరోజే విచ్చలవిడిగా ఖర్చు పెట్టడం జరుగుతుంది, ఈ తంతు మారాలి.

**ఎంత ఖర్చు చేస్తే అంత గొప్ప:**

నేడు ఉన్న పెళ్ళిళ్ళ తిరి పరిశీలిస్తే ఒక సామాన్య కుటుంబంలో కూడా కొన్ని ఏండ్ల పాటు సంపాదించి, అప్పులు చేసి మరీ సమాజం మెప్పు కోసం విచ్చలవిడిగా ఖర్చు పెడుతున్నారు, సుమారు ఒక కుటుంబం లో బందువులు కనీసం వంద మంది ఉంటే నేడు వాళ్ళు ఒక్కో పెళ్ళిలో వెయ్యి నుండి పది ఐదు వందల దాకా పిలిచి మరి చేస్తున్నారు, మనకి తెలియని దూరపు బంధువుల సైతం పిలవడం జరుగుతోంది, ఇదే జనాబా పెళ్లికి వచ్చి తిని వెళ్తారు తప్ప మళ్ళీ మరుసటి రోజు పెళ్లి గుర్తు కూడా ఉండదు, ఇలాంటి వాటి కోసం నేడు ఉన్న ప్రజలు తాపత్రయ పడుతున్నారు ఇదంతా అనవసం అని భావించాలివింత పోకడలు:నేడు ఉన్న పెళ్ళిళ్ళు చూస్తే వింత పోకడలు మనకి కనిపిస్తాయి,





అయితే అందులో ప్రి వెడ్డింగ్ షూట్ అని చేస్తారు. దానికి సుమారు లక్ష రూపాయలకుపైనే ఖర్చవుతుంది. అది అంత గొప్పగా భావించడం జరుగుతుంది, పెళ్ళిళ్ళలలో తాగి చిందులు వేయడం కోసం అధిక సౌండ్ ఎఫెక్ట్స్ తో కూడుకున్న డిజె సౌండ్స్ పెట్టి సౌండ్ పొల్యూషన్ చేయడం జరుగుతుంది, దాని వల్ల ఎంతో మంది గుండె సంబంధిత వ్యాధులు ఉన్న వాళ్ళు అధిక శబ్ధం వల్ల ప్రాణాలు పోయే అవకాశం ఉంది అని చెప్పవచ్చు, ఇటీవల కాలంలో కొన్ని చోట్ల డిజే ను బ్యాన్ చేయడం జరిగింది, నేటి సమాజం అప్పులు చేసి మరి స్థాయికి మించి జనాభా ను పిలిచి పెళ్ళిళ్ళు చేయడం ఇదంతా ఉన్నవాడికి చేస్తే అది కాస్త సామాన్య ప్రజానికానికి కూడా ప్రభావం చూపుతుంది అని చెప్పవచ్చు.

ముఖ్యంగా సామాన్య ప్రజానీకం గుర్తు పెట్టుకోవాల్సిన విషయం ఇంటి అంటే ఎన్ని రకాలుగా ఖర్చు పెట్టిన ఎవరు ఏం అనరు, సమాజం లో ని స్థాయి ఏంటో చెప్తుంది, కానీ సామాన్య ప్రజానీకం కానీ మధ్య తరగతి ప్రజలు కానీ, ఆలోచన చేయాల్సిన విషయం ఇది, పెళ్ళిళ్ళ పేరుతో అధిక ఖర్చులు పెట్టడం మానేయండి, ఈ రోజు అప్పులు చేసే పెట్టిన ఖర్చు రేపు సంపాదించాలంటే ఎన్ని రోజులు పడుతుంది అని ఆలోచన చేయాలి, ధనవంతులు ఉన్న వాళ్ళు చేస్తున్నారు అని మనం చేయడం చాలా బుద్ధి హీనంగా భావించాలి, కాబట్టి పెళ్ళిళ్ళ పేరుతో అధిక ఖర్చులు పెట్టడం మానెయ్యాలి అని బావి భారత సమాజాన్నీ కోరుకుందాం! జై హింద్ జై తెలంగాణా

కిరణ్ ఫిషర్
సెల్: 7989381219

# వ్యవసాయంలో డ్రోన్ల సాంకేతికత

ప్రతీ ఎనిమిది సంవత్సరాలకు యే రంగంలోనయినా చెప్పుకోదగ్గ మార్పులు వస్తాయనేది అంతర్జాతీయ అధ్యయనాలు చెబుతున్నాయి. దీనికి వ్యవసాయరంగం మినహాయింపు కాదు. వ్యవసాయ ఆధారిత దేశమైన మన దేశంలో సుమారు 77% శాతం ప్రజానీకం వ్యవసాయం, దాని అనుబంధ రంగాల ద్వారానే ఉపాధి పొందుతున్నారు. దేశ స్థూల జాతీయోత్పత్తిలో దాదాపు 17.5 శాతం ఈ రంగం ద్వారా సమకూరుతుంది. రైతన్న అనుకూలించని ప్రకృతి, పంట దిగుబడిలో క్షీణత, ఖరీదైన రసాయన మందులు వాడాల్సిరావడం, నైపుణ్యం ఉన్న మానవ వనరుల కొరత, వ్యవసాయ కూలీల సంఖ్య తగ్గడం లాంటి ఎన్నో ఒడిదుడుకులను పంట చేతికొచ్చేవరకు ఎదుర్కొంటు న్నాడు. రాను రాను వ్యవసాయంపై అధిక ఖర్చు పెట్టవలసి వస్తుంది. మారుతున్న కాలంతోపాటు, పెరుగుతున్న జనాభాకి సరిపడా ఆహారం పండించాలన్నా, వ్యవసాయంలో పెరుగుతున్న వ్యవసాయ కూలీల కొరతను అధిగమించాలన్నా వ్యవసాయంలో సరికొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలి. ఈ నూతన సాంకేతికతలో వ్యవసాయ డ్రోన్లు ముందు వరుసలో ఉంటాయనేది కాదనలేని నిజం.

**సమర్థవంతమైన పర్యవేక్షణ:** మెరుగైన సామర్థ్యంతో కూడిన డ్రోన్‌లు పెద్ద పంటపొలాలను త్వరగా సమర్థవంతంగా కవర్ చేస్తాయి. తద్వారా రైతులు డేటాను సేకరించడానికి, పంటలను మరింత సమర్థవంతంగా పర్యవేక్షించడానికి వీలు కల్పిస్తాయి. మెరుగైన ఖచ్చితత్వం కలిగిన అధిక రిజల్యూషన్ చిత్రాలు, డేటాను క్యాప్చర్ చేస్తాయి. ఇవి సమస్యలను ముందుగానే గుర్తించడంలో సహాయపడుతాయి. వృక్షసంపద లేదా పంట, కలుపు మొక్కలు, అంటు వ్యాధులు తెగుళ్ల వల్ల కలిగే పొలాల ప్రాంతాలను అంచనావేస్తాయి. వీటి ఆధారంగా సమస్యలను ఎదుర్కోవడానికి రసాయనాల ఖచ్చితమైన మొత్తాలను వర్తింపజేయడం ద్వారా మొత్తం ఖర్చును తగ్గించవచ్చు. నేల నాణ్యత, తేమ, పోషక స్థాయిలపై డేటాను అందిస్తాయి. పంట ఆరోగ్యంపై డేటాను సేకరించేందుకు, వాతావరణ పరిస్థితులను పర్యవేక్షించడానికి రైతులకు సూచనలను సలహాలను అందించడానికి, కరువులు, వరదలు లేదా వడగళ్ల వానలు వంటి విపరీత వాతావరణ పరిస్థితుల వల్ల పంట నష్టాన్ని నివారించడంలో సహాయపడతాయి. పంట ఎత్తు, దిగుబడిని కొలవడానికి ఖచ్చితమైన అంచనాలను అందించడానికి, వ్యవసాయ సరిహద్దులను మ్యాప్ చేయడానికి, భూమి రికార్డులను డిజిటలైజ్ చేయడంలో వినియోగించవచ్చు.

**బహుళ సహాయకారి :** డ్రోన్లో పురుగుమందులు, పోషకాలను నింపడానికి 5 నుంచి 10 కిలోల అధిక సామర్థ్యం కలిగిన మానవరహిత ట్యాంకు ఉంటుంది. సాంప్రదాయక ఎరువుల కంటే పంట ఉత్పాదకతను 8% నుండి 25% పెంచి, పర్యావరణ ప్రభావాన్ని 50% నుండి 70% వరకు తగ్గించే మరింత ప్రభావవంతమైన, పర్యావరణ అనుకూలమైన నానో యూరియా, నానో డిఏపి లను సమర్థవంతంగా పిచికారీ చేయొచ్చు. డ్రోన్ కేవలం 15 నిమిషాల్లో దాదాపు ఎకరం భూమిలో పురుగుమందును ఏకరీతిగా పిచికారీ చేస్తుంది. ఇది రైతుల సమయాన్ని, డబ్బును ఆదా చేస్తుంది. ఇది పంట ఉత్పత్తిపై పర్యావరణ ప్రభావాన్ని తగ్గిస్తుంది. ఏటవాలులు లేదా అధిక వోల్టేజ్ విద్యుత్ లైన్లు వంటి మానవులకు కష్టమైన లేదా ప్రమాదకరమైన ప్రాంతాలను చేరుకొని మానవ ప్రమాదాలను తగ్గిస్తాయి. విత్తనాలు, మొక్కలు ఇతర ఇన్‌పుట్‌లను పొలాలకు రవాణా చేయడానికి, రహదారి మౌలిక సదుపాయాలపై ఆధారపడటాన్ని తగ్గించవచ్చు. రైతులు వారి పంటలను వివరణాత్మకంగా వీక్షించవచ్చు. వీటివలన తెగుళ్లు, వ్యాధులు, పంట నష్టాన్ని గుర్తించి నిరోధించడానికి, పంట నాణ్యత పరిమాణాన్ని మెరుగుపరచవచ్చు. విత్తనాలు నాటడానికి అవసరమైన శ్రమను, సమయాన్ని తగ్గిస్తాయి. ఇది రైతులకు మెరుగైన సామర్థ్యం, ??మెరుగైన పంట దిగుబడి, తగ్గిన ఖర్చులు, మెరుగైన ఖచ్చితత్వం వంటి అనేక ప్రయోజనాలను అందిస్తాయి. ఎరువులు, పురుగుమందులు వేసేటప్పుడు వాటిని తాకడంవల్ల వచ్చే ఆరోగ్యసమస్యలు, పురుగుల లేదా పాముకాటు వంటి అనేక సమస్యల నుండి కాపాడుతాయి. హరిత సాంకేతికత వల్ల కలిగే ప్రయోజనాలతో పాటుగా ఇబ్బందులను నివారణలో రైతులకు సహాయపడతాయి. పంట పొలాల వైమానిక చిత్రాలు వీడియోలను రూపొంది ంచడానికి, వాటిని మార్కెటింగ్ ప్రమోషన్ ప్రయోజనాలను పొందవచ్చు. పొలాల నుంచి కూరగాయలు, పండ్లు, మొదలైన వాటిని మార్కెట్లకు తీసుకెళ్లడానికి కూడా వీటిని ఉపయోగించవచ్చు. తక్కువ నష్టంతో, తక్కువ సమయం వెచ్చించి నేరుగా వీటి ద్వారా మార్కెట్ కు సరఫరా చేయడం వల్ల రైతులకు నష్టాలను తగ్గించి లాభాలను పెంచుతాయి.

**ఉపాధి కల్పన:** వ్యవసాయంలో డ్రోన్‌ల వినియోగం గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు ఉపాధి కల్పించడానికి పుష్కలమైన అవకాశాలను కూడా అందిస్తుంది. వ్యవసాయ రంగంలో డ్రోన్ టెక్నాలజీకి పెరుగుతున్న డిమాండ్‌ను తీర్చగల డ్రోన్ ఆపరేటర్లు, సర్వీస్ ప్రొవైడర్లు, శిక్షకులు అవసరం కాబట్టి ఇవి గ్రామీణ ప్రాంతంలో యువతకు కొత్త ఉపాధి అవకాశాలను సృష్టిస్తాయి. డ్రోన్ పరిశ్రమకు మద్దతు, పరిష్కారాలను అందించగల డేటా విశ్లేషకులు, సాఫ్ట్‌వేర్ డెవలపర్లు, హార్డ్‌వేర్ తయారీదారులు వంటి పరోక్ష ఉపాధి అవకాశాలను కూడా డ్రోన్‌లు సృష్టించగలవు. మనదేశంలో డ్రోన్ పరిశ్రమ 2030 నాటికి తయారీ సామర్థ్యానికి 5,00,000 మందికి పైగా ఉద్యోగాలను సృష్టిస్తుందని అంచనా.

**భయాలు పోగొట్టాలి :** డ్రోన్ సాంకేతికతను స్వీకరించడానికి ఆటంకం కలిగించే కొన్ని సవాళ్లు కూడా ఉన్నాయి. డ్రోన్ల వాడకం వల్ల మానవ శ్రమ అవసరం తగ్గుతుందని, తమ జీవనోపాధి దెబ్బతింటుందని చాలా మంది కూలీలు ఆందోళన చెందుతున్నారు. ముఖ్యంగా జనాభాలో ఎక్కువ మందికి ఉపాధి కల్పిస్తున్న వ్యవసాయంలో డ్రోన్లను ప్రవేశపెట్టడానికి ఇది ఒక అవరోధంగా మారవచ్చు. ఈ సవాళ్లను అధిగమించడానికి మరిన్ని ప్రయత్నాలు, చొరవలు అవసరం. డ్రోన్‌లను నిర్వహించడానికి శిక్షణ, నైపుణ్యం అందించాలి. వ్యవసాయంలో డ్రోన్‌ల వినియోగానికి అనుకూలమైన ఎనేబుల్ చేసే పర్యావరణ వ్యవస్థను రూపొందించడం అవసరం. డ్రోన్లు భారతీయ వ్యవసాయాన్ని మార్చడానికి, దేశ ఆహార భద్రత శ్రేయస్సును నిర్ధారించడానికి శక్తివంతమైన సాధనం. అయితే వీటిని ఉపయోగించడంలో కొన్ని సందేహాలను, రైతుల భయాలను పోగొట్టవలసిన అవసరం ఎంతైనా ఉంది.






జనక మోహన రావు దుంగ
8247045230

## దానమైన నీ జీవనశైలితో

భూదానం చేస్తావా
గోదానం చేస్తావా
ఆర్జించిన ధనం దానం చేస్తావా చేయ్
మానవత్వమే కాదు పరిణితి చెందిన
వ్యక్తిత్వమే అవుతుంది
గుడి ప్రాంగణం లో నిలబడి అన్నదానం చేస్తావా
చేయ్
దానమంటే లాభం లేని మార్గం వైపు నడక కాదు
ఆ భావన ఉన్నతం
దానమంటే ప్రయోజనం లేని గమ్యంవైపు పరుగుకాదు
ఆ ఆలోచన ఉత్తమం
మట్టిలో కప్పెడ్తే కొంతకాలానికి శరీరం మట్టైపోతుంది
నిప్పుల్లో కాల్చేస్తే దేహం బూడిదవుతుంది
నీ మరణానంతర కొరికలో భాగంగా
కళ్లనిచ్చి కొందరికి చూపు ప్రసాదించు
గుండెనిచ్చి కాలేయమిచ్చి ఊపిరితిత్తులనిచ్చి
ముక్తిని విముక్తిని అందించు

కోటం చంద్రశేఖర్
9492043348

## కళ్ళు..

అందరికి రెండు కళ్ళు
దైత్యగురువు శుక్రాచార్యునికి
మినహాయింపు
ఒక కన్ను
అందరికి రెండు కళ్ళు
కైలాసనివాసి భక్తుల
శ్రేయోబిలాషి
శివునికి మినహాయింపు
మూడు కళ్ళు
అందరికి రెండు కళ్ళు
దేవరాజు అమరేంద్రునికి
మినహాయింపు
వేయికళ్లు
రేవగళ్లు రెప్పవాల్చని
దేహం త్యాగం చెసే
సరిహద్దు సైనికునికి
ఒళ్ళంతా కళ్ళు

కోటం చంద్రశేఖర్
9492043348

ప్రకటనల కోసం
సంప్రదించండి
98483 28698

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
Estd : 2002
# జనంసాక్షి
www.janamsakshi.org
శనివారం
30.11.2024




# నిబంధనలు తుంగలో తొక్కి..
# ఇథనాల్ కంపెనీలకు అనుమతులు



## గత బీఆర్ఎస్ ప్రభుత్వ కుమ్మక్కు రాజకీయాలపై రేవంత్ సర్కారు ఆగ్రహం
## అప్పటి పర్మిషన్ల వివరాలను బయటపెట్టిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం



రాష్ట్రంలో ఇథనాల్ కంపెనీలకు లభించిన అనుమతుల వివరాలను రాష్ట్ర ప్రభుత్వం వెల్లడించింది. గత బీఆర్ఎస్ హయాంలోనే అనుమతలన్నీ మంజూరయ్యాయని వెల్లడించింది. అత్యవసరం పేరిట నిబంధనలన్నీ తుంగలో తొక్కారని, ప్రజాభిప్రాయ సేకరణనూ పట్టించుకోలేదని పేర్కొంది. కేంద్ర ప్రభుత్వం అనుమతులు కూడా గత సర్కార్ పట్టించుకోకపోవడం, పర్యావరణ శాఖ పర్మిషన్లను ఉల్లంఘించడం, ఫ్యూయల్ ఇథనాల్ సాకుతో కంపెనీలకు అనుకూలంగా నిర్ణయాలు తీసుకోవడం వంటి అప్రజాస్వామిక చర్యలను సీఎం రేవంత్ సర్కార్ ఎత్తిచూపింది. ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రజలను నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా మోసగించిందని వెల్లడించింది.





- ఫ్యూయల్ సాకుతో 'పెట్టుబడిదారులకు' అనుకూల నిర్ణయాలు
- అత్యవసరం పేరిట మంత్రివర్గ ఆమోదం లేకుండానే ఆదేశాలు
- ఎక్కడా ప్రజాభిప్రాయసేకరణ జరగలేదు
- పర్యావరణ నిబంధనలు తోసిరాజని ముందుకెళ్లిన గత సర్కారు

**హైదరాబాద్, నవంబర్ 29 (జనంసాక్షి) :** కేంద్ర ప్రభుత్వం ఫ్యూయల్ ఇథనాలు మాత్రమే అనుమతినిచ్చినట్టు ప్రభుత్వం పేర్కొంది. ఇథనాల్, ఎక్స్ట్రా, న్యూట్రల్ ఆల్కహాల్, ఇండస్ట్రియల్ స్పిరిట్స్, అబ్జల్యూట్ ఆల్కహాల్ వంటి అన్ని ఉత్పత్తులకు అప్పటి మంత్రివర్గం అనుమతినిచ్చింది. ఇదే అదనుగా ఫ్యూయల్ ఇథనాల్ సాకుతో కంపెనీకి అనుకూలంగా పర్మిషన్లు ఇచ్చారు. మినహాయంపు కోసం ప్రజాభిప్రాయ సేకరణ లేకుండా కంపెనీ అడ్డదారులు అనుసరించింది. కేంద్రం ఇచ్చిన పర్యావరణ అనుమతి ప్రకారం స్థానిక సంస్థలు ఎన్వోసీ తీసుకోవాలి. అలా చేయకుండానే పీఎంకే డిస్టిలేషన్స్ కాంపౌండ్ వాల్ నిర్మించింది. భారాస ప్రభుత్వ అండతో పీఎంకే డిస్టిలేషన్స్ నిబంధనలు ఉల్లంఘించింది. 2022 అక్టోబర్ 22న గత ప్రభుత్వం లెటర్ ఆఫ్ ఇండెంట్ జారీ చేసింది.

మిగతా 4లో..

ఇథనాల్ కంపెనీలకు అనుమతులిస్తూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం జారీ చేసిన ఒప్పంద పత్రాలు →






# నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు

## దివ్యాంగులు, వ్యవసాయ కూలీలు, సాగుభూమి లేని వారు, పారిశుధ్య కార్మికులకు పెద్దపీట



- పూర్తిస్థాయి సిబ్బందితో గృహ నిర్మాణ శాఖ బలోపేతం
- లబ్ధిదారు ఆసక్తి చూపితే అదనపు గదుల నిర్మాణానికి అనుమతి
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**హైదరాబాద్(జనంసాక్షి):** ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో అత్యంత నిరుపేదలకు తొలి ప్రాధాన్యం ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. దివ్యాంగులు, వ్యవసాయ కూలీలు, సాగుభూమిలేని వారు, పారిశుద్ధ్య కార్మికులు.. ఇలా ప్రాధాన్యక్రమం ఎంచుకోవాలని సీఎం తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లపై తన నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుక్రవారం సాయంత్రం సమీక్ష నిర్వహించారు. తొలి దశలో సొంత స్థలాలున్న వారికే ప్రాధాన్యమిస్తున్నందున తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ఈ విషయంలో గ్రామ కార్యదర్శితో పాటు మండల స్థాయి అధికారులను బాధ్యులను చేయడంతో పాటు అవసరమైన సాంకేతికతను వినియోగించుకోవాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల మొబైల్ యాప్ లో ఎటువంటి లోటుపాట్లు లేకుండా చూడాలని.. ఏ దశలోనూ లబ్ధిదారుకు ఇబ్బంది కలగవద్దని.. అదే సమయంలో శాఖపరంగా ఎటువంటి పొరపాట్లకు తావివ్వకుండా చూడాలని సీఎం ఆదేశించారు. ఆదివాసీ ప్రాంతాలు, ఐటీడీఏల పరిధిలో ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి ప్రత్యేక కోటా ఇచ్చేందుకు చర్యలు తీసుకోవాలని సీఎం సూచించారు. ఇందిరమ్మ ఇళ్లకు అదనంగా గదులు

మిగతా 4లో..

# స్థానికంలో సత్తా చాటాలి

## పూర్తి రుణమాఫీ చేస్తాం.. రైతు భరోసా అందిస్తాం: మంత్రి ఉత్తమ్



**సూర్యాపేట(జనంసాక్షి):** కాంగ్రెస్ కార్యకర్తలు స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు. ఇవాళ సూర్యాపేట జిల్లా పాలకవీడు మండలంలో అలింగాపురం గ్రామంలో 30 కోట్లతో చేపడుతున్న రహదారి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జనవరి ఫిబ్రవరి నెలలో జరగనున్నాయని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఎన్నికలకు సిద్ధంగా ఉండా లని మంత్రి ఉత్తమ్ పిలుపుని చ్చారు. రైతుల రుణమాఫీ పూర్తి చేసామని, రైతు భరోసా ఇస్తామని మంత్రి ఉత్తమ్ అ న్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కోదాడ హుజూర్ నగర్ ,నియోజకవర్గం అన్ని స్థానాల్లో క్లీన్ స్వీప్ చేయాలని అన్నారు. హుజూర్నగర్ సమగ్రఅభివృద్ధికి కృషి చేస్తానని,ఏడుసార్లు నుంచి ఒకే ప్రాం తం నుంచి గెలిపించిన నియోజకవర్గ ప్రజలకు రుణపడి ఉంటారని అన్నారు.

## పులి దాడిలో మహిళా రైతు కూలీ మృతి

నష్టపరిహారం అందించిన ప్రభుత్వం



4లో

పట్నం నరేందర్‌రెడ్డికి

# హైకోర్టులో ఊరట

## ఆయనపై నమోదైన మూడు ఎఫ్ఐఆర్‌లలో రెండు కొట్టివేసిన ధర్మాసనం



**హైదరాబాద్(జనంసాక్షి):** బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డికి హైకోర్టులో ఊరట లభించింది. లగచర్ల ఘటనకు సంబంధించి ఆయనపై నమోదైన మూడు ఎఫ్ఐఆర్‌లలో రెండింటిని హైకోర్టు కొట్టేసింది. ఒక కేసును మాత్రం కొట్టివేయకుండా వదిలేసింది. లగచర్ల ఘటన నేపథ్యంలో బొంరాస్‌పేట పోలీసులు నరేందర్ రెడ్డిపై మొత్తం మూడు ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశారు. ఒకే ఘటనపై వేర్వేరు కేసులు నమోదు చేయడాన్ని ఆయన హైకోర్టులో సవాల్ చేశారు. ఆయన పిటిషన్‌పై విచారణ జరిపి తీర్పును రిజర్వ్‌లో పెట్టిన హైకోర్టు శుక్రవారం ఉదయం తాజా ఉత్తర్వులు ఇచ్చింది.

## లగచర్ల భూసేకరణ నిలిపివేత

10లో



# రెండు రోజుల్లో ప్రకటన వస్తుంది

## సీఎం పదవిపై ఏక్‌నాథ్ షిండే కీలక వ్యాఖ్యలు

**ముంబై(జనంసాక్షి):** మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెల్లడై వారం రోజులు గడుస్తున్నా.. ఇప్పటి వరకూ సీఎం ఎవరన్న సందిగ్ధం కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో ఒకటి లేదా రెండు రోజుల్లో దీనిపై ప్రకటన వస్తుందని ఆపద్ధర్మ ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే తాజాగా వెల్లడించారు. ఇటీవలే జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ, శివసేన (ఏక్ నాథ్ షిండే), నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్సీపీ)లతో

మిగతా 4లో..

# మహారాష్ట్రలో ఘోర రోడ్డు ప్రమాదం

## బైక్‌ను తప్పించబోయి బస్సు బోల్తా..

9 మంది మృతి

4లో

# ఇజ్రాయెల్ సాంకేతికతతో మూసీ ప్రక్షాళన చేస్తాం

## ద్వైపాక్షిక సంబంధాల పట్ల తుర్కియె ఆసక్తి : మంత్రి శ్రీధర్ బాబు

**హైదరాద్(జనంసాక్షి):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టుకు సాంకేతిక పరిజ్ఞానం అందించడానికి ఇజ్రాయెల్ సంసిద్ధత వ్యక్తం పట్ల ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు హర్షం వ్యక్తం చేసారు. సచివాలయంలో తనను కలిసిన ఆ దేశపు రాయభారి రువెన్ అజర్‌కు ఆయన ఈమేరకు కృతజ్ఞతలు తెలిపారు. రెండు దేశాల మధ్య పరస్పర సహకారానికి ఇజ్రాయెల్ ఎంతో ఆసక్తి కనబర్చడం సంతోషంగా ఉందని ఈ సందర్భంగా ఆయన వ్యాఖ్యానించారు. కృత్రిమ మేథ, సైబర్ సెక్యూరిటీలో ఇజ్రాయెల్ ప్రపంచంలోనే అగ్రగామిగా ఉందని, ఆ రంగాల్లో తెలంగాణాకు సహకరించాలని శ్రీధర్ బాబు కోరారు. డిఫెన్స్, వ్యవసాయం, నీటి వినియోగంలో ఆధునిక సాంకేతికత, నూతన పరిశోధనలు, పారిశ్రామిక అభివృద్ధిలో తోడ్పాడునందించాలని మంత్రి చేసిన అభ్యర్థనకు రువెన్ అజర్ సానుకూలంగా స్పందించారు. 200 ఎకరాల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సిటీని ఏర్పాటు చేస్తున్న విషయాన్ని శ్రీధర్ బాబు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఏఐ, సైబర్ సెక్యూరిటీ, శిక్షణనిచ్చే వారికి అత్యాధునిక శిక్షణ (ట్రెయినింగ్ టు ట్రెయినర్స్) లో మద్దతు

మిగతా 4లో..





# ప్రజావ్యతిరేక విధానాలపై మరో ఉద్యమం

## ఇందుకు ప్రజలందరూ సంఘటితం కావాలి

## రాష్ట్ర సాధనలో కేసీఆర్ కృషి అనన్యసామాన్యం

## దీక్షాదివస్ కార్యక్రమంలో కేటీఆర్

**కరీంనగర్ బ్యూరో, నవంబర్ 29 (జనంసాక్షి) :** కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై తెలంగాణ రాష్ట్ర ప్రజలు మరో ఉద్యమానికి శ్రీకారం చుట్టాల్సిన అవసరం అసన్నమైందని, ఇందుకు ప్రజలందరు సంఘటితం కావాలని టీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు పిలుపునిచ్చారు. కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ అలుగునూర్ లో జరిగిన కేసీఆర్ దివాస్ దీక్షా సభలో ఆయన మాట్లాడారు.అమలుకు నోచుకోని హామీలిచ్చి ప్రజలను పక్కదారి పట్టించే కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై ప్రజలు తిరబడే రోజులు దగ్గర పడుతున్నాయన్నారు. నప్రభుత్వ ఒంటెద్దు పోకడలను అడ్డకట్ట వేసేందుకు ప్రజలు మరో పోరాటానికి సిద్ధం

మిగతా 4లో..

# పార్టీ బలోపేతానికి కఠిన నిర్ణయాలు


## ఐక్యత లేకపోవడం, పరస్పర విమర్శల వల్ల ఇటీవలి ఎన్నికల్లో ఓటమి

## ఈవీఎంలతో ఎన్నికల ప్రక్రియ అనుమానాస్పదం!

## క్రమశిక్షణే ఆయుధం ..సీడబ్ల్యూసీ సమావేశంలో ఖర్గే కీలక వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ(జనంసాక్షి):** మహారాష్ట్ర, హరియాణా అసెంబ్లీ ఎన్నికల్లో ఊహించని దెబ్బ తగలడంపై కాంగ్రెస్ లోతుగా విశ్లేషిస్తోంది. ఈ నేపథ్యంలో శుక్రవారం దిల్లీలో జరిగిన సీడబ్ల్యూసీ సమావేశంలో కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కీలక వ్యాఖ్యలు చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో అంచనాలను అందుకోలేని రీతిలో ఉన్న పనితీరే పార్టీకి పెద్ద సవాల్‌గా మారుతోందన్నారు. పార్టీలో ఐక్యత లేకపోవడం, ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకోవడం వంటివి ఎన్నికల్లో కాంగ్రెస్‌ను దెబ్బకొట్టాయని, ఈ విషయంలో కఠిన క్రమశిక్షణ అవసరమన్నారు. కలిసికట్టుగా పోరాడకుండా,

మిగతా 4లో..





## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

- వారిని కోటీశ్వరులను చేయడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం
- మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్
- హుస్నాబాద్‌లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**చిగురుమామిడి(జనంసాక్షి):**మహిళలు మారుతున్న కాలానికి అనుగుణంగా అన్ని రంగాల్లో రాణించాలన్నారు. మహిళలను కోటీశ్వరులను చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని పొన్నం తెలిపారు. హుస్నాబాద్ నియోజకవర్గాన్ని ప్లాస్టిక్ రహిత నియోజకవర్గంగా మారుస్తానని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ అన్నారు. శుక్రవారం చిగురుమామిడి మండల కేంద్రంలోని అంగన్వాడి, ఫ్రీ ప్రైమరి స్కూల్ పిల్లలకు యూనిఫామ్స్ పంపిణీ చేశారు. చిగురుమామిడిలో అంగన్వాడీ కేంద్ర భవన నిర్మాణానికి శంకుస్థాపన, నవాబుపేట, ముదిమాణిక్యం గ్రామాల్లో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ కార్యాలయాలను ప్రారంభించారు. చిగురుమామిడి మండల కేంద్రంలో కలెక్టర్ పమేల సత్పతి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శుక్రవారం సభలో మాట్లాడారు. పెళ్లితో సంబంధం లేకుండా పెళ్లి చేసున్న తర్వాత కూడా చదువుకోవాలన్నారు. అలాగే హుస్నాబాద్ నియోజకవర్గంలో ప్రతి హోటల్లు, ఫంక్షన్లు తదితర ప్రాంతాల్లో ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించే విధంగా అధికార యంత్రాంగం చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను ఆదేశించారు. ప్లాస్టిక్ అనేక రకాల వ్యాధులకు నిలయంగా మారుతుందన్నారు. అనంతరం కలెక్టర్ పమేల సత్పతితో కలిసి గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రపుల్ దేశాయ్, తహసిల్దార్ ముద్దసాని రమేష్, ఎంపీడీవో బాసం మధుసూదన్, ఐసిడిఎస్ సూపర్వైజర్ రమాదేవి, అంగన్వాడి టీచర్లు పన్యాల అనురాధ, గొల్లపల్లి ధనలక్ష్మి, బెజ్జంకి సంపూర్ణ, ఉల్లెంగుల ఇందిర, తదితరులు పాల్గొన్నారు. కాగా మంత్రి పొన్నంకు మహిళ రైతు నుండి నిరసన సెగ తగిలింది. చిగురుమామిడి మండల కేంద్రంలో కలెక్టర్ ఆధ్వర్యంలో జరిగిన శుక్రవారం సభలో రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొని ప్రభుత్వ పథకాలను గూర్చి ప్రజలకు వివరిస్తున్నారు. ఇంతలో సభ మధ్యలో నుండి చిగురుమామిడి గ్రామానికి చెందిన బెజ్జంకి భాగ్యవ్వ అనే మహిళ రైతు మంత్రిని రైతు బందు పతకంపై నిలదీసింది. ప్రతి సంవత్సరం రైతులకు రైతుబంధు, రైతుబీమా వచ్చేదని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటి నుండి ఇవన్నీ ఎందుకు రావడంలేదని ప్రశ్నించారు. కాగా మహిళ అడిగిన ప్రశ్నకు మంత్రి పొన్నం సమాధానం చెబుతూ ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలను నెరవేరుస్తామని బదులిచ్చారు.ఇదే విషయంపై సదరు మహిళను విలేకరులు వివరణ కోరగా.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రుణమాఫీ చేస్తామని వాగ్దానం చేసి,ఇప్పటికి రుణమాఫీ ఎందుకు పూర్తిస్థాయిలో అమలు చేయలేదన్నారు. తనకు కూడా రుణమాఫీ కాలేదని తెలిపారు.

## 'సంభాల్' ఘటనపై ఎలాంటి ఉత్తర్వులు ఇవ్వొద్దు

### ట్రయల్ కోర్టును ఆదేశించిన సుప్రీం

**న్యూఢిల్లీ(జనంసాక్షి):**ఉత్తరప్రదేశ్‌లోని సంభాల్‌లో న్యాయస్థానం ఆదేశాలతో ఓ ప్రార్థనా మందిరంలో సర్వే చేస్తుండగా అల్లర్లు చెలరేగిన సంగతి తెలిసిందే. ఈ వ్యవహారంపై సంభాల్ జామా మసీద్ కమిటీ సుప్రీంకోర్టు ను ఆశ్రయించింది. సర్వేపై స్టే విధించాలని కోరింది. దీనిపై



స్పందించిన అత్యున్నత న్యాయస్థానం .. శాంతి, సామరస్యాలను పరిరక్షించాలని ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వాన్ని ఆదేశించింది. అలాగే ట్రయల్ కోర్టు తదుపరి విచారణను నిలిపివేసింది.ఆ మసీదు ఉన్న స్థానంలో ఆలయం ఉందని కొందరు హిందూ పిటిషనర్లు గతంలో ట్రయల్ కోర్టును ఆశ్రయించారు. దానిపై విచారణ జరిపిన కోర్టు సర్వేకు ఆదేశాలు ఇచ్చింది. ఆ సర్వే జరుగుతోన్న సమయంలోనే అల్లర్లు చెలరేగాయి. స్థానికులు, పోలీసులపై కొందరు రాళ్లతో దాడికి పాల్పడ్డారు. పోలీసులు, అధికారుల వాహనాలకు నిప్పంటించారు. ఆ ఘర్షణల్లో ఐదుగురు మృతిచెందగా, పలువురు గాయపడ్డారు. ఈ నేపథ్యంలో గురువారం సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. దానిని పరిశీలించిన అత్యున్నత న్యాయస్థానం.. ట్రయల్ కోర్టు ఆదేశాలను సవాలు చేసేందుకు అలహాబాద్ హైకోర్టును ఆశ్రయించాలని సంబాల్‌లోని షాహీ జామా మసీద్ మేనేజ్‌మెంట్ కమిటీని ఆదేశించింది."శాంతి, సమగ్రతలను పరిరక్షించాలి. అవాంఛనీయ ఘటనలు జరగకుండా చూసుకోవాలి. తటస్థంగా వ్యవహరించాలి" అని యూపీ ప్రభుత్వాన్ని ఉద్దేశించి సుప్రీం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా అన్నారు. ఈ కేసు హైకోర్టులో విచారణకు వచ్చేవరకు ట్రయల్ కోర్టు తదుపరి విచారణ చేపట్టొద్దని ఆదేశించింది. అలాగే ప్రార్థనామందిరం సర్వే రిపోర్టును సీల్ చేసి ఉంచాలని చెప్పింది.

## కేసీఆర్ చిత్తశుద్ధి, నిబద్ధత వల్లే రాష్ట్రం సిద్ధించింది

### రాష్ట్ర ఏర్పాటు కోసం మృత్యువును సైతం ముద్దాడిన మహనీయుడు కేసీఆర్ : హరీశ్‌రావు

**హైదరాబాద్(జనంసాక్షి):** కేసీఆర్ చిత్తశుద్ధి, నిబద్ధత వల్లే తెలంగాణ రాష్ట్రం సాధ్యమైందని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. తెలంగాణ వచ్చుడో.. కేసీఆర్ సచ్చుడో' అని నినాదమిచ్చి రాష్ట్ర సాధన కోసం మృత్యువును సైతం ముద్దాడేందుకు కేసీఆర్ గారు తెగించిన రోజు నవంబర్ 9 అని చెప్పారు. తెలంగాణ ప్రజలే శ్వాసగా, తెలంగాణ ప్రజల ప్రయోజనాలే పరమావధిగా ఉద్యమం సాగించి.. స్వరాష్ట్ర స్వప్నాన్ని సాకారం చేసిన సందర్భమన్నారు. ఇన్నేండ్లు గడిచినా ఆ నాటి పరిస్థితులు ఇంకా తన ముందు కదలాడుతూనే ఉన్నాయని పేర్కొన్నారు. కేసీఆర్ త్యాగాల ఫలం తెలంగాణ, కేసీఆర్ ఉద్యమ ఫలితం తెలంగాణ అని ఎక్స్ వేదికగా వెల్లడించారు. "తెలంగాణ వచ్చుడో.. కేసీఆర్ సచ్చుడో' అని నినాదమిచ్చి రాష్ట్ర సాధన కోసం మృత్యువును సైతం ముద్దాడేందుకు కేసీఆర్ గారు తెగించిన రోజు నేడు. తెలంగాణ ప్రజలే శ్వాసగా, తెలంగాణ ప్రజల ప్రయోజనాలే పరమావధిగా ఉద్యమం సాగించి..స్వరాష్ట్ర స్వప్నాన్ని సాకారం చేసిన సందర్భం. ఇన్నేళ్ళు గడిచినా ఆ నాటి పరిస్థితులు ఇంకా నా ముందు కదలాడుతూనే ఉన్నాయి. కేసీఆర్ గారి చిత్తశుద్ధి, నిబద్ధత వల్లే రాష్ట్రం సాధ్యమైంది. మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ గారు తన 1996-2012' పుస్తకంలో కెసిఆర్ గారి నిబద్ధత గురించి ఇలా ప్రస్తావించారు. కేంద్ర మంత్రిగా మీకు ఏ శాఖ కేటాయించాలి అని అడిగినప్పుడు కేసీఆర్ గారు ఇచ్చిన సమాధానం.. "ప్రణబ్‌జీ, నా లక్ష్యం మీకు తెలుసు. నాకు ప్రత్యేక తెలంగాణ కావాలి. మీరు నాకు ఏ శాఖను కేటాయించారనేది ముఖ్యం కాదు. మీరేది కేటాయించినా నాకు సమ్మతమే. కానీ దయచేసి తెలంగాణను ఇవ్వండి." ఇదీ కేసీఆర్ అంటే. ఇదీ ఆయన కమిట్మెంట్. కేసీఆర్ త్యాగాల ఫలం తెలంగాణ. కెసిఆర్ ఉద్యమ ఫలితం తెలంగాణ. జై తెలంగాణ.. జై కేసీఆర్' అంటూ హరీశ్ రావు ట్వీట్ చేశారు.

# నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు

నిర్మించుకునేందుకు లబ్ధిదారులు ఆసక్తి చూపితే అందుకు అవకాశం కల్పించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం సమర్థమంతంగా కొనసాగించేందుకు వీలుగా గృహ నిర్మాణ శాఖ బలోపేతం కావాలని, ఇందుకు అవసరమైన అధికారులు, సిబ్బందిని నియమించుకోవాలని శాఖ ఉన్నతాధికారులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. సమీక్షలో రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ సెక్రటరీ చంద్రశేఖర్ రెడ్డి, గృహ నిర్మాణ శాఖ కార్యదర్శి డాక్టర్ జ్యోతి బుద్ధప్రకాష్, ప్రత్యేక కార్యదర్శి వి.పి.గౌతమ్ ఇతర శాఖల అధికారులు తదితరులు ఈ సమీక్షలో పాల్గొన్నారు.

# ఇజ్రాయెల్ సాంకేతికతతో మూసీ ప్రక్షాళన చేస్తాం

ఇవ్వాలని ఆయన కోరారు. వ్యర్థ జలాల పునర్వినియోగ సాంకేతికలో తమకు సహకరించాలని శ్రీధర్ బాబు కోరారు. రాష్ట్రంలో యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేసామని ఇజ్రాయెల్ దేశం ఏ పరిశ్రమ పెట్టడానికి ముందుకొచ్చినా నైపుణ్యం కలిగిన మానవ వనరులు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. నూతన పరిజ్ఞానం, పరిశ్రమల ఏర్పాటులో సాయపడితే ఇక్కడి నుంచే ఉత్పత్తులను ప్రపంచ దేశాలకు ఎగుమతి చేసుకోవచ్చని సూచించారు. డిఫెన్స్, ఏరో స్పేస్ లో స్టార్టప్ సంస్థలకు టెక్నాలజీ సమకూర్చి ముందుకు నడపాలని శ్రీధర్ బాబు కోరారు. మౌలిక వసతుల నిర్మాణంలో రెండు దేశాలు సహకరించుకోవాలన్న ఇజ్రాయెల్ రాయభారి ప్రతిపాదనకు ఆయన ఆమోదం తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, శ్రీధర్ బాబులు తమ దేశాన్ని సందర్శించాలని రాయబారి రువెన్ ఆహ్వానం



పలికారు. భేటీలో ఇండో ఇజ్రాయెల్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు కెన్ ఉదయ కుమార్, డైరెక్టర్ డా. రాధాకృష్ణ, ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ మక్కన్ సింగ్ , సిఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, ఐటీ సలహాదారు సాయికృష్ణలు పాల్గొన్నారు.

**ద్వైపాక్షిక సంబంధాల పట్ల తుర్కియె ఆసక్తి**

తెలంగాణాతో ద్వైపాక్షిక సంబంధాలు మెరుగుపర్చుకునేందుకు ఆసక్తితో ఉన్నామని తుర్కియె దేశపు రాయబారి ఫిరట్ సునెల్ వెల్లడించారు. శుక్రవారం ఆయన ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుతో సచివాలంయలో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా వారు ఇద్దరు అరగంట సేపు పరస్పర సహకారంపై చర్చించారు. తుర్కియె తెలంగాణాల మధ్య చారిత్రక, సాంస్కృతిక సంబంధాలు ఎంతో కాలంగా కొనసాగుతున్నాయని శ్రీధర్ బాబు అన్నారు. వ్యవసాయం, ఫార్మా, లైఫ్ సైన్సెస్, వాణిజ్య రంగాల్లో పెట్టుబడులకు అనుకూల వాతారణం ఉందని ఆయన తెలిపారు. తుర్కియె పారిశ్రామిక ప్రతినిధుల బృందాన్ని పంపిస్తే వారు ఇక్కడి ఎకోసిస్టమ్ ను పరిశీలించే అవకాశం ఉంటుందన్న అభ్యర్థనకు రాయబారి ఫిరట్ సునెల్ సుముఖత వ్యక్తం చేసారు. భేటీలో తుర్కియె కాన్సుల్ జనరల్ ఓర్హాన్ యమన్ ఓకన్ కూడా పాల్గొన్నారు.

## పులి దాడిలో మహిళా రైతు కూలీ మృతి

### నష్టపరిహారం అందించిన ప్రభుత్వం

**కొమరంభీం,ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో (జనంసాక్షి):**పత్తి చేనులో పత్తి ఏరుతున్న మహిళ కూలీ రైతు పై పులి దాడి చేయడంతో అక్కడికక్కడే మృతి చెందింది. శుక్రవారం కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ మండలంలోని గన్నారం గ్రామానికి చెందిన మహిళా కూలీ రైతు మొర్లె లక్ష్మి (22) మండలంలోని సమీప గ్రామమైన నజరు ల్ నగర్ గ్రామపంచాయతీ పరిధిలో గల విలేజ్ నెంబర్ 11 గ్రామ సమీపంలో గల చేనులో పత్తి జమ చేయడానికి తోటి మహిళా కూలి లతో వెళ్ళింది. ఉదయం 7 గంటల 30 నిమిషాలకు సదరు మహిళ కూలీ రైతు లక్ష్మి పత్తి ఏరుతుండగా అకస్మాత్తు గా దాడి చేసింది. దీంతో పక్కనే చేనులో పత్తి చేరుతున్న 10 మంది పత్తి కూలీలు అక్కడ నుంచి భయభ్రాంతులతో పారిపోయా రు. సమీప గ్రామం విలేజ్ నెంబర్ 11 కు వెళ్లి జరిగిన సంఘటనను గ్రామస్తులకు తెలిపారు. దీంతో గ్రామస్తులు కర్రలతో అక్కడికి చేరుకొని పులిని తరిమి వేశారు. అనంతరం అక్కడనుండి 108 వాహనంలో కాగజ్ నగర్ పట్టణంలోని ప్రైవేట్ హాస్పిటలకు తరలించారు. డాక్టర్లు పరిశీలించి లక్ష్మి మృతి చెందినట్లు ప్రకటించారు. దీంతో గ్రామస్తులు, కుటుంబీకులు అక్కడ నుండి నేరుగా పట్టణంలోని అటవీశాఖ కార్యాలయం ముందు ధర్నాకు దిగారు. విషయం తెలుసుకున్న బిజెపి, కాంగ్రెస్, సిపిఎం, ఎస్ఎఫ్ఐ నాయకులు అక్కడికి చేరుకొని ధర్నాకు మద్దతు తెలిపారు. సుమారు 4 గంటల పాటు ఆందోళన నిర్వహించారు. ఆందోళన సందర్భంగా పోలీసు అధికారి శ్రీనివాసరావు, స్థానిక డిఎస్పి రామానుజన్, పట్టణ సీఐ రాజేంద్రప్రసాద్ పోలీస్ బలగాలను మోహరించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు ఏర్పాట్లు చేశారు. విషయం తెలుసుకున్న అతని శాఖ ఫారెస్ట్ కన్జర్వేటర్ శాంతారామ్, జిల్లా అటవీశాఖ అధికారి. నీరజ్ కుమార్, జిల్లా పోలీసు అధికారి శ్రీనివాస రావులు ఆందోళన చేస్తున్న అటవీశాఖ కార్యానికి చేరుకున్నారు. అనంతరం ఆందోళన చేస్తున్న లక్ష్మి కుటుంబీకులు, రాజకీయ పార్టీల నాయకులకు చర్చించారు. ప్రభుత్వం నుంచి వెంటనే రూ.10 లక్షల నష్టపరిహారం ఇప్పిస్తానని, కుటుంబంలో ఒకరికి అటవీ శాఖలో ఉద్యోగం ఇస్తామని హామీ ఇచ్చారు. అంతేకాకుండా దాని సంస్కారాలకు రు. 20 వేలు ఇచ్చేందుకు వారు ఒప్పుకున్నారు . కానీ రు.25 లక్షల నష్టపరిహారం చెల్లించాలని కుటుం బంలో ఒకరికి ఉద్యోగం,5 ఎకరాల వ్యవసాయ భూమి, ఇవ్వాలని డిమాండ్ చేశారు. కొద్దిసేపు చర్చల తరువాత ఆందోళన చేస్తున్న వారిని ఒప్పించారు. అనంతరం తక్షణ సాయం కింద రు.5 లక్షల చెక్కు ను, దహన సంస్కారాల కోసం రు.20 వేలు అందిం చారు. మిగితా డిమాండ్లను ప్రభుత్వానికి నివేదించి సహాయం అందిస్తామని వారు హామీ ఇచ్చారు. దీంతో వారు ఆందోళన విరమించారు.ఈ ఆందోళన కార్యక్రమంలో జల పరిషత్ మాజీ జడ్పీ చైర్మన్ కోనేరు కృష్ణారావు, బిజెపి జిల్లా అధ్యక్షులు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి ధోని శ్రీశైలం, సిపిఎం జిల్లా కార్యదర్శి ముంజనీ ఆనంద కుమార్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సాయి కృష్ణ, బిజెపి పట్టణ అధ్యక్షులు శ్రీనివాస్, బిజెపి నాయకులు వీరభద్ర చారి, పాల్వాయి సుధాకర్ రావు, కాంగ్రెస్ నాయకులు వీవి ప్రసాద్, గన్నారం గన్నారం మాజీ సర్పంచ్ దోతుల శ్రీనివాస్, కొప్పుల శంకర్ , కౌన్సిలర్ వనమాల రాము గన్నారం గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలు తుంగలో తొక్కి ఇథనాల్ కంపెనీలకు అనుమతులు

600 లక్షల లీటర్ల ఇథనాల్, ఇతర ఉత్పత్తుల కోసం గత ప్రభుత్వం ఎల్వోఐ జారీ చేసింది" అని రాష్ట్ర ప్రభుత్వం పేర్కొంది.

**2022 డిసెంబర్‌లోనే ఆమోదం..!**

బీఆర్ఎస్ ప్రభుత్వ అండతో పీఎంకే డిస్టిలేషన్స్ నిబంధనలు ఉల్లంఘించిందని రాష్ట్ర సర్కార్ నివేదికలో వెల్లడైంది. 2022 అక్టోబర్ 22న 600 లక్షల లీటర్ల ఇథనాల్, ఇతర ఉత్పత్తుల కోసం గత ప్రభుత్వం లెటర్ ఆఫ్ ఇండెట్ జారీచేసిందని వాటికి సంబంధించిన దస్త్రాలను బయటపెట్టింది. 2022 డిసెంబర్‌లో ఈ నిర్ణయాన్ని ర్యాటిఫై చేసిందని తెలిపింది. 2023 ఫిబ్రవరి 24న కేంద్రం ఫ్యూయల్ ఇథనాల్‌కు అనుమతిచ్చిందని పేర్కొన్న సర్కార్.. 2023 జూన్ 15న నీటి కేటాయింపులు, 2023 డిసెంబర్ 7కు ముందే టీఎస్ఐపాస్ ద్వారా అనుమతులు ఇచ్చిందని తెలిపింది. తాజాగా రేవంత్ సర్కార్‌పై విమర్శలు చేస్తున్న బీఆర్ఎస్ పార్టీ నేతలు.. వారి ప్రభుత్వంలోనే ఆగమేఘాల మీద కేసీఆర్ అనుమతులు మంజూరు చేసినట్టు సంబంధిత పత్రాలను విడుదల చేయడం హాట్‌టాపిక్‌గా మారింది.

## అరేబియా సముద్రంలో 500 కిలోల డ్రగ్స్ స్వాధీనం..

**జనంసాక్షి:**అరేబియా సముద్రంలో భారత నౌకాదళం భారీ మొత్తంలో మాదక ద్రవ్యాలు స్వాధీనం చేసుకుంది. నిఘా వర్గాల సమాచారం మేరకు భారత, శ్రీలంక నౌకాదళాలు సంయుక్తంగా చేపట్టిన ఆపరేషన్‌లో సుమారు 500 కిలోల డ్రగ్స్‌ను పట్టుకున్నట్లు అధికారులు పేర్కొన్నారు. క్రిస్టల్ మెత్ ను తరలిస్తున్న రెండు పడవలను స్వాధీనం చేసుకున్నామన్నారు. వీటి విలువ రూ.కోట్లలో ఉంటుందని తెలిపారు. ఈసందర్భంగా తొమ్మిది మందిని అదుపులోకి తీసుకున్నామన్నారు .ఇటీవలకాలంలో స్మగ్లింగ్‌పై మాదక ద్రవ్యాల నిరోధక విభాగాలు తీవ్రస్థాయిలో దాడులు చేస్తున్నాయి. కొన్ని రోజుల క్రితం అండమాన్ నికోబార్‌లో భారత తీర రక్షక దళం(ఐసీజీ) 6 వేల కిలోల డ్రగ్స్‌ను తరలిస్తున్న బోటును సీజ్ చేసిన విషయం తెలిసిందే. ఇది కోస్ట్‌గార్డ్ చరిత్రలోనే ఇంత భారీ మొత్తంలో మాదక ద్రవ్యాలు పట్టుబడటం మొదటిసారి అని అధికారులు పేర్కొన్నారు.



## ప్రభుత్వరంగ సంస్థలు, సొసైటీలు, వర్సిటీల ఉద్యోగులకు ఐఆర్ మంజూరు

హైదరాబాద్: ప్రభుత్వరంగ సంస్థలు, సొసైటీలు, వర్సిటీల ఉద్యోగులకు తెలంగాణ ప్రభుత్వం ఐఆర్ మంజూరు చేసింది. ప్రభుత్వ ఉద్యోగులు, పింఛన్‌దారులతో సమానంగా వారికి మధ్యంతర భృతి మంజూరు చేసింది. మూలవేతనంపై 5 శాతం ఐఆర్ మంజూరు చేస్తూ ఆర్థిక శాఖ ఉత్తర్వులు జారీ చేసింది.

## మహారాష్ట్రలో ఘోర రోడ్డు ప్రమాదం

- బైక్‌ను తప్పించబోయి బస్సు బోల్తా..
- 9 మంది మృతి

**గోండియా(జనంసాక్షి):**మహారాష్ట్రలో ఘోర ప్రమాదం జరిగింది. ఓ బైక్‌ను తప్పించబోయి బస్సు బోల్తా పడటంతో 9 మంది మృతి చెందారు. పదుల సంఖ్యలో ప్రయాణికులు గాయపడ్డారు. ఈ ఘటన రాష్ట్రంలోని గోండియా జిల్లాలో చోటు చేసుకుంది. భండారి నుంచి గోండియా వెళుతున్న బస్సుకు కోహ్‌మారా హైవే వద్ద ఎదురుగా బైక్ వచ్చింది.ఈ బైక్‌ను తప్పించే క్రమంలో డ్రైవర్ బస్సును మరోవైపుకు తిప్పాడు. దీంతో బస్సు బోల్తా పడిందని ప్రత్యక్ష సాక్షులు చెప్పారు. బోస్సు బోల్తా పడిన తర్వాత డ్రైవర్ అక్కడి నుంచి పరారయ్యాడు. పోలీసులు డ్రైవర్ కోసం గాలిస్తున్నారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. ఈ ప్రమాదంపై బీజేపీ సీనియర్ నేత దేవేంద్ర ఫడ్నవీస్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ప్రమాదం దురదృష్టకరమన్నారు. మృతులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. క్షతగాత్రులకు అవసరమైన వైద్య సాయం అందించాలని అన్నారు. ప్రమాదం విషయం తెలియగానే అధికారులు, వైద్యులు సంఘటన స్థలానికి వెళ్లారు.

## పార్లమెంట్ శీతాకాల సమావేశంలో ఆందోళనలు

### సోమవారానికి సమావేశాలు వాయిదా

**న్యూఢిల్లీ(జనంసాక్షి):**భారత పారిశ్రామికవేత్త అదానీ అవినీతి అంశం, యూపీలోని సంభల్‌లో చోటుచేసుకున్న హింసాత్మక ఘటనలు పార్లమెంట్ శీతాకాల సమావేశాలను కుదిపేస్తున్నాయి. ఈ అంశాలపై విపక్షాలు నిరసనలు వ్యక్తం చేస్తున్నాయి. సభలో చర్చకు పట్టుబడుతూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తున్నారు. దీంతో పార్లమెంట్ ఉభయ సభల్లో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. గత మూడు రోజులుగా ఎగువ, దిగువ సభల్లో వాయిదాల పర్వం కొనసాగుతోంది. నాలుగోరోజైన శుక్రవారం కూడా ఇదే పరిస్థితి నెలకొంది. లోక్‌సభ మధ్యాహ్నం 12 వరకూ వాయిదా పడగా.. రాజ్యసభ ఏకంగా సోమవారానికి వాయిదా పడింది. ఉదయం 11 గంటలకు ఉభయసభలు ప్రారంభమయ్యాయి. సమావేశాలు మొదలవ్వగానే ఎగువ సభలో ప్రతిపక్ష ఎంపీల నిరంతర నినాదాలతో సభా కార్యకలాపాలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. దీంతో చైర్మన్ జగదీప్ ధన్‌ఖర్ సభ్యుల తీరుపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో సభను డిసెంబర్ 2వ తేదీ (సోమవారానికి)కి వాయిదా వేశారు. సోమవారం 11 గంటలకు తిరిగి సమావేశం కానున్నట్లు ప్రకటించారు. అటు లోక్‌సభలోనూ ఇదే పరిస్థితి. అదానీ వ్యవహారంపై చర్చకు విపక్షాల పట్టుతో గందరగోళం తలెత్తింది. దీంతో స్పీకర్ ఓం బిర్లా సభను మధ్యాహ్నం 12 వరకు వాయిదా వేశారు.

# పార్టీ బలోపేతానికి కఠిన నిర్ణయాలు

ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటుంటే ప్రత్యర్థులను ఎలా ఓడించగలం? అని ప్రశ్నించారు. కఠిన నిర్ణయాలు తీసుకోవడం అవసరమన్న ఖర్గే.. ఈ ఫలితాల నుంచి ఇప్పటికైనా పాఠాలు నేర్చుకోవాలని పార్టీ నేతలకు సూచించారు.

**క్రమశిక్షణే ఆయుధం**

"పార్టీలో క్రమశిక్షణ ఎంతో ముఖ్యం. ఎట్టి పరిస్థితుల్లో అందరం ఐక్యంగా ఉండాలి. ఇదే మన ఆయుధం. పార్టీ విజయమే తమ గెలుపు అని ప్రతిఒక్కరూ అనుకోవాలి. పార్టీ బలంపైనే మన శక్తి ఆధారపడి ఉంటుందని భావించాలి. లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ తన పనితీరుతో నూతనోత్సాహంతో పునరాగమనం చేసింది. మూడు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు మాత్రం పార్టీ ఆశించినట్లుగా లేవు. 'ఇండియా' కూటమి పార్టీలు నాలుగు రాష్ట్రాలకు గాను రెండు రాష్ట్రాల్లో ప్రభుత్వాలను ఏర్పాటు చేశాయి. కానీ మన పనితీరు ఆశించిన విధంగా లేదు. ఇది భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీకి సవాల్‌గా మారతుంది" "సమయానుకూలంగా వ్యూహరచన చేసి పార్టీని బలోపేతం చేసేందుకు నేతలంతా మరింతగా కష్టపడాలి. అసెంబ్లీ ఎన్నికలకు ఏడాది ముందు నుంచే సిద్ధం కావాలి. ఓటర్ల జాబితాలను పరిశీలించాలి. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు ఎన్నికల ప్రక్రియను అనుమానాస్పదంగా మార్చాయి. ఎన్నికలు స్వేచ్ఛగా, నిష్పాక్షికంగా జరిగేలా ఈసీ వ్యవహరించాలి. లోక్‌సభ ఎన్నికల్లో మహారాష్ట్రలో మహావికాస్ అఘాడీ కూటమి సాధించిన ఫలితాల తర్వాత జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఫలితాలు చూసి రాజకీయ విశ్లేషకులు కన్‌ఫ్యూజన్‌లో ఉన్నారు" "ఎన్నికల వ్యూహాన్ని కాంగ్రెస్ మెరుగుపరుచుకోవాలి. క్యాంపెయిన్‌ను మెరుగుపరిచేందుకు, తప్పుడు సమాచారాన్ని ఎదుర్కోవడానికి మెరుగైన మార్గాలను అభివృద్ధి చేసుకోవాలి. దేశవ్యాప్తంగా ప్రజల ఎజెండాను అమలు చేసేందుకు కాంగ్రెస్ అధికారంలోకి రావడం చాలా ముఖ్యం. లోక్‌సభ ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధించిన తర్వాత జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఫలితాలు మాకు పెద్ద కుదుపే. ఇందుకు కఠినమైన చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది. ఈ ఫలితాలతో నిరాశ చెందడం కాకుండా.. పార్టీని బలోపేతం చేసేందుకు క్షేత్రస్థాయి నుంచి ఏఐసీసీ వరకు మార్పులు తీసుకురావాలి" అని ఖర్గే సూచించారు.

# ప్రజావ్యతిరేక విధానాలపై మరో ఉద్యమం

కావాలన్నారు. రేవంత్ అధికారం చేపట్టి సంవత్సర కాలం కావస్తుంది కదా ఒక్కసారి ప్రలలోకి జనం నీకు ఏలా శాపనార్థాలు పెడుతున్నారో అర్థం అవుతుందన్నారు.ఎక్కడికైనా పోదాం ఏడాది పాలన ఎలా ఉందో ప్రజలు చెబుతారని కాంగ్రెస్ ప్రభుత్వ ఏడాది పాలను ఓవైపు ప్రజలు చీదరించుకుంటున్నారని, అది చాలక కాంగ్రెస్ ప్రభుత్వ ఏముఖం పెట్టుకుని విజయటోత్సవాలు అర్థం కావడం లేదన్నారు. 2001లో కేసీఆర్ టిఆర్ఎస్ ను స్థాపించి రాజీలేని పోరాటం చేశారని, చావు నోట్లో తలపెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించగలిగాడని టీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు కొనియాడారు. తెలంగాణకు పునర్జన్మనిచ్చింది కరీంనగర్ జిల్లాయేనని కరీంనగర్ ప్రజలు ఉద్యమ స్ఫూర్తి చూపకుంటే తెలంగాణ వచ్చేది కాదని ఆయన స్పష్టం చేశారు. సభలో పాల్గోన్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాట్లాడుతూ... 2001లో ఉవ్వెత్తున ఎగసిన పడిన ఉద్యమానికి తలొగ్గే విధిలేని పరిస్థితుల్లో అనాడు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక రాష్ట్రం ఇవ్వక తప్పలేదన్నారు. ఎంతో మంది యువకులు ప్రాణ త్యాగాల పునాదులతో రాష్ట్రాన్ని సాధించిన ఘనత కేసీఆర్ తో పాటు తెలంగాణ ప్రజలకు దక్కుతుందన్నారు. సోనియా గాంధీ తెలంగాణ ఇవ్వకుంటే కేసిఆర్ అడుక్కునే పరిస్థితి వస్తుండేదంటూ సిఎం రేవంత్ రెడ్డి కేసీఆర్ కాలీ గోటికి కూడా సరిపోడని కేటీఆర్ ఏద్దవా చేశారు. ఈ సభలో మాజీ రాజ్య సభ సభ్యుడు బండ ప్రకాష్, మాజీ ఎంఎల్ఏ లు సంకే రవిశంకర్, రసమయి బాలరకిషన్, టీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జివి రామ క్రష్ణారావు, మేయర్ సునీల్ రావు, నగర బిఆర్ఎస్ అధ్యక్షులు చల్ల హరి శంకర్, జిల్లా పరిషత్ మాజీ చేర్ పర్సన్ కమనుల్ల విజయ, మాజీ సివిల్ సప్లై కార్పోరేషన్ మాజీ ఛైర్మన్ రవిందర్ సింగ్, కార్పొరేటర్లు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గోన్నారు.

యూపీలో దారుణం..

## నర్సుపై సామూహిక అత్యాచారం

**జలౌన్(జనంసాక్షి):** ఉత్తరప్రదేశ్‌లోని జలౌన్ జిల్లాలో దారుణం చోటుచేసుకుంది. ఇద్దరు వ్యక్తులు ఓ నర్సుపై సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు.. మరో మరో నలుగురు ఆమెను పట్టుకుని బంధించారు. అనంతరం ఆమెపై కర్రతో దాడి చేశారని, ఆపై ఆమె ప్రైవేట్ పార్ట్స్‌లో కారం పొడి పోసి, కర్రను చొప్పించి తీవ్రంగా దాడిచేసినట్లు బాధితురాలి కుటుంబం పేర్కొంది. ఈ దారుణ ఘటనచురి పోలీస్ స్టేషన్ ప్రాంతంలో జరిగింది.. అయితే ఆ మహిళ మరో వ్యక్తితో అక్రమ సంబంధం పెట్టుకుందని, అతని కుటుంబ సభ్యులు ఆమెను కొట్టారని పోలీసులు చెబుతున్నారు. ఆమె కొన్ని తీవ్ర ఆరోపణలు చేసిందని, దాని ఆధారంగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. చురీ? పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓ ప్రాంతంలో ఆమె స్టాఫ్ నర్స్‌గా పనిచేస్తున్నట్లు మహిళ భర్త తెలిపారు. ఆమె గురువారం ఉదయం 9 గంటల సమయంలో స్కూటర్‌పై ఆసుపత్రికి వెళ్తుండగా కొంతమంది వ్యక్తులు ఆమెను అడ్డగించి పొలాల్లోకి బలవంతంగా తీసుకెళ్లినట్లు తెలిపారు. ఆమె తనకు ఫోన్ చేసి జరిగిన విషయం చెప్పిందని.. ఒక వ్యక్తి, అతని మేనల్లుడు.. మరికొందరు ఆమెను కొట్టినట్లు చెప్పిందన్నారు..

## రెండు రోజుల్లో ప్రకటన వస్తుంది

కూడిన మహాయుతి కూటమికి మెజారిటీ వచ్చినా సీఎం ఎవరన్న సంగతి తేలలేదు. సీఎం అభ్యర్థి ఖరారు విషయమై గురువారం దేశ రాజధానిలో బీజేపీ సారథ్యంలోని ఎన్డీఏ మిత్రపక్షాల భేటీ జరిగింది. ఈ భేటీ అనంతరం షిండే మీడియాతో మాట్లాడారు. మహారాష్ట్రలో ప్రభుత్వ ఏర్పాటుపై కేంద్ర మంత్రులు అమిత్ షా, జేపీ నడ్డాతో సానుకూల చర్చలు జరిగినట్లు తెలిపారు. సీఎం పదవిపై ఒకటి లేదా రెండు రోజుల్లో నిర్ణయం తీసుకోనున్నట్లు వెల్లడించారు. ఈ అంశంపై ముంబైలో మరోసారి చర్చించిన అనంతరం నిర్ణయం ప్రకటించనున్నట్లు తెలిపారు. మిత్రపక్షాల మధ్య మంచి సమన్వయం ఉందన్నారు. త్వరలోనే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. కాగా, ఇటీవలే జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మహాయుతి కూటమి భారీ విజయాన్ని నమోదు చేసిన విషయం తెలిసిందే. కూటమిలోని బీజేపీకి 132 సీట్లు, షిండే సేనకు 57, అజిత్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీకి 41 సీట్లు దక్కాయి. ఈ నేపథ్యంలో అత్యధిక సీట్లు సాధించిన బీజేపీనే ఈసారి సీఎం పదవి చేపట్టబోతున్నట్లు ప్రచారం జరుగుతోంది. ప్రస్తుతం డిప్యూటీ సీఎంగా ఉన్న బీజేపీ నేత దేవేంద్ర ఫడ్నవీసే మహా తదుపరి ముఖ్యమంత్రి కావడం దాదాపు ఖాయమైనట్లు సమాచారం.



ఇప్పటికే బీజేపీ అధిష్ఠానం ఈ మేరకు ఆపద్ధర్మ ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండేతో పాటు ఎన్డీఏ పక్షాలకు స్పష్టతనిచ్చినట్టు తెలుస్తున్నది. ఇక ముఖ్యమంత్రితోపాటు సగానికిపైగా మంత్రి పదవులను బీజేపీ తన వద్దే ఉంచుకోనున్నట్లు తెలిసింది. మహారాష్ట్రలో సీఎంతో సహ అత్యధికంగా 43 మంది మంత్రులను నియమించుకునే వీలుంటుంది. ఇందులో షిండే నేతృత్వంలోని శివసేనకు12, అజిత్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీకి 9 మంత్రి పదవులు ఇవ్వాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం. ఇందులో షిండే వర్గానికి మూడు కీలక మంత్రిత్వ శాఖలు దక్కే అవకాశం ఉన్నట్లు తెలిసింది. పట్టణాభివృద్ధి, పబ్లిక్ వర్క్స్ డిపార్ట్‌మెంట్, జలవనరులు లభించే అవకాశం ఉందని సంబంధిత వర్గాలను ఊటంకిస్తూ జాతీయ మీడియా పేర్కొంది.

# మెట్టు దిగిన తెలంగాణ సర్కార్..!

- లగచర్ల ఫార్మా గ్రామాల ఏర్పాటు ఉపసంహారణ
- నోటిఫికేషన్ జారీ చేసిన వికారాబాద్ జిల్లా కలెక్టర్
- ఫలించిన గిరి పుత్రుల ఉద్యమం
- రైతులకు జైల్లో తప్పని తిప్పలు






**వికారాబాద్ జిల్లా బ్యూరో నవంబర్ 28 (జనం సాక్షి)**

పిడికిలి బిగించి ఫార్మ రద్దు కోసం చేసిన గిరి పుత్రుల ఉద్యమం ఫలించింది. తెలంగాణ రాష్ట్ర సర్కార్ గిరి పుత్రుల ఉద్యమానికి తలోగ్గి ఫార్మా గ్రామాల ఏర్పాటును ఉపసంహారించుకుంది. ఈ మేరకు జిల్లా కలెక్టర్ అధికార నోటిఫికేషన్ జారీ చేశారు. వివరాల్లోకి..వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం లగచర్ల. రోటిబండ. తండా పుర్లచెర్ల కుంట తండా. హకీంపేట .పోలేపల్లి గ్రామాల మధ్య రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయనున్న ఫార్మా గ్రామాలను ఉపసంహరించుకుంది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం గజట్ నెంబర్ 12 ను విడుదల చేసింది. ఈ మేరకు వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికార ఉత్తర్వులు జారీ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రాంతంలో ఫార్మ గ్రామాల కోసం తేదీ 7 ఫిబ్రవరి 2024 సంవత్సరంలో నోటిఫికేషన్ జారీ చేసింది. భూసేకరణ చట్టం 2023 93 సెక్షన్ ప్రకారం భూసేకరణ కోసం ప్రజాభిప్రాయ సేకరణకు రెవెన్యూ యంత్రాంగం సమావేశాలను నిర్వహించింది. ఫార్మా గ్రామాల కోసం భూసేకరణను ప్రజాభిప్రాయ సేకరణలో రైతులు ప్రజలు తీవ్రంగా వ్యతిరేకించారు. ఈ గ్రామాల రైతులు అనేకసార్లు తహసిల్దార్ సబ్ కలెక్టర్ జిల్లా కలెక్టర్లకు ప్రజావాణిలో అనేకసార్లు ఫిర్యాదు చేశారు. అంతేకాకుండా కొడంగల్ అర్బన్ డెవలప్మెంట్ ప్రత్యేక అధికారికి ఫార్మకు వ్యతిరేకంగా ఫిర్యాదు చేశారు. ఆయన అధికారులు రైతుల ఫిర్యాదులను పక్కకు పెట్టి ఫార్మ భూసేకరణ కోసం ప్రజాభిప్రాయ సేకరణ సమావేశంలో నిర్వహించారు. అందులో భాగంగానే ఈ నెల 11వ తేదీన ప్రజాభిప్రాయ సేకరణ కోసం వచ్చిన రెవిన్యూ యంత్రంపై రైతులు దాడికి పూనుకున్నారు. ఈ దాడిలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ కు స్వల్ప గాయాలు కాగా వికారాబాద్ అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ కొడంగల్ అర్బన్ డెవలప్మెంట్ సొసైటీ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి పై దాడి జరిగింది. ఈ మేరకు బొం గ్రాస్ పేట పోలీసులు రైతులపై మూడు ఎఫ్ఐఆర్ లలో కేసులు నమోదు చేశారు. ఈ మేరకు కొడంగల్ కోర్ట్ రైతులకు రిమాండ్ విధించింది. రైతులతో పాటు రెవెన్యూ అధికారులపై కుట్ర చేసి దాడి చేశారని ఆరోపణపై మాజీ ఎమ్మెల్యే నరేందర్ రెడ్డి పై కేసులు నమోదయ్యాయి. ప్రస్తుతం ఆయన చర్లపల్లి జైల్లో ఉండగా రైతులు సంగారెడ్డి జైల్లో ఉన్నారు. ఈ విషయంపై రాష్ట్ర జాతీయ ఎస్సీ ఎస్టీ కమిషన్. జాతీయ మానవ హక్కుల కమిషన్ రైతుల ఫిర్యాదు మేరకు గత 15 రోజులుగా వివిధ దశల్లో లగచర్ల రోటిబండ తండాలో పర్యటించి విచారణ చేపట్టింది. రైతులపై పోలీసులు ప్రవర్తించిన తీరుపై మండిపడింది. రైతులపై అమానుషంగా ప్రవర్తించిన పోలీసులపై చర్య తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి జిల్లా కలెక్టర్ కు సూచించింది. రైతుల పట్ల పోలీసుల తీరుపై వామపక్షాలతో పాటు వివిధ ప్రజా సంఘాలు ఆందోళన చేపట్టాయి. తాండల్లో పర్యటించి రాష్ట్ర ప్రభుత్వానికి సమగ్ర నివేదికను అందజేసింది. అంతేకాకుండా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం లగచర్ల సంఘటనపై ఉన్నత స్థాయి దర్యాప్తుకు ఆదేశించింది. ఐజిపి అడిషనల్ డీజీ స్థాయి అధికారులు లగచర్ల సంఘటనపై వికారాబాద్ పరిగి ప్రాంతంలో విచారణ జరిపారు. అంతేకాకుండా అనేక వర్గాల నుంచి ప్రభుత్వం సమగ్ర నివేదికలను తెప్పించుకుంది. ఉన్నత స్థాయి దర్యాప్తు. నిఘ వర్గాల నివేదిక. రాష్ట్ర జాతీయ ఎస్సీ ఎస్టి కమిషన్ ఆదేశాలు. మానవ హక్కుల కమిషన్ ఆదేశాలను పరిగణలోకి తీసుకుంది. లగచర్లలో ఫార్మ గ్రామాల ఏర్పాటుకు రైతుల నుంచి తీవ్ర వ్యతిరేకత ఉందని నివేదికలు అందాయి. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం లగచర్లలో ఫార్మా గ్రామాల ఏర్పాట్లు ఉపసంహరించుకుంది. అధికారికంగా వికారాబాద్ జిల్లా కలెక్టర్ నోటిఫికేషన్ జారీ చేశారు. దీంతో ఒక వైపు రైతు కుటుంబాల్లో ఆనందం. మరోవైపు వారి కుటుంబాల్లో విషాదం నుండి ఉంది. ఫార్మ కోసం ఉద్యమించి అనేక మంది రైతులు జైలు పాలయ్యారు. ఇంకా వారు జైలు నుంచి బెయిల్ విడుదల కాలేదు. వారి రాక కోసం వారి కుటుంబాలు కళ్ళల్లో వత్తులు పెట్టుకొని ఎదురుచూస్తున్నారు. కాగా రైతులపై ప్రభుత్వ చర్యను వ్యతిరేకిస్తూ ఉద్యమించిన కారణంగానే ఫార్మా ఏర్పాటను రాష్ట్ర ప్రభుత్వం ఉపసవానించుకుందని బిఆర్ స్ వామపక్ష నాయకులు సంతోషం వ్యక్తం చేశారు. రైతుల పక్షాన 10 వామపక్ష పార్టీలతో పాటు బిఆర్ఎస్ పార్టీ వివిధ దశల్లో ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆందోళన చేపట్టింది. అందరి ఉద్యమ ఫలితమే ఫార్మా రద్దుకు పునాది కావడం విశేషం..

# ప్రాణాలు కోల్పోతేనే..స్పందిస్తారా?



- గురుకులలో ఫుడ్ పాయిజన్ కారకులైన వారిని శిక్షించాలి
- గురుకుల విద్యార్థుల ప్రాణాలతో ఆడుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం
- ఏబీవీపీ జిల్లా కన్వీనర్ హరీష్ రావు

**తాండూరు నవంబర్ 29(జనంసాక్షి)**

అభం శుభం ఎరగని గురుకుల పాఠశాల విద్యార్థులతో రాష్ట్ర ప్రభుత్వం చెలగాటమాడుతుందని ఏబీవీపీ జిల్లా కన్వీనర్ హరీష్ రావు విమర్శించారు. శుక్రవారం ఏబీవీపీ తాండూర్ శాఖ ఆధ్వర్యంలో గురుకుల పాఠశాలలో విద్యార్థుల ఆత్మహత్యలను నిరసిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ జిల్లా కన్వీనర్ హరీష్ రావు మాట్లాడుతూ గత ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో ఏ విధంగా ఆడుతు ందో ఈ ప్రభుత్వం కూడా విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటుందని, కనీస వసతులు లేక విద్యార్థులు అష్ట కష్టాలు పడుతున్నారు. మధ్యాహ్న భోజనం వల్ల ఫుడ్ పాయిజన్‌తో ఎంతోమంది విద్యార్థులు అస్వస్థకు గురయ్యారు. ఒకే సంవత్సరంలో దాదాపు 886 మంది విద్యార్థులు ఫుడ్ పాయిజన్ గురయ్యారు. వారు మృత్యుని జయించి బతికారు. ఒక సంఘటన జరిగి మరవకముందే ఇంకో సంఘటన జరుగుతుంది .మద్యానికి మంత్రి ఉన్నాడు కానీ విద్యకు మంత్రి లేదు. ఈ ప్రభుత్వం విద్యార్థుల కోసం అసలు పట్టించుకోవడం లేదు. మధ్యాహ్న భోజనంలో నాణ్యత లేని భోజనం వడ్డిస్తున్నారు. ఎక్కడైనా ఏమైనా సంఘటన జరిగిన అధికారులు అస్సలు స్పందించడం లేదు.అంటే ప్రాణాలు కోల్పోతేనే వీరు స్పందిస్తారా ఇప్పటికే 51 మంది విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారు. అయినా ఈ రాష్ట్ర ప్రభుత్వానికి అసలు కనీస సోయి లేకుండా ఎక్కడ పడ్డా గొంగడి అక్కడే అన్నట్లు వారి వ్యవహార శైలి కనిపిస్తుంది. సీఎం రేవంత్ రెడ్డి ఇప్పుడైనా స్పందించి హాస్టల్ విద్యార్థుల జీవితాలను బాగు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ సెక్రటరీ చేతన్ సింగ్, జాయింట్ సెక్రెటరీ మధుసూదన్ రెడ్డి, ప్రవీణ్ చారి, భాను ప్రసాద్, తనుష్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

# రైతు పండగకు ఏర్పాట్లు పూర్తి



## జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి బ్యూరో నవంబర్ 29 (జనంసాక్షి)**

నవంబర్ 30న మహబూబ్ నగర్‌లో జరిగే రైతు పండగ సంబరాల సదస్సుకు జిల్లా నుంచి బయలుదేరే రైతులకు అన్ని రకాల ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్‌తో కలిసి రైతు పండుగ సంబరాలకు తరలి వెళ్లే రైతులకు చేయాల్సిన ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు.కలెక్టర్ మాట్లాడుతూ నవంబర్ 30న మహబూబ్నగర్లో నిర్వహించే రైతు పండుగ సంబరాలకు సీఎం రేవంత్ రెడ్డి రానున్న నేపథ్యంలో, సదస్సుకు బయలుదేరే రైతులకు అన్ని రకాల ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. గ్రామాల నుంచి రైతులు బయలుదేరేందుకు బస్సులో ఏర్పాటు చేయాలని, వారికి ప్రయాణానికి ఏ విధమైన ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. ఇందుకోసం ఎంపీడీవోలు, ఎంఏవోలు నోడల్ అధికారులుగా ఉంటారని ఆదేశించారు. రైతులకు మధ్యాహ్న భోజనం కోసం ప్రత్యేకంగా ఏర్పాట్లు చేయాలని సూచించారు. రైతులకు ఏ విధమైన ఇబ్బంది కలగకుండా, సదస్సును విజయవంతం చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ సమావేశంలో జెడ్పిసిఓ యాదయ్య, డీఎస్పీ వెంకటేశ్వర్లు, జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్ నాయక్, జిల్లా పంచాయతీ అధికారి, డిఆర్డిఓ ఉమాదేవి, ఆర్టీసీ డిఎం, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, మండల వ్యవసాయ అధికారులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్సీగా గెలిపించండి ప్రశించే గొంతుకనవుతా

## పట్టభద్రుల ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి మదనం గంగాధర్

**సిద్దిపేట నవంబర్ 29 (జనంసాక్షి)**

ఎమ్మెల్సీ ఉన్నట్లుగా న్యాయవాదుల ఎమ్మెల్సీ కూడా ఉండాలని పట్టభద్రుల ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి మదనం గంగాధర్ అన్నారు. సిద్దిపేట బార్ అసోసియేషన్‌లో జరిగిన సమావేశంలో గంగాధర్ మాట్లాడారు. చట్టసభలలో న్యాయవాదులు ప్రముఖ పాత్రలో ఉండాలని విజ్ఞప్తి చేశారు. తనను గెలిపించినట్లయితే మీకోసం నేను న్యాయవాదులకు ఒక ఎమ్మెల్సీ సీటు కోసం ఆ పాటుపడతానని వాగ్దానం చేశారు. సమాజంలో విద్యావంతులు వెనుకంజలో ఉన్నారు. సమాజంలో ఉన్న సమస్యలపై పోరాటం జరగడం లేదు అన్నారు. అందుకే ప్రశ్నించే గొంతుకగా మీ ముందుకు వస్తున్నానని చెప్పారు. ఎమ్మెల్సీగా నిలబడుతున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట బార్ జనరల్ సెక్రెటరీ మంతూరి సత్యనారాయణ, న్యాయవాదులు సాయిబాబా, లక్ష్మీనారాయణ, ఆత్మా రాములు, పర్వతం రాములు, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

# లగచర్ల భూసేకరణ రద్దు గిరిజనులు, బిజెపి విజయం

## బిజెపి జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు

**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి) :**

సిఎం సొంత జిల్లా లగచర్లలో భూసేకరణను రద్దు చేస్తున్నామని ప్రభుత్వం ప్రకటించడం అది గిరిజనులు, బిజెపి సాగించిన ఉద్యమ ఫలితమేనని జిల్లా బిజెపి అధ్యక్షుడు పి.శ్రీనివాసులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఫార్మా కంపెనీ కోసం సిఎం రేవంత్ రెడ్డి రాక్షసంగా వ్యవహరించి గిరిజనుల భూమిని లాక్కోవాలని చూశారని అన్నారు. గతంలో ఇందిరా గాంధీ విధించిన ఎమర్జెన్సీ మించి రాత్రి పూట గిరిజనులపై దండయాత్ర చేసి మహిళలు అని చూడకుండా అరెస్ట్ చేయించారని అన్నారు. అయినప్పటికీ గిరిజనులు మొక్కవోని దీక్షతో పోరాటం సాగించారని వాటికి బిజెపి ఎంపిలు డి కే.అరుణ, ఈటల రాజేందర్, కొండా విశ్వేశ్వర్ రెడ్డి,బిజెపి పక్ష నేత మహేశ్వర్ రెడ్డి, బిజెపి రాష్ట్ర సీనియర్ నేత నాగురావు నామాజీ నాయకులు అండగా నిలిచారని అన్నారు. ఈ సంఘటనతో జాతీయ మానవ హక్కుల కమిషన్ సుమోటోగా స్వీకరించి దర్యాప్తు ప్రారంభించదాంతో చేసేదిలేక రేవంత్ రెడ్డి ప్రభుత్వం భూసేకరణ రద్దు చేసి తోక ముడిచిందన్నారు.

# ప్రజాపాలన విజయోత్సవాలు ఘనంగా నిర్వహించాలి

## జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్

**వికారాబాద్ జిల్లా బ్యూరో నవంబర్ 29 (జనం సాక్షి):**

ప్రజాపాలన విజయోత్సవాలను ఘనంగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ సుధీర్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం సిడిఎంఎ ప్రధాన కార్యాలయం నుండి పురపాలక పరిపాలన కమిషనర్ అండ్ డైరెక్టర్ టీ.కే. శ్రీదేవి ప్రజాపాలన విజయోత్సవాలపై అదనపు కలెక్టర్లు, మెప్మా పీడీలు, మున్సిపల్ కమిషనర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజా పాలన విజయోత్సవాలపై ఆమె పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా అధికారులను ఉద్దేశించి అదనపు కలెక్టర్ సుదీర్ మాట్లాడుతూ.. ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా డిసెంబర్ 3వ తేదీన జిల్లా కేంద్రంలో 2కే రన్ నిర్వహించాలన్నారు. మున్సిపాలిటీ పరిధిల్లో సుందరీకరణ కార్యక్రమాలు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్లకు సూచించారు. అదేవిధంగా విద్యుత్తు దీపాలతో ప్రధాన కూడళ్ళు, కార్యాలయాలను అలంకరించాలని ఆయన తెలిపారు. మహిళా సంఘాల గ్రూపులకు రుణాల చెక్కులను అందజేసేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో మెప్మా పిడి రవికుమార్, మున్సిపల్ కమిషనర్లు జాకీర్ అహ్మద్, విక్రమ్ సింహారెడ్డి, వెంకటయ్య, బలరాం నాయక్, టౌన్ మిషన్ కోఆర్డినేటర్లు వెంకటేష్, రాజేంద్రప్రసాద్, భాగ్యలక్ష్మిలు పాల్గొన్నారు.

# సభ స్థలాన్ని పరిశీలించిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి

**వనపర్తి బ్యూరో నవంబర్ 29 (జనంసాక్షి)**

ప్రజా పాలన ఉత్సవాలలో భాగంగా శనివారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న రాష్ట్రవ్యాప్త రైతు పండగ ఉత్సవాల కు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి విచ్చేస్తున్న సందర్భంగా ఏర్పాటు చేయనున్న బహిరంగ సభ ఏర్పాట్లను శుక్రవారం దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి,వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన సంవత్సర కాలంలోనే గ్యారెంటీల అమలుతో పాటు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిందని ఈ సందర్భంగా నిర్వహిస్తున్న రైతు పండగ ఉత్సవాల బహిరంగ సభకు దాదాపు లక్షమంది హాజరవుతున్నట్లు వారు పేర్కొన్నారు.



# అంకితభావానికి మారుపేరు నాగరాజు గౌడ్

## జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్ జిల్లా బ్యూరో, నవంబర్ 29 (జనంసాక్షి):**

విధుల యందు, క్రమశిక్షణ, అంకితభావానికి మారుపేరు బీసీ సంక్షేమ శాఖ అధికారి నాగరాజ్ గౌడ్ అని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ కొనియాడారు. శుక్రవారం మెదక్ పట్టణం మాయ గార్డెన్ లో బీసీ సంక్షేమ అధికారిగా మెదక్ జిల్లాలో పనిచేసే నేడు పదవీ విరమణ పొందుతున్న నాగరాజ్ గౌడ్ పదవీ విరమణ ఆత్మీయ సన్మాన సభ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ సంక్షేమ అధికారి నాగరాజుగౌడ్ ప్రభుత్వ ఉద్యోగంలో చేరి అంచలంచలుగా ఎదుగుతూ తన విధి నిర్వహణతో పాటు బీసీ సంక్షేమ శాఖను ప్రథమ స్థానంలో నిలిపేందుకు అవిరాల కృషి చేశారని కొని ఆడారు. అధికారులు బదిలీపై వస్తూ ఉంటారు, వెళ్తూ ఉంటారు. కొందరు మాత్రమే విధుల యందు క్రమశిక్షణ అంకితభావంతో పనిచేస్తారని, వారిలో బీసీ సంక్షేమ శాఖ అధికారిగా సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో పనిచేసి నేడు పదవి విరమణ పొందుతున్న నాగరాజుగౌడ్ ఉంటారని ప్రశంసించారు. పదవీ విరమణ శేష జీవితం కుటుంబ సభ్యులతో ఆహ్లాదంగా గడపాలని ఆకాంక్షించారు. అంతకుముందు కలెక్టర్ శాలువాలు మెమొంటోలు పూల బొకేలతో బీసీ సంక్షేమ అధికారి నాగరాజు గౌడ్‌ను ఘనంగా సత్కరించారు. పదవీ విరమణ పొందుతున్న నాగరాజుగౌడ్‌కి టీఎన్జీవోస్, కలెక్టరేట్ వివిధ శాఖల అధికారులు బీసీ సంక్షేమ శాఖ ఉద్యోగులు అధిక సంఖ్యలో హాజరై శాలువాలు పూల బొకేలతో ఘనంగా సత్కరించారు. ఈ పదవీ విరమణ సన్మాన సభ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి, జాముల నాయక్, మత్స్య శాఖ అధికారి,టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు నరేందర్, కార్యదర్శి రాజ్ కుమార్, సంబంధిత బీసీ సంక్షేమ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నేరాల అదుపునకు కట్టుదిట్టమైన చర్యలు

## సైబరాబాద్ సిపి అవినాష్ మహంతి



**శేరిలింగంపల్లి, నవంబర్ 29 (జనంసాక్షి) :**

సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో నేరాల అదుపుకు మరింత కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మహంతి పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం కమిషనరేట్ కార్యాలయం ఆవరణలోని సమావేశ మందిరంలో ఆయన ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి మాదాపూర్ జోన్ డిసిపి డాక్టర్ జి వినీత్, ఇతర సీనియర్ పోలీస్ అధికారులు హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ... దీర్ఘకాలింగంగా పెండింగ్ లో ఉన్న సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపాల్సిన అవసరం ఉందన్నారు. న్యాయ కోవిదుల సలహాలు సూచనల మేరకు ఇన్వెస్టిగేషన్ ను సమర్థవంతంగా నిర్వహించడానికి సమయానుకూలంగా చారి సీట్లలో ఫైల్ చేయడంతో పాటు వివిధ కోణాలలో కేసుల పరిశీలనను కొనసాగించాలన్నారు. మిస్సింగ్ కేసులు, 174 సెక్షన్ కింద నమోదయ్యే కేసులు, కిడ్నాపులు, ప్రత్యేకించి మహిళలకు సంబంధించిన వివిధ కేసులలో పోలీసు అధికారుల పనితీరులో సమర్థతను పెంచాలని సిపి అధికారులను ఆదేశించారు. ఈ మధ్యకాలంలో సైబర్ క్రైమ్ కేసులు విపరీతంగా పెరిగిపోతున్నాయని, వాటిని పరిష్కారం చూపే విధంగా ఓవైపు పోలీస్ అధికారులు ప్రయత్నిస్తూనే మరోవైపు సైబర్ నేరాల పట్ల ప్రజలలో అవగాహనను పెంచాలని ఆయన కోరారు. సమావేశంలో భాగంగా రాయదుర్గం పరిధిలో కొనసాగుతున్న బైక్ రేసింగ్‌లపై ప్రత్యేకంగా చర్చించడం విశేషం. కమిషనరేట్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణ విషయంలో పోలీసు అధికారులు కఠినంగా వ్యవహరించాలని, పబ్బుల వద్ద ప్రత్యేక నిఘాలు ఏర్పాటు చేయడంతో పాటు బైక్ రేసింగ్‌లలో పాల్గొనే వారిపై తక్షణమే కేసులను నమోదు చేసి చట్ట ప్రకారం తగిన చర్యలు చేపట్టాల్సిన ఆవశ్యకతను ఎత్తిచూపారు. ఎస్ఓటివి భాగం, సిసిఎస్ విభాగం పోలీస్ అధికారులు వారి సమర్థతకు మరింత మెరుగులు అద్దుకొని కేసుల పరిష్కారాలలో ప్రజల మందనలు పొందే విధంగా తగిన కార్యాచరణతో ముందుకు సాగాలని ఆయన సూచించారు. మహిళలపై కొనసాగుతున్న దాడులు, దౌర్జన్యాలు, నేరాల పట్ల అధికారులు అప్రపత్తంగా ఉండాలని, వీలైనంత మేర సిసి కెమెరాలను ఏర్పాటు చేయించడం ద్వారా కమిషనరేట్ పరిధిని నిఘానేత్రం నీడలో కొనసాగించాలని అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో వివిధ జోన్‌ల డిసిపిలు కె. నరసింహ, శ్రీబాలాదేవి, శ్రీనివాస్ గుప్త, ఏడిసిపిలు జయరాం, శ్రీనివాస్ రెడ్డి, నరసింహారెడ్డి, రవికుమార్, శ్రీకాంత్, నరసింహారావు, శశాంక్ రెడ్డి ప్రసన్నకుమార్, ఇతర పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఫార్మా జాగాలో ఇండస్ట్రియల్ పార్క్

## భూ సేకరణ అధికారిగా తాండూర్ సబ్ కలెక్టర్

## గజిట్ జారీ చేసిన సబ్ కలెక్టర్

**వికారాబాద్ జిల్లాబ్యూరో నవంబర్ 28 (జనంసాక్షి)**


వికారాబాద్ జిల్లా దుద్యాల మండలంలోని పోలేపల్లి, హకీంపేట్, లగచెర్ల గ్రామాలలో మల్టి పర్పస్ ఇండస్ట్రీయల్ పార్క్ నెలకొల్పుటకు గాను టిజిఐఐసి వారి ప్రతి పాదనల మేరకు సబ్ కలెక్టర్ తాండూర్ డివిజన్ ను భూ సేకరణ అధికారిగా నియమించడం జరిగిందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ నేడొక ప్రకటనలో తెలిపారు. అదేవిధంగా, పై మూడు గ్రామాల పరిధిలో మల్టీపర్పస్ ఇండస్ట్రియల్ పార్క్ టిజిఐఐసి డిపార్ట్మెంట్ ద్వారా నెలకొల్పుటకు గాను ఈ రోజు గజిట్ నోటిఫికేషన్‌ను సబ్ కలెక్టర్/ భూ సేకరణ అధికారి, తాండూరు డివిజన్ వారు జారీ చేయడం జరిగినదని జిల్లా కలెక్టర్, వికారాబాద్ తెలిపారు.

# శేరిలింగంపల్లి డివిజన్ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు

## కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్

**శేరిలింగంపల్లి, నవంబర్ 29 (జనంసాక్షి) :**

శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధి శేరిలింగంపల్లి డివిజన్ అభివృద్ధికి ప్రత్యేక కార్యక్రమాలను చేపడతానని డివిజన్ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ స్పష్టం చేశారు. ఈ మేరకు డివిజన్ పరిధి నెహ్రూ నగర్, గోపినగర్ లలో శుక్రవారం పాదయాత్రను నిర్వహించారు. ఇందులో భాగంగా నెహ్రూ నగర్, గోపినగర్ లలో నూతనంగా చేపట్టిన డ్రైనేజీ, సిసి రోడ్డు పనులు మరియు ఇతరత్రా సమస్యలపై ప్రజల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ క్రమంలో స్థానికులు కార్పొరేటర్ కు పలు సమస్యలను వివరించగా ఏ చిన్న సమస్య తలెత్తినా తన దృష్టికి తీసుకువస్తే ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వాటిని పరిష్కరిస్తానని హామీనిచ్చారు. గోపి నగర్, నెహ్రూ నగర్‌లలో సిసి రోడ్లు దాదాపుగా పూర్తవ్వగా మిగిలిన చోట్ల స్థానిక ఎమ్మెల్యే సహకారంతో జిహెచ్ఎంసి అధికారుల ద్వారా త్వరలోనే ప్రారంభించి పూర్తి చేయడం జరుగుతుందన్నారు. శేరిలింగంపల్లి డివిజన్ ప్రజలతో తనకు విడదీయరాని అనుబంధం ఉందని, వారి సంక్షేమమే తనకు ప్రథమ కర్తవ్యం అన్నారు. ప్రాధాన్యతాక్రమంలో కాలనీలవారిగా అభివృద్ధి పనులను చేపట్టనున్నట్లు ఈ సందర్భంగా వారికి హామీని ఇచ్చారు. డ్రైనేజీ, సిసి రోడ్డు పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని ప్రజలకు ఇబ్బంది కలగకుండా త్వరితగతిన పనులను పూర్తి చేయాలని సంబంధిత అధికారులను కార్పొరేటర్ రాగం కోరారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం ఏఇ భాస్కర్, ఎలక్ట్రికల్ నల్లగండ్ల సెక్షన్ లైన్ ఇన్స్పెక్టర్ శ్యామ్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి యాదా గౌడ్, మాజీ కౌన్సిలర్ రాజేశ్వరమ్మ, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, వార్డ్ మెంబర్ పర్వీన్ బేగం, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, గోపి నగర్ బస్తీ అధ్యక్షులు గోపాల్ యాదవ్, నెహ్రు నగర్ యూత్ ప్రెసిడెంట్ గఫార్,



బాపునగర్ హనుమాన్ యూత్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రాజ్ కుమార్ ముదిరాజ్, నర్సింహా, మహేందర్ సింగ్, దస్తగిర్, తుకారామ్, షైక్ రాజాక్, గఫుర్, సాయి కిరణ్ గౌడ్, రంజిత్, యాకయ్య, మల్లేశం, ఉపేందర్, శంకర్ సింగ్, సర్వేష్, విజయ్, హరీష్, ఫక్రుద్దీన్, రమేష్, రవి, రియాజ్, ఖాజా, ఇజాజ్, ఇలియాజ్ మహిళలు దివ్య, నిరూప, గౌసియా బేగం, మేరీ, పుష్ప, అనుపమ స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
శనివారం
30 నవంబర్ 2024



## గ్రామాల అభివృద్ధియే
# ప్రభుత్వ లక్ష్యం

**మానకొండూరు శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ**

**బెజ్జంకి, నవంబర్ 29, (జనం సాక్షి):**
మండల కేంద్రంలో శుక్రవారం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్ ఆధ్వర్యంలో తలారివానిపల్లి, వడ్లూరు, బేగంపేట, నర్సింహులపల్లి, దేవక్కపల్లి గ్రామాలలో సీసీ రోడ్లు, అంగన్ వాడి భవనం, మహిళా సంఘం కాంపౌండ్ వాల్స్ నిర్మాణ పనులకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన మానకొండూర్ నియోజకవర్గ శాసనసభ్యులు డా.కవ్వంపల్లి సత్యనారాయణ కొబ్బరికాయ కొట్టి అభివృద్ధి పనులను ప్రారంభించారు. అనంతరం కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి యే రాష్ట్రనికి దిక్సూచిగా ఉంటుందని గ్రామాల అభివృద్ధియే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ పులి కృష్ణ, వైస్ చైర్మన్ చిలువేరు శ్రీనివాసరెడ్డి, డైరెక్టర్లు పులి సంతోష్, మచ్చ కుమార్, చెప్యాల శ్రీనివాస్, బైర సంతోష్, మధుసూదన్ రెడ్డి, జెల్ల ప్రభాకర్,పర్ష సంతోష్, శానగొండ శరత్, రాజేందర్, షాదిక్, సోషల్ మీడియా కన్వీనర్ కుంట హరికృష్ణ, నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## వరి పండించడంలో దేశంలో తెలంగాణ
# జీవితకాల రికార్డు

- **66.7 లక్షల ఎకరాల్లో, 153 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం పండింది**
- **రాష్ట్ర భారీ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**



**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**
భారత దేశంలో ఎన్నడూ ఏ రాష్ట్రంలో పండని విధంగా ఈ వానాకాలంలో తెలంగాణ రాష్ట్రంలో 66.7లక్షల ఎకరాల్లో 153 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం పండిందని ఇది ఇప్పటి వరకు ఉన్న జీవిత కాల రికార్డు అని రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం పూర్తి అవుతున్న సందర్భంగా ప్రజా పాలన విజయోత్సవాల నిర్వహణలో భాగంగా మహబూబ్ నగర్ జిల్లాలో ఏర్పాటు చేసిన మూడు రోజుల రైతు పండగ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈనెల 30 (శనివారం) న రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించడానికి శుక్రవారం నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఏర్పాట్లను పరిశీలించారు. స్టాళ్లను పరిశీలించన అనంతరం భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి రైతు అవగాహన సదస్సులో పాల్గొని ప్రసంగించారు. తెలంగాణ లో అత్యధికంగా వరి సాగు చేసి దేశంలో మొదటి స్థానం సాధించిందన్నారు. అందుకే రైతులు పండగ చేసుకుం



టున్నారని చెప్పారు. రైతులకు మంచి పంటలు పండాయని ప్రభుత్వం సైతం దొడ్డు రకానికి మద్దతు ధరకు కొనుగోలు చేసి, సన్న రకం కు మద్దతు ధరతో పాటు అదనంగా క్వింటాలుకు 500 రూపాయల బోనస్ ఇవ్వడం జరుగుతుందన్నారు. రైతులు పండించిన ధాన్యాన్ని చివరి గింజ వరకు ప్రభుత్వం కొంటుందని తెలియజేశారు. రైతు పండగ ఏర్పాట్లు, స్టాళ్లు చాల అద్భుతంగా ఉన్నాయనీ ఇందుకు కారణం వ్యవసాయ శాఖ మంత్రి అనుభవం వారి దక్షత అని కొనియాడారు. రాష్ట్ర పరిస్థితులు ఎలా ఉన్నా ప్రభుత్వం పూర్తిగా రైతు పక్షపాతి అని అన్నారు. గత పాలకులు రుణమాఫీ చేస్తామని చెప్పి మొదటి అయిదు సంవత్సరాల్లో కేవలం వడ్డీ మాత్రమే మాఫీ చేసిందని, తర్వాత అరకొర రుణమాఫీ చేసి చేతులెత్తేసిందన్నారు. ప్రస్తుత ప్రభుత్వం18 వేల కోట్లతో 21 లక్షల మంది రైతులకు రుణమాఫీ చేయడం జరిగిందన్నారు. మిగిలిన కొంత మంది రైతుల రుణమాఫీ పై ముఖ్యమంత్రి ఒక ప్రకటన చేస్తారని తెలిపారు. అనంతరం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ రైతులకు అండగా ఉండేందుకు ఏది మంచిదో రైతులే చెప్పాలని, మీ సలహాలు సూచనలు వినడానికే ఈ రైతు సదస్సును ఏర్పాటు చేసినట్లు తెలిపారు . రైతుల అభిప్రాయం మేరకు వారికి మేలు చేసే పథకాలనే కొనసాగిస్తామని తెలియజేశారు. రైతులు పామాయిల్ సాగు చేయాలని 4 సంవత్సరాలు పెట్టుబడి ప్రభుత్వమే భరిస్తుందని, ఈ నాలుగు సంవత్సరాలు అంతర పంట సాగు చేసి అత్యధిక లాభాలు పొందవచ్చన్నారు. మహబూబ్ నగర్ జిల్లాలో రెండు పామాయిల్ మిల్లులు ఏర్పాటు చేస్తామని, పామాయిల్ పంటను రైతు ఇంటివద్దనే కొంటామని రైతులకు పామాయిల్ సాగు పై భరోసా కల్పించారు. వలస జిల్లాగా పేరు ఉన్న మహబూబ్ నగర్ జిల్లాకు పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు చాలా ముఖ్యమైనదని దీనికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చి త్వరగా పూర్తి చేయించాలని సభాముఖంగా నీటిపారుదల శాఖ మంత్రిని విజ్ఞప్తి చేశారు. ఎండాకాలం పంట మార్చి లోపల కోతలు ప్రారంభిస్తేనే నూకలు తక్కువ అవుతాయని లేకుంటే బియ్యం నూకల శాతం అధికంగా ఉంటుందన్నారు. అందువల్ల ఎండాకాలం పంటకు నీరు ఎప్పుడూ విడుదల చేస్తారో త్వరగా నిర్ణయం తీసుకోవాలని సహచర మంత్రిని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అన్ని విధాలుగా అండగా ఉంటుందని మంత్రి తుమ్మల భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జి. చిన్నా రెడ్డి, దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసుధన్ రెడ్డి, మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి, జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి, షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి, మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశి క్రిష్ణ, నారాయణపేట ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి, రాష్ట్ర రైతు సంఘాల అధ్యక్షుడు కోదండ రెడ్డి, వ్యవసాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ రఘునందన్ రావు, కమిషనర్ గోపి, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ కమిషనర్ డిఎస్. చౌహాన్, జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి, శాస్త్రవేత్తలు, వివిధ శాఖల అధికారులు రైతులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో ప్రతిభ వెలికి తీసేందుకే ఇన్స్పైర్ వైజ్ఞానిక ప్రదర్శన

- **కలెక్టర్ రాహుల్ రాజ్**
- **నేటి బాలలే రేపటి బావి భారత శాస్త్రవేత్తలు**
- **ఎమ్మెల్సీ రఘూత్తం రెడ్డి**



**మెదక్ జిల్లా బ్యూరో,**

**నవంబర్ 29 (జనం సాక్షి):**
విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకే ఈ ఇన్స్ పైర్ వైజ్ఞానిక ప్రదర్శనను ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. వైజ్ఞానిక ప్రదర్శన-2024 అట్టహాసంగా నిర్వహణ మెదక్ పట్టణంలో వెస్లీ పాఠశాలలో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జిల్లాస్థాయి ఇన్స్ ఫైర్ వైజ్ఞానిక ప్రదర్శన-2024 వైజ్ఞానిక ప్రదర్శన అట్టహాసంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ , సంబంధిత ఉపాధ్యాయ సంఘ ప్రతినిధులు, ప్రజా ప్రతినిధులు, వివిధ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఇన్స్ ఫైర్ వైజ్ఞానిక ప్ర జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నతంగా చదువుకొని శ్రాస్తవేత్తలుగా ఎదగాలని కలెక్టర్ అన్నారు. విద్యార్థులు సైన్స్, గణితాన్ని ఇష్టపడి చదివి గొప్ప శాస్త్రవేత్తలుగా ఎదగాలన్నారు. సమస్యకు పరిషారం చూపడానికి, నూతన ఆవిష్కరణలకు సైన్స్, గణితము దోహదపడుతాయన్నారు. ఇన్స్ ఫైర్ వైజ్ఞానిక విద్యార్థులు ప్రదర్శనలో చూపించిన అంశాలను వాటిని ప్రయోగాత్మకంగా అమలు చేసినప్పుడే ఫలితాలు ఉంటాయన్నారు. విద్యార్థినీ విద్యార్థులకు సెల్ఫ్ కాన్ఫిడెన్స్ తో పాటు విజ్ఞానాన్ని పెంపొందించాలని చెప్పారు. ఆహారం ఆరోగ్యం పరిశుభ్రత-53 సహజ వ్యవసాయం-42, రవాణా కమ్యూనికేషన్-70, విపత్తుల నిర్వహణ-43, వ్యర్థాల నిర్వహణ-45, గణిత నమూనా-48, ఇన్స్ పైర్ -36 337 అంశాలలో విద్యార్థినీ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారు.

**నేటి బాలలే బావి భారత శాస్త్రవేత్తలు**

**ఎమ్మెల్సీ కూర రఘూత్తం రెడ్డి**

నేటి బాలలే భావిభారత శాస్త్రవేత్తలని, ఆదిశగా విద్యార్థుల ఆలోచనలు ఉండేలా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు విద్యార్థులను ప్రోత్సహించాలని టీచర్స్ ఎమ్మెల్సీ రఘోత్తం రెడ్డి అన్నారు. విద్యార్థి దశ ఎంతో కీలకమైందన్నారు. సమాజానికి ఉపయోగపడే ఎగ్జిబిట్స్ ప్రదర్శించాలన్నారు. అంతకుముందు కలెక్టర్ వైజ్ఞానిక ప్రదర్శనలో పిల్లలు ప్రదర్శించిన అంశాలను పరిశీలించి వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ రగొత్తం రెడ్డి,గ్రంథాలయ సంస్థ చైర్మన్ చిలుమల సుహాసిని రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి రాధాకృష్ణ, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, అకాడమిక్ మానిటరింగ్ అధికారి సుదర్శన్ మూర్తి, ఎంఈఓ నీలకంఠం, జిల్లాస్థాయి వివిధ ఉపాధ్యాయ అధ్యక్ష, ప్రధాన కోశాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సమిష్టి కృషితోనే ప్రభుత్వాసుపత్రికి జాతీయ అవార్డు

## పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి



**పటాన్చెరు నవంబర్ 29(జనంసాక్షి)**
ఆసియాలోని అతిపెద్ద పారిశ్రామిక వాడగ పేరుందిన పటాన్చెరు నియోజకవర్గ కేంద్రం లోని టంగుటూరి అంజయ్య ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి కి ఉత్తమ సేవలు విభాగంలో జాతీయ స్థాయిలో ఏడవ అవార్డు రావడం సమిష్టి కృషి మూలంగానే సాధ్యమైందని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వ ఆరోగ్యశాఖ సెంట్రల్ క్వాలిటీ సూపర్వైజర్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన నేషనల్ క్వాలిటీ అష్యూరెన్స్ స్టాండర్డ్స్ సమీక్షలో మొదటి ప్రయత్నంలోనే జాతీయ స్థాయిలో 7వ స్థానం సాధించిన సందర్భంగా శుక్రవారం ఆస్పత్రి ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో అవార్డు రావడానికి కృషి చేసిన వైద్యులు, సిబ్బందిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 20 సంవత్సరాల క్రితం అప్పటి ముఖ్యమంత్రి దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి నేతృత్వంలో ఏరియా ఆసుపత్రికి జీవోని మంజూరు చేయడం జరిగిందని గుర్తుచేశారు. 2012లో ఆసుపత్రి ప్రారంభించిన నాటి నుండి నేటి వరకు నాణ్యమైన సేవలు అందిస్తూ ప్రజలందరి మనల్ని పొందుతోందని తెలిపారు. గత దశాబ్ది కాలంలో ఆసుపత్రికి అవసరమైన ఆక్సిజన్ ప్లాంట్లు, ఆపరేషన్ థియేటర్లు , జనరేటర్లను ఏర్పాటు చేయడంతో పాటు సిఎస్ఆర్ నిధులతో వివిధ సౌకర్యాలు కల్పించడం జరిగిందని తెలిపారు. మొదటి ప్రయత్నంలోనే జాతీయస్థాయిలో ఏడవ స్థానం దక్కడం నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరికి గర్వకారణమనీ అన్నారు. భవిష్యత్తులోనూ మరిన్ని అవార్డులు సాధించాలని అభిలాషించారు. ఆసుపత్రి అభివృద్ధికి సంపూర్ణ సహకార అందిస్తున్నామని తెలిపారు.

**వేగంగా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి పనులు**

350 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో పటాన్చెరులో చేపడుతున్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. అతి త్వరలో ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నామని తెలిపారు. కార్పొరేట్ స్థాయిలో వైద్య సేవ అందిస్తున్న పటాన్చెరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ప్రజలందరూ సద్వినియం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో తెల్లాపూర్ మున్సిపల్ చైర్ పర్సన్ లలిత సోమిరెడ్డి, వైస్ చైర్మన్ రాములు గౌడ్, రామచంద్రాపురం కార్పోరేటర్ పుష్ప నగేష్, జిల్లా వైద్యాధికారి గాయత్రీ, డిసిహెచ్ఎస్ అధికారి సంగారెడ్డి, కుమార్ గౌడ్, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, మాజీ కార్పొరేటర్ శంకర్ యాదవ్, ఎంపీడీవో యాదగిరి, ఎమ్మార్వో రంగారావు,బల్దియా డిప్యూటీ కమిషనర్ సురేష్, ఆస్పత్రి సూపరిండెంట్ శ్రీనివాసరెడ్డి, ఆర్ఎంవో ప్రవీణ, ఆస్పత్రి మాజీ సూపరింటెండెంట్ వసుందర, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నరసింహ రెడ్డి, అఫ్జల్, వైద్యులు సిబ్బంది పాల్గొన్నారు.

# గురుకులాలను ప్రతి వారం తనిఖీలు చేయాలి



**కలెక్టర్ వల్లూరి క్రాంతి**

**సంగారెడ్డి ప్రతినిధి, నవంబర్ 29(జనం సాక్షి)**
ప్రత్యేక అధికారులు ప్రతివారం వసతి గృహాలు ,సంక్షేమ గురుకుల పాఠశాలలు, కేజీబీవీ లు తనిఖీలు చేయాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్లో ఆయా శాఖల అధికారులు ,గురుకులాల, కేజీబీబీల ప్రత్యేక అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. జిల్లాలోని అన్ని మండలాల ప్రత్యేక అధికారులు ఆయా మండలాల పరిధి సంక్షేమ వసతి గృహాలు సంక్షేమ గురుకుల పాఠశాలలను కేజీబీవీపీలను మోడల్ పాఠశాలలను ప్రతి వారం తనిఖీలు నిర్వహించాలన్నారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల్లో ,కళాశాలలో ,విద్యార్థులతో కలిసి భోజనం చేయాలన్నారు. వసతి గృహాలు సంక్షేమ గురుకుల పాఠశాలల ఆవరణలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. అధికారులు తనిఖీ సమయంలో ఆయా సంస్థల్లోని వంట గదులు, స్టోర్ రూమ్లను డైనింగ్ హాల్లను క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. తరగతి గదులు విద్యార్థుల గదులను కిటికీలు డోర్లు అవసరమైన మరమ్మతులకు ప్రతిపాదన సిద్ధం చేయాలన్నారు. అవసరమైన అద్దె భవనం యజమానులతో మాట్లాడి వెంటనే చేపట్టేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. వసతి గృహాలకు అవసరమైన కాంపౌండ్ వాల్, సోలార్ ఎలక్ట్రిక్ ఫెన్సింగ్కు సంబంధించిన నివేదికలు అందించాలన్నారు వసతి గృహాలకు విద్యార్థులకు సరిపడా మంచినీటి కనెక్షన్లు ఇప్పించాలని మిషన్ భగీరథ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. తాగునీరు అందించే విషయంలో అలసత్వం వహించద్దు అన్నారు. మిషన్ భగీరథ, ఆర్డబ్ల్యూఎస్ అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రభుత్వ వసతి గృహాలు సంక్షేమ గురుకుల పాఠశాలలో కస్తూర్బా పాఠశాలల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. అధికారులు వసతి గృహాలలో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందుతుందా లేదా తెలుసుకోవాలన్నారు. వసతి గృహాల సందర్శన సమయంలో స్టోర్ రూమ్లను పరిశీలించి నాసిరకం వస్తువులను వెంటనే వెనక్కి పంపేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్ ,మాధురి, జడ్పీసీఈఓ జానకి రెడ్డి, జిల్లాలోని వివిధ మండలాల ప్రత్యేక అధికారులు బీసీ ఎస్సీ ఎస్టీ సంక్షేమ వసతి గృహాల, గురుకుల పాఠశాలల ప్రత్యేక అధికారులు, ఆర్సిఓలు పాల్గొన్నారు.

# సిఎం పదవి కాంగ్రెస్ బిక్ష కాదు..కేసిఆర్ పెట్టిన బిక్ష




- **రేవంత్ రెడ్డి మసలుకుని మాట్లాడాలి**
- **బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి**

**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):**
కేసీఆర్ ప్రాణాలకు తెగించి తెలంగాణ సాధించడం వల్లే రేవంత్ రెడ్డి సిఎం అయ్యారని ఆ పదవి కాంగ్రెస్ పెట్టిన బిక్ష కాదని కేసీఆర్ పెట్టిన బిక్ష అని నారాయణపేట జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం నారాయణపేట జిల్లా కేంద్రం సింగారం చౌరస్తా బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో జరిగిన దీక్షా దివస్ కార్యక్రమం విజయవంతంగా జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలో సత్యనారా యణ చౌరస్తా నుండి జిల్లా పార్టీ కార్యాలయం వరకు బైక్ ర్యాలీతో ప్రారంభించిన జిల్లా ఇంచార్జ్ శ్రీ.కోటి రెడ్డి , మాజీ శాసనసభ్యులు, జిల్లా అధ్యక్షులు యస్.రాజేందర్ రెడ్డి, మక్తల్ మాజీ శాసనసభ్యులు చిట్టెం రామ్ మోహన్ రెడ్డి జిల్లా ప్రజా ప్రతినిధులు, ఉద్యమ కారులు, పాల్గొన్నారు. ఈ సందర్బంగా మాజీ శాసనసభ్యులు, జిల్లా పార్టీ అధ్యక్షులు మాట్లాడుతూ నవంబర్ 29, 2009 ఇది యావత్తు తెలంగాణ ప్రజలకు ఎంతో సుపరిచిత మైన రోజు.కేసిఆరో చచ్చుడో తెలంగాణ వచ్చుడో " అని గర్జించి కేసిఆర్ ఆమరణ నిరాహర దీక్ష చేపట్టిన చారిత్రాత్మకమైన రోజు 14 ఏళ్ల సుదీర్ఘమైన మలిదశ ఉద్యమం సాకారమైన రోజు చావును సైతం లెక్క చేయకుండా కేసిఆర్ ఆమరణ నిరాహార రక్ష చేపట్టడడం ఫలితంగా, ఎంతో మంది విద్యార్థుల బలిదానాలు, కుల, మతాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలు, మహిళలు, విద్యార్థులు, ఉద్యోగులు, నిరుద్యోగులు, రిటైర్డు ఉద్యోగులు వంట వార్పు, రైల్ రోకో, మిలియన్ మార్చ్, సకల జనుల సమ్మె వంటి ఉద్యమాలు చేయడం కారణంగా చేసేది ఏమీలేక అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం తప్పని సరి పరిస్థితుల్లో దిగివచ్చి 'తెలంగాణ రాష్ట్ర ' ఏర్పాటు ప్రకటన చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## రైతు పండుగ సంబరాలను
# విజయవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్**

**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):**
రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రైతు పండుగ సంబరాలలో జిల్లా రైతులు భాగస్వాములై విజయవంతం చేయాలని నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్లోని వీసీ హాల్లో రైతు పండుగ సీఎం సభ కు జిల్లా రైతులను తీసుకు వెళ్లేందుకు చేయాల్సిన ఏర్పాట్లపై జిల్లా అధికారులు, తహసిల్దారులు, ఎంపీడీవోలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఈ నెల 30న (శనివారం) మహబూబ్ నగర్ లో జరిగే రైతు పండుగ సంబరాలకు ముఖ్య అతిథిగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి వస్తున్నారని, ఆ సంబరాల సభకు నారాయణపేట జిల్లాకు చెందిన రైతులు, మహిళా సంఘాల సభ్యులను తీసుకువెళ్లేందుకు 95 బస్సులలో ఏర్పాటు చేయడం జరిగిందని, మండలాల వారీగా రైతులు, మహిళా సంఘాల సభ్యులను బస్సులలో తీసుకువెళ్లి, తిరిగి క్షేమంగా వారిని గమ్యస్థానాలకు చేర్చాలని ఆమె అధికారులకు సూచించారు. అయితే సీఎం సభ షెడ్యూల్ ప్రకారం జిల్లాలోని అన్ని మండలాల నుంచి రైతులు, మహిళా సంఘాల సభ్యులు మహబూబ్ నగర్ సభాస్థలికి మధ్యాహ్నం 2:30 గంటల వరకు చేరుకునే విధంగా ప్రణాళికను రూపొందించి వారికి మధ్యాహ్న భోజన వసతిని కల్పించాలని ఆమె తెలిపారు. ప్రతి బస్సుకు ఒక లైజన్ అధికారితో పాటు ఒక పోలీసు కానిస్టేబుల్ ఉంటారని, సమన్వయంతో రైతులను సభకు తరలించి క్షేమంగా తిరిగి తీసుకురావచ్చే బాధ్యత వారిదేనన్నారు. సభకు వెళ్ళే బస్సు కు ఫ్లెక్సీ తో పాటు రైతులందరికీ గుర్తింపు కార్డులను ఇవ్వాలని ఆమె చెప్పారు. ఈ సమీక్షలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ బెన్ షాలం, డిఆర్డిఓ మొగులప్ప, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జాన్ సుధాకర్, తహసిల్దార్లు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి పర్యటనకు పకడ్బందీగా భద్రత ఏర్పాట్లు

**మల్టీ జోన్-2 ఐజి సత్యనారాయణ**



**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**
మహబూబ్నగర్ జిల్లాలో రైతు దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి నేడు (30వ తేదీ శనివారం) పర్యటించనున్నారు. ఈ సందర్భంలో ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి భద్రతా ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించేందుకు మల్టీ జోన్-2 ఐజి సత్యనారాయణ, జిల్లా ఎస్పీ డి. జానకి తో కలిసి సభ ప్రాంగణాన్ని, హెలిప్యాడ్, పార్కింగ్ స్థలాలను పరిశీలించారు. వాసవి కన్వెన్షన్ హాల్ నందు పోలీసు అధికారులకు, సిబ్బందికి ప్రత్యేక బ్రీఫింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మల్టిజోన్-2 ఐజి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రతి పోలీసు అధికారి, సిబ్బంది తమ విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలన్నారు. ముఖ్యమంత్రి పర్యటన ప్రశాంతంగా జరిగేలా అందరూ కృషి చేయాలని సూచించారు. విభాగాల వారీగా బాధ్యతలు అప్పగించి, స్పష్టమైన మార్గదర్శకాలు అందించారు. భద్రతా ఏర్పాట్లకు సంబంధించి పలు సూచనలు చేసారు. పర్యటన ప్రాంతం చుట్టూ కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.

# అదుపు తప్పింది..డివైడర్ ఎక్కింది

- **డివైడర్ పైకి ఎక్కిన బస్సు**
- **ప్రమాదంలో 20మందికి గాయాలు**
- **చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలింపు**



**సంగారెడ్డిప్రతినిధి, నవంబర్ 29(జనం సాక్షి):**
161 జాతీయ రహదారిపై పెను ప్రమాదం తప్పింది. ఓ బస్సు అదుపు తప్పి డివైడర్ను ఢీకొట్టడంతో వేగానికి డివైడర్ ఎక్కి కొంత దూరం అలానే ప్రయాణం చేసింది. ఈ ఘటన సాన్పల్లి వద్ద చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే...నారాయణఖేడ్ నుంచి జోగిపేట వైపు వస్తున్న ఆర్టీసీ బస్సు కన్ సాన్ పల్లి వద్దకు రాగానే అదుపు తప్పి జాతీయ రహదారిపై ఉన్న డివైడర్ ను స్పీడ్ గా ఢీకొట్టి డివైడర్ పైకి ఎక్కి. కొంత దూరం డివైడర్ పైనుంచి బస్సు అలాగే దూసుకెళ్ళి ఆగింది. బస్సులో సుమారుగా 50 మందికి పైగా ఉండగా, వీరిలో 20 మంది వరకు గాయాలు అయ్యాయి. మిగతా వారు సురక్షితంగా బయటపడ్డారు. గాయపడిన వారిని జోగిపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న జోగిపేట ఎస్ 2 పాండు సంఘటన స్థలానికి వెళ్లి ప్రమాదం జరిగిన తీరును పరిశీలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారి పరిస్థితి ని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అంబదాస్, అనిల్, సుజాత మంజుల ముకుందరావు, లావణ్య, హనుమంతు, శ్యామల, తనుశ్రీ, అంజమ్మ లకు గాయాలు అయినట్లు తెలిపారు. డ్రైవర్ అజాగ్రత్తగా, అతివేగంగా నడపడం వల్లనే ఈ ప్రమాదం జరిగిందని ప్రయాణికులు చెబుతున్నారు.

# రైతు పండుగ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి





## రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణ

**రంగారెడ్డి జిల్లా ప్రతినిథి నవంబర్ 29 (జనంసాక్షి):** రైతు పండుగ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి అని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అన్నారు.శనివారం మహబూబ్ నగర్ జిల్లా నందు నిర్వహిస్తున్న రైతు పండుగ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి, అదనపు కలెక్టర్ తో కలిసి జిల్లా అధికారులతో పలు అంశములపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ శనివారం మహబూబ్ నగర్ జిల్లా నందు నిర్వహిస్తున్న రైతు పండుగ కార్యక్రమానికి జిల్లాలోని షాద్ నగర్, కల్వకుర్తి నుండి రైతులు, మహిళా రైతులను తీసుకెళ్లుటకు ఏర్పాట్లు చేయాలని సూచించారు. రైతులకు 95 బస్సులు, మహిళా రైతులకు 45 బస్సులు ఏర్పాటు చేయాలని, ప్రతి బస్సుకు ఒక లైజన్ అధికారి, ఒక కానిస్టేబుల్ ను నియమించాలని తెలిపారు. బస్సులు సమయానికి బయలుదేరే విధంగా ప్రణాళిక రూపొందించుకొవాలని సూచించారు. ప్రతి బస్సులో త్రాగునీరు అందుబాటులో ఉంచాలని, రైతులకు భోజన వసతి, వారికి కావలసిన సదుపాయాలు చేపట్టాలని, ఎక్కడ ఎలాంటి పొరపాట్లు జరగకుండ సంబంధిత అధికారులు సమిష్టిగా పని చేయాలని, ప్రత్యేక శ్రద్ద వహించి బాధ్యతతో పని చేయాలని తెలిపారు.అనంతరం డిసెంబర్ 1వ తేదీ నుండి 9వ తేదీ వరకు తొమ్మిది రోజుల పాటు నిర్వహించే ప్రజాపాలన – ప్రజా విజయోత్సవాల్లో భాగంగా ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు సంబంధించి జిల్లాలో చేపట్టవలసిన కార్యక్రమాలపై సమావేశం నిర్వహించారు. డిసెంబర్ 1వ తేదీన ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ రెండో దశకు శంకుస్థాపన చేస్తారని, అందులో భాగంగా విద్యార్థులు వ్యాసరచన పోటీలలో పాల్గొనే విధంగా చూడాలని సంబంధిత అధికారులకు తెలిపారు.

డిసెంబర్ 1వ తేదీ నుండి 8వ తేది వరకు సిఎం కప్ క్రీడా కార్యక్రమాలు జరుగుతాయని అందుకు సంబంధించిన ఏర్పాట్లు చూడాలని సంబంధిత అధికారులకు సూచించారు. నర్సింగ్ కళాశాలలు మరియు పారామెడికల్ సంస్థల ప్రారంభోత్సవం, అంబులెన్స్‌లు, ట్రాన్స్‌జెండర్ క్లినిక్‌ల ప్రారంభం, ట్రాన్స్‌జెండర్ వ్యక్తులను ట్రాఫిక్ వాలంటీర్లుగా చేర్చే పైలట్ ప్రాజెక్ట్‌ను చేపట్టడం జరుగుతుందని, జిల్లాలో నర్సింగ్ కళాశాల ప్రారంభోత్సవానికి కావాల్సిన ఏర్పాట్లు చేయాలని సంబంధిత ఆర్డీఓ, వైద్య అధికారికి ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్, డిఆర్ఓ సంగీత, జిల్లా ప్రజా పరిషత్ సీఈఓ కృష్ణ రెడ్డి, జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్స్,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమ చరిత్రపై చెరిగిపోని సంతకం కేసీఆర్





- స్వరాష్ట్ర కల సాకారానికి పునాది వేసిన రోజు
- ఉద్యమ క్షణాలతో తెలంగాణ ఉజ్వల భవిష్యత్తుకై పునరంకితమవుదాం
- మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ కార్యాలయంలో ఘనంగా దీక్ష దివస్

**బోడుప్పల్, జనంసాక్షి:** భారత రాష్ట్ర సమితి పిలువు మేరకు మేడ్చల్ జిల్లా దుండిగల్ లోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఇంచార్జ్ స్వామి గౌడ్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు శంబిపూర్ రాజు అధ్యక్షతన దీక్షా దివాస్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.తెలంగాణ వచ్చుడో.. కేసీఆర్ సచ్చుడో అని నినాదమిచ్చి రాష్ట్ర సాధన కోసం మృత్యువును సైతం ముద్దాడేందుకు కేసీఆర్ తెగించినందునే ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిందని, పదేండ్లపాటు ఆయన పాలనలో రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి సాధించి ఆదర్శంగా తీర్చిదిద్దారని పలువురు కొనియాడారు. తెలంగాణ ప్రజలే శ్వాసగా, తెలంగాణ ప్రజల ప్రయోజనాలే పరమావధిగా ఉద్యమం సాగించి..స్వరాష్ట్ర స్వప్నాన్ని సాకారం చేసిన సందర్భంగా ఉద్యమ క్షణాలను నెమరేసుకొని మరోమారు తెలంగాణ ఉజ్వల భవిష్యత్తుకై పునరంకితమవు దామని పిలుపిచ్చారు. అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే కాంగ్రెస్ నాయకులు రాష్ట్రాన్ని నాశనం చేస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలయ్యే వరకు పోరాటం చేయాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు చామకుర మల్లారెడ్డి,కేపీ వివేకానంద్, మాధవరం కృష్ణారావు,బండారి లక్ష్మారెడ్డి,మర్రి రాజశేఖర్ రెడ్డి, మల్కాజిగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి, పీర్జాదిగూడ మాజీ మేయర్ జక్కవెంకట్ రెడ్డి, బోడుప్పల్ బీఆర్ఎస్ అధ్యక్షులు మంద సంజీవ రెడ్డి,నందికంటి శ్రీధర్,జహంగీర్ పాషా, సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి,కార్పొరేటర్ కొల్తూరిమహేష్, నాయకులు లేతకుల రఘుపతి రెడ్డి, పీర్జాదిగూడ ప్రధానకార్యదర్శి రఘువర్ధన్ రెడ్డి,మనోరంజన్ రెడ్డి,జావీద్ ఖాన్, నిర్మల,ప్రభు,సీనియర్ నాయకులు, ఉద్యమకారులు, మహిళ నాయకురాలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### తెలంగాణ ప్రజల ఆదరాభిమానాన్ని
# నేను ఎన్నటికీ మరువలేను

- భావిభారత పౌరులను తయారుచేసి గురుకుల పాఠశాలలను అద్భుతంగా తీర్చిదిద్దారు
- శభాష్ సిద్ది రెడ్డి. కస్తూర్బా గాంధీ గురుకుల పాఠశాలో సందడి చేసిన సినీ ఆర్టిస్ట్ సోనుసూద్



**శంషాబాద్, నవంబర్ 29 (జనంసాక్షి) :** ప్రముఖ సంఘ సేవకుడు, సామాజికవేత కందికట్ల సిద్ధి రెడ్డి తన సొంత నిధులతో శంషాబాద్ మండలం పాలమాకుల గ్రామ పరిధిలోని కస్తూర్బా గాంధీ గురుకుల ప్రభుత్వ బాలికల పాఠశాలను దాత సిద్ది రెడ్డి బాలీవుడ్ నటుడు సోనూసూద్ ఉపాధ్యాయులు విద్యార్థుల తొ కలిసి శుక్రవారం ప్రారంభించారు. బాలీవుడ్ నటుడు సోనూసూద్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఆదరభిమానాన్ని నేను ఎన్నటికీ మరువలేను. నేను పంజాబ్ రాష్ట్రానికి చెందిన వ్యక్తినైనా తెలంగాణ ప్రజలు తన సొంత కుటుంబ సభ్యుల చూస్తున్నారు. నేటి విద్యార్థులే రేపటి పౌరులుగా తీర్చిదిద్దే గురుకుల పాఠశాలలను సామాజికవేత్త కందికట్ల సిద్ది రెడ్డి తన సొంత నిధులతో గురుకుల పాఠశాలలను పునర్ నిర్మించడం సంతోషించదగ్గ విషయం అన్నారు. విద్యార్థులకు కావలసిన మౌలిక వసతులను సిద్ది రెడ్డి ఏర్పాటు చేసి ప్రవేటు దీటుగా పాలమాకుల కస్తూర్బా గాంధీ గురుకుల బాలికల పాఠశాలలో వసతులు ఏర్పాటు చేశారన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేయాలన్నారు. సిద్ది రెడ్డికి అండగా తను ఉంటానని తెలిపారు. విద్యార్థులు బాలీవుడ్ నటుడు సోనూసూద్ తో కలిసి సెల్ఫీలు దిగారు. విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు. కార్యక్రమంలో చిత్రపముకు ప్రముఖులు ఇంద్రసేన, ప్రశాంత్ రెడ్డి, రాఘవేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



### వటానియా సొల్యూషన్స్ ఇండియన్
# బ్రాంచ్‌ను ప్రారంభించిన మంత్రి శ్రీధర్ బాబు

**రంగారెడ్డి జిల్లా ప్రతినిథి నవంబర్ 29 (జనంసాక్షి):** దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో తమ ప్రభుత్వం తీసుకువచ్చిన సులభతర వాణిజ్య విధానాలతో పరిశ్రమల స్థాపనకు అనుకూల వాతావరణం ఏర్పడిందని ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు.శుక్రవారం వాసవి స్కైసిటీ రంగారెడ్డి జిల్లా గచ్చిబౌలిలోనీ వటానియా సొల్యూషన్స్ ఇండియన్ బ్రాంచ్ ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథిగా హాజరై నూతన కార్యాలయాన్ని మంత్రి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అన్ని రకాల పెట్టుబడులకు హైదరాబాద్ అనుకూలం అని మంత్రి అన్నారు. తెలంగాణలో నెలకొల్పుతున్నారని పెట్టుబడిదారులకు ప్రభుత్వం తగిన తోడ్పాటును అందిస్తున్నదన్నారు. మల్టీనేషనల్ కంపెనీలే కాకుండా ఎంఎస్ఎమ్ ఈలకు ప్రోత్సాహం అందిస్తున్నామని వివరించారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి,చేవెళ్ల ఎమ్మెల్యే కలే యాదయ్య , రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ , జిహెచ్ఎంసి మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

### రైతన్న వరి ధాన్యం సీడ్స్ కంపెనీపై
# వ్యవసాయ శాఖ మంత్రికి ఫిర్యాదు

- కల్తీ విత్తనాల వలన తలకొండపల్లి రైతులకు తీవ్రమైన నష్టం
- షాద్ నగర్ రైతన్న సీడ్స్‌పై చర్యలు తీసుకోవాలని వినతి
- రైతు నాయకులు రాంపూర్ చిన్న హరి మోహన్ రెడ్డి



**తలకొండపల్లి నవంబర్ 29(జనంసాక్షి):** మహబూబ్‌నగర్,లో శుక్రవారం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రైతు పండగ(రైతుల మేళ)కార్యక్రమంలో తలకొండపల్లి మండల రైతులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా తలకొండపల్లి మండల పరిధిలోని రాంపూర్ గ్రామ రైతులు వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు,ను మర్యాద పూర్వకంగా కలిసి కల్తి విత్తనాలు అమ్మే రైతన్న సీడ్స్ యాజమాన్యంపై రైతు నాయకులు రాంపూర్ చిన్న హరిమోహన్ రెడ్డి పిర్యాదు చేశారు.తలకొండపల్లి మండలంలో పలు గ్రామాలలో రైతన్న వరి ధాన్యం సీడ్స్ కల్తీ విత్తనాలతో పంట దిగుబడి రాక రైతులు తీవ్రంగా నష్టపోయారని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు.రాంపూర్ గ్రామంలోనే 50 మందికి పైగా రైతులు రైతన్న సీడ్స్ వలన చాలా నష్టపోయారని తెలిపారు.రైతన్న సీడ్స్ యజమాన్యంపై తగు చర్యలు తీసుకొని నష్టపోయిన రైతులకు నష్టపరిహారాన్ని కంపెనీ ద్వారా ఇప్పించి తగు న్యాయం చేయాలని మంత్రి,ని కోరారు.రైతన్న సీడ్స్ కంపెనీని రద్దు చేసి రైతులకు తగు న్యాయం చేయాలని కోరారు.ఇట్టి విషయాన్ని సావధానంగా విన్న మంత్రి రైతన్న సీడ్స్ కంపెనీని తగు విచారణ నిమిత్తం అధికారులకు ఆదేశాలు జారీ చేసి పరిశీలిస్తామని తెలిపారు.నష్టపోయిన రైతులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రైతులు మధు,కృష్ణ రెడ్డి, ఆశోక్ రెడ్డి, తిరుపతి రెడ్డి, యాదగిరి రెడ్డి,తిరుపతి రెడ్డి,శ్యామ్ రెడ్డి తదితరులు ఉన్నారు.


### దుద్యాల్‌ను మండల పరిషత్‌గా మారుస్తు
# ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం



**బొంరాస్ పేట, నవంబర్ 29 (జనంసాక్షి):** దుద్యాల గ్రామాన్ని గత రెండేళ్ల క్రితం బిఆర్ఎస్ ప్రభుత్వం నూతన మండలంగా 21 గ్రామాలతో ఏర్పాటు చేసింది. రెవిన్యూ మండలం గా ఉన్న దుద్యాలను మండల ప్రజాపరిషత్తుగా మారుస్తూ పంచాయతీరాజ్ శాఖ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. మండల పరిషత్తుగా ఏర్పాటు కావడంతో మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ప్రస్తుతం దుద్యాల మండలంలో పోలేపల్లి, హకీంపేట్, లగచర్ల, దుద్యాల, రోటిబండ తండా, ఈర్లపల్లి, సాగారం తండా, సత్తార్ కుంట తండా, ఎక్కచెరువు తండా, చెట్టుపల్లి తాండా,సంత్రకుంట తండా, హంసన్పల్లి,నాజ్ ఖాన్ పల్లి, అల్లిఖాన్ పల్లి, ఆలేడ్, కుదురుమల్ల,సంగాయిపల్లి, హస్నాబాద్, గౌరారం,చిల్ముల్ మైలారం, సోమ్లా నాయక్ తండా గ్రామపంచాయతీలు ఉన్నాయి. రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో నిర్వహించే ప్రత్యేక జడ్పిటిసి, ఎంపీపీ సభ్యులు పోటీ చేస్తారు.బొంరాస్ పేట మండలంలో ఉన్న ఉమ్మడి మండల ప్రజా పరిషత్ కార్యాలయం రానున్న రోజుల్లో దుద్యాల మండల కేంద్రంలో ఏర్పాటు కానుంది. ప్రస్తుతం తహసిల్దార్, ఎంఈఓ కార్యాలయాలు కొనసాగుతున్నాయి.

# ఒక్కో తాహసీల్దార్ ఒక్కో తీరు..

- గత తాహసీల్దార్ పట్టా భూమి అని రిజిస్ట్రేషన్ చేస్తే
- ప్రస్తుత తాహశిల్దార్ ప్రభుత్వ భూమి అంటూ హేండర్స్ మెంట్ ఇచ్చారు
- తమకు న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో రైతుల ఫిర్యాదు



(02)

తెలంగాణ ప్రభుత్వము

జిల్లా :రంగా రెడ్డి — డివిజన్: షాద్ నగర్

మండలం :జిల్లేడ్ చౌదర్గూడెం — గ్రామం: మల్కపహాడ్

వ్యవసాయ భూమి వివరములు — తేది: 16-08-2

| క్ర.సం. | సర్వే నెం. / సబ్ డివిజన్ నెం. | విస్తీర్ణము ఎ.గు. | భూమి పొందిన పద్ధతి | రిమార్కులు | తహశీల్దార్ సం |
|---|---|---|---|---|---|
| 1. | 54/4/లు3 /2 | 0.2000 | కొనుగోలు | పట్టా | |
| పూర్తి విస్తీర్ణం | | 0.2000 | | | |




**షాద్ నగర్ (జనంసాక్షి) :**

*గతంలో పనిచేసిన తాహశిల్దార్ పట్టా భూమి అంటూ భూమిని రిజిస్ట్రేషన్ చేశారు తర్వాత ఆ రైతులకు పట్టా పాస్ పుస్తకాలు కూడా వచ్చాయి ధరణిలో రైతుల పేర్లు కూడా నమోదయ్యాయి కాలక్రమేనా ఆ తహశిల్దార్ బదిలీ అయ్యారు ఆ తరువాత వచ్చిన ప్రస్తుత తాహాశిల్దార్ మాత్రం ఇది కచ్చితంగా ప్రభుత్వ భూమి అని ఆ భూమిని మరొకరికి క్రయవిక్రయాలు జరపడం నిలిపివేశారు రైతులకు అవసరం ఉండి భూమిని అమ్మ లని నిర్ణయించుకొని స్లాట్ బుక్ చేసుకుంటే స్లాట్ బుక్ అయ్యింది కానీ తాహాశిల్దార్ మాత్రం రిజిస్ట్రేషన్ చేయడం లేదని ఇది పట్టా భూమి అని రైతులు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేసిన ఫలితం శూన్యంగా మారిందని రైతులు అవేదన వ్యక్తం చేస్తున్నారు.*

రంగారెడ్డి జిల్లా జిల్లేడ్ చౌదర్‌గూడ మల్కాపహాడ్ గ్రామ శివారులోని సర్వే నంబర్ 54/ 4లో రెవెన్యూ రికార్డు ప్రకారం గతంలో తహశిల్దార్ గా విధులునిర్వహించిన తాహసీల్దార్ 2023 ఆగస్టు 21వ తేదీన పాండునాయక్ అనే రైతు నుండి బెజ్జు రాఘవేందర్ అనే రైతుకు 20 గుంటల భూమిని రిజిస్ట్రేషన్ చేశారు ఇదే భూమిని ప్రస్తుతం తన అవసర రీత్యా బెజ్జు రాఘవేందర్ అనే రైతు మరొక్కరికి అమ్మివెయ్యాలని స్లాట్ బుక్ చేస్తే స్లాట్ బుక్ అయ్యింది కానీ రిజిస్ట్రేషన్ నిలిపివేశారు రెవెన్యూ అధికారులు ఇంతటితోనే ఆగకుండా ప్రభుత్వ భూమిగా చెబుతూ బెజ్జు రాఘవేందర్ అనే రైతుకు ప్రభుత్వ భూమిగా ఎండార్స్ మెంట్ ఇచ్చారు దీంతో రైతు బెజ్జు రాఘవేందర్ రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పిర్యాదు చేశారు తను పట్ట భూమినే కొనుగోలు చేశానని ఎక్కడ కూడా ప్రభుత్వ భూమి జోలికి వెళ్లలేదని కానీ రెవెన్యూ అధికారులు మాత్రం చాలా కాలంగా తనను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని తనను ఆర్థికంగా నష్టపరిచే విధంగా ప్రయత్నిస్తున్నారని వీరిపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కార్యాలయం లో ఫిర్యాదు చేశారు తను కొనుగోలు చేసింది ప్రభుత్వ భూమే అయితే గత తాహాశిల్దార్ ఎలా రిజిస్ట్రేషన్ చేశారనీ తనకు ఎలా పట్ట భూమి క్రింద నూతన పట్టపాస్ పుస్తకం వచ్చుందని అర్థంకాక రైతులు తలలు పట్టుకుంటు న్నారు దీనిపై జిల్లా కలెక్టర్ స్పందించి వెంటనే న్యాయం చేయాలని కోరుతున్నారు రైతులు.



**అప్పుడు పట్టా భూమి ఇప్పుడు ప్రభుత్వ భూమిగా మారిందా..**
**రైతు బెజ్జు రాఘవేందర్**

నేను ఎక్కడ కూడా ప్రభుత్వ భూమి జోలికి వెళ్లలేదు నేను కొనుగోలు చేసింది పట్టా భూమినే గత తాహశిల్దార్ విధులు నిర్వహిస్తున్న క్రమంలో 2023 ఆగస్టు 21వ తేదీన పాండునాయక్ అనే రైతు నుండి బెజ్జు రాఘవేందర్ అనే నేను సర్వేనెంబర్ 54/4లో 29 గుంటల పట్టా భూమిని కొనుగోలు చేశాను రిజిస్ట్రేషన్ కూడా చేసుకున్నాను కానీ ప్రస్తుత నాకు అవసరం ఉండి మరొకరికి అమ్మి వెయ్యాలంటే పట్టా భూమిని కాస్త ప్రభుత్వ భూమిగా నాకు హేండార్స్ మెంట్ ఇచ్చి నన్ను తప్పుతోవ పట్టిస్తున్నారు అధికారులు ప్రభుత్వ భూమీనా పట్టా భూమినా అనేది రెవెన్యూ రికార్డులలో స్పష్టంగా ఉంటుంది కానీ అవి ఏవి సరి చూసుకోకుండా నేను పట్టాభూమి ను అమ్మివేయాలనుకుంటే దాన్ని రిజిస్ట్రేషన్ నిలిపివేశారు దీంతో నాకు న్యాయం చేయాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేశాను కానీ ఇప్పటికీ నా సమస్యను పరిష్కరించడం లేదు..

# ప్రతి కార్మికుడు లేబర్ కార్డు పొందాలి




**హయత్‌నగర్, నవంబర్ 29 (జనం సాక్షి):** లేబర్ అడ్డాలో ఏఐటీయూసీ హయత్‌నగర్ మండల సమితి ఆధ్వర్యంలో కార్మికులం దరు లేబర్ కార్డులను ఎలా పొందాలి? అవగాహన, కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఏఐటియుసి రంగారెడ్డి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సామిడి శేఖర్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు రామావత్ సక్రు నాయక్ లు హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హయత్ నగర్ మండల పరిధిలో ఉన్న కార్మిక సోదర, సోదరీమణు లందరూ కూడా లేబర్ కార్డును పొందాలి. సంక్షేమ బోర్డు లో ఉన్న సంక్షేమాలు ప్రతి కార్మికుడు వినియోగించుకోవాలి. 60 సంవత్సరాలు దాటిన ప్రతి కార్మికుడు కార్మికురాలికి 6,000 వేల రూపాయలు పెన్షన్ ఇవ్వాలి. కార్మిక సంక్షేమ బోర్డులో శిస్తు రూపేనా ఉన్నటువంటి నిధిని కార్మికుల సంక్షేమం కోసం ఉపయోగించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా సమితి సభ్యులు మందుల కృష్ణ, భవన నిర్మాణ కార్మిక సంఘం రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి చెంది వెంకట్, బిఓసి రంగారెడ్డి జిల్లా సమితి సభ్యులు సల్వాద్రి రమేష్, బి ఓ సి నాయకులు రామచంద్రు, మల్లేష్, చంటి, సురేష్, ఉపేందర్, మురళి, లింగమ్మ, ప్రమీల,తదితరులు పాల్గొన్నారు

# రైతును రాజు చేయడమే కాంగ్రెస్ ధ్యేయం

- నవంబర్ 30 ఛలో మహబూబ్ నగర్ రైతు పండుగ
- భూత్పుర్‌లో జరిగే రైతు పండగను జయప్రదం చేయాలని రైతులకు పిలుపు
- ఆమనగల్ మార్కెట్ కమిటీ చైర్మన్ యాటగీత నరసింహ్మ ముదిరాజ్



**తలకొండపల్లి(ఆమనగల్)నవంబర్ 29(జనంసాక్షి):** కాంగ్రెస్ ప్రభుత్వం ఎర్పాటు అయ్యి సంవత్సర కాలం గడిచిన శుభ సందర్భంగా ఒక్క ఏడాదిలోనే అన్నదాతల సంక్షేమానికి రూ.54,280 కోట్లు ఖర్చు చేసిన ప్రజా ప్రభుత్వంలో నిర్వహించే రైతు పండుగను జయప్రదం చేయాలని ఆమనగల్ మార్కెట్ కమిటీ చైర్మన్ యాట గీత నరసింహ్మ పిలుపునిచ్చారు.శనివారం మహబూబ్ నగర్ జిల్లాలోని భూత్పూరులో జరిగే రైతు పండుగకు కల్వకుర్తి నియోజకవర్గం నుండి రైతులు పెద్ద ఎత్తున స్వచ్ఛందంగా తరలిరావాలనీ రైతులకు పిలుపునిచ్చారు.ఈ బారీ బహిరంగ సభకు నల్లమల్ల ముద్దు బిడ్డ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి,కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి,రాష్ట్ర మంత్రి వర్గం సహచర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు హాజరవుతున్నారని తెలిపారు.ఈ సందర్భం గా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేని విధంగా రూ.2 లక్షల వరకు రుణమాఫీ.ఈనెల 30న మరో 4 నాలుగు లక్షల మందికి రుణమాఫీ,సంక్రాంతి నుంచి ఎకరాకు రూ.7,500 రైతు భరోసా సాయం అందజేస్తుందని అన్నారు.దేశంలోనే వరిసాగు విస్తీర్ణంలో అగ్రస్థానంలో నిలిచిన తెలంగాణ..కాబట్టి ప్రతి ఒక్క రైతన్నలు రైతు పండుగ సంబరాలలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గూడూరు శ్రీనివాస్ రెడ్డి,కడ్తల్ మండల అధ్యక్షులు బిచ్య నాయక్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ, డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు అజీమ్, వస్పుల శ్రీశైలం,ఎన్ఎస్ యుఐ మండల్ అధ్యక్షులు సబుద్దీన్, ఆమనగల్ పట్టణ అధ్యక్షుడు వస్పుల శ్రీకాంత్, చెన్నయ్య, శ్రీను, పవన్, తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

### తహసిల్దార్ బి.విజయ కుమార్

కొడంగల్, నవంబర్ 29(జనం సాక్షి) కొడంగల్ మండలం అంగడి రాయిచూర్ జడ్‌పిహెచ్ఎస్ ప్రాథమిక పాఠశాల యందు మధ్యాహ్న భోజనాన్ని తాహసిల్దార్ బి. విజయకుమార్ ఆకస్మిక తనిఖీ చేశారు. విద్యార్థులతో కలిసి భోజనం చేస్తూ విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా అని తెలుసుకున్నారు.వంటగదికి వెళ్లి నిల్వ ఉన్న బియ్యం బస్తాలను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనము అందించాలని వంట చేసే సిబ్బందికి సూచించారు.

# ప్రభుత్వ భూమి కబ్జాకు యత్నం

### తహసీల్దార్ వెంటనే చర్యలు తీసుకోవాలి



**కీసర, నవంబర్ 29(జనం సాక్షి):** కీసర మండల పరిధిలోని కీసర రెవెన్యూ సర్వే నంబర్ 315లో ఉన్న ప్రభుత్వ భూమిలో అక్రమా ర్కులు ప్రీకాస్ట్ వాల్ నిర్మాణం ద్వారా గుట్టు చప్పుడు కాకుండా కబ్జా చేసేందుకు యత్నిస్తున్నారు. స్థానికులు ఈ అక్రమ కబ్జా ప్రయత్నా న్ని అడ్డుకున్నప్పటికీ, కబ్జాదారులు తమకు జిల్లా స్థాయి నుంచి ప్రస్తుత ప్రభుత్వ అండదండలు ఉన్నాయని బెదిరిస్తున్నారని గ్రామ స్తులు ఆరోపించారు. గతంలోనూ ఇలాంటి కబ్జా యత్నాలు జరిగినప్పుడు రెవెన్యూ అధికారులు చొరవ చూపి చర్యలు తీసుకొని నిర్మాణాలను తొలగించిన విషయం తెలిసిందే. అయితే ఇప్పుడు మరోసారి ఈ భూమిని కబ్జా చేసేందుకు ప్రయత్నాలు జరుగుతుండటంతో గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత మండల తహసీల్దార్ వెంటనే రంగంలోకి దిగి, సర్వే నం. 315లో ఉన్న ప్రభుత్వ భూమిని కాపాడేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. తహసీల్దార్ కార్యాలయం ద్వారా దర్యాప్తు చేసి, కబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్థుల డిమాండ్. రెవెన్యూ శాఖ అధికారులు ఈ అంశాన్ని ప్రాధాన్యతతో పరిగణించి, భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని కీసర గ్రామస్తులు కోరుచున్నారు.

## నియోజక వర్గ సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తాను

### మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



**పాలక వీడు(జనంసాక్షి) :**
హుజూర్ నగర్ సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తానని,ఒకే ప్రాంతం నుంచి ఏడు సార్లు ఎమ్మెల్యేగా గెలిపించిన నియోజక వర్గం ప్రజలకు ఎల్ల వేళలా రుణపడి ఉంటానని రాష్ట్ర పౌర పారుదల &పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం పాలక వీడు మండలంలో అలింగాపురం గ్రామంలో 30 కోట్ల రూపాయలతో గ్రామీణ రహదారులకు ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కోదాడ ,హుజూర్ నగర్ నియోజక వర్గం అన్ని స్థానాలలో క్లీన్ చేయాలని,కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని,మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవర్, ఆర్డీవో శ్రీనివాసులు,మాజీ ఎంపీపీ గోపాల్ నాయక్,మండల పార్టీ అధ్యక్షుడు సుబ్బారావు,కాంగ్రెస్ జిల్లా నాయకులు మోతీలాల్ నాయక్,పలువురు అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం జర్నలిస్టుల కొరకు పలుమార్గాలు అన్వేషిస్తుంది

### జర్నలిస్టులకు ఏ సమస్య వచ్చిన పరిష్కరించేందుకు ముందుంటా

### శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి



**నలగొండ బ్యూరో,నవంబర్ 29,(జనంసాక్షి)**
జర్నలిస్టులకు ఏ సమస్య వచ్చినా పరిష్కారానికి తాను ఎప్పుడూ ముందుంటానని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి హామీ ఇచ్చారు. జిల్లా కేంద్రంలో ప్రెస్ క్లబ్ కు శాశ్వత భవనం ఏర్పాటుకు కృషి చేస్తానని తెలిపారు. ఇటీవల బాధ్యతలు స్వీకరించిన జిల్లా ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గ సభ్యులు శనివారం మర్యాదపూర్వకంగా మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డిని ఆయన నివాసం లో కలిసారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గానికి అభినందనలు తెలిపి, ఇరువురిని సత్కరించారు. రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులకు ఇంటి స్థలాల కేటాయింపు పై ప్రభుత్వం పలుమార్గాలను అన్వేషిస్తుందని, ఇటీవల సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో తగిన విధంగా న్యాయ సలహాలు తీసుకొని ముందుకు పోతుందని మండలి చైర్మన్ చెప్పారు. జర్నలిస్టులకు ఏదైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని ఆయన ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గానికి సూచించారు. ఈ కార్యక్రమం లో ప్రెస్ క్లబ్ గౌరవాధ్యక్షులు గార్లపాటి కృష్ణారెడ్డి,కార్యవర్గ సభ్యులు దోసపాటి సత్యనారాయణ,ఎం యాదగిరి, మదనాచారి, సయ్యద్, రామకృష్ణ, ఉపేందర్,మల్లేష్, భాస్కర్,రవీందర్ రెడ్డి,అశోక్, చాంద్,రాంప్రసాద్,బజరంగ్ ప్రసాద్,తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఇష్టంగా చదివి లక్ష్యాన్ని చేరుకోవాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**మాద్గులపల్లి, నవంబర్ 29 (జనంసాక్షి):**
విద్యార్థులు ఇష్టంతో కష్టపడి చదివి జీవితంలో అనుకున్న లక్ష్యాన్ని చేరుకొని జన్మనిచ్చిన తల్లిదండ్రులకు విద్యాబుద్ధులు నేర్పిన పాఠశాలకు మంచి పేరు ప్రఖ్యాతలు



తీసుకురావాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. శుక్రవారం మాద్గులపల్లి మండలం కుక్కడం గ్రామంలోని వేములపల్లి మండల కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాన్ని ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కేజీబీవీ పరిసరాలను,, వంటగది,వంట సామాగ్రి భద్రపర్చిన గదిని పరిశీలించారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి విద్యార్థులకు శుచి శుభ్రతతో కూడిన రుచికరమైన ఆహారాన్ని అందించాలని సూచించారు. తరగతి గదికి వెళ్లి విద్యార్థినులను పలు ప్రశ్నలు అడిగిసమాదానాలు తెలుసు కున్నారు. ప్రస్తుత చలికాలంలోచలి ఎక్కు వగా ఉన్నందున విద్యార్థులు తగు జాగ్రత్తలు తీసుకుని వేడి ఆహారాన్ని భుజించా లన్నారు. విద్యార్థులు ఇష్టంగా చదివి జీవితంలో అనుకున్న లక్ష్యాన్ని చేరుకొని తల్లి దండ్రులకు పాఠశాలకుపేరుతీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో మాద్గులపల్లి మండల తహసిల్దార్ పద్మ, ఎంపీడీవో తిరుమల స్వామి, మండల విద్యాధికారి వెంకటమ్మ, మండల రెవెన్యూ ఇన్స్ పెక్టర్ రేణుక, కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయం వేములపల్లి ప్రత్యేక అధికారి మద్దెల. వసంత కుమారితో పాటు కేజీబీవీ అధ్యాపకబృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ రాష్ట్ర సాధన కోసం బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్షకు దిగి నేటితో 15 ఏళ్లు పూర్తయిన సందర్భంగా బీఆర్ఎస్ శ్రేణులు రాష్ట్రవ్యాప్తంగా దీక్షా దివస్ జరుపుతున్నాయి. ఈ సందర్భంగా నల్గొండ జిల్లా కేంద్రంలో దీక్షా - దివస్ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అద్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ పాల్గొన్నారు. వీరితోపాటు మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు, పార్టీ కార్యకర్తలు,శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

జనంసాక్షి @ దేవరకొండ

## అభివృద్ధి ఓరవలేక ప్రతిపక్షాలు పసలైన ఆరోపణలు..

- 11 నెలల్లో 10 రేట్లు అభివృద్ధి చేసి చూపించాం..
- హుజూర్నగర్ నియోజకవర్గ అభివృద్ధి తన ధ్యేయం
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



**నేరేడుచర్ల నవంబర్ 29 ( జనంసాక్షి ):**
నిరంతరం హుజూర్నగర్ నియోజకవర్గం అభివృద్ధి తమ ధ్యేయమని రాష్ట్ర పౌరసరఫరాల , నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం 11 కోట్లతో అమృత్ పథకం ద్వారా మున్సిపాలిటీకి మంచినీటి సరఫరా పథకం శంకుస్థాపన, 26 కోట్ల రూపాయలతో నేరేడుచర్ల నుంచి దుపహాడ్, 20 కోట్ల రూపాయలతో వివిధ గ్రామాల బీటీ రోడ్ల నిర్మాణ పనులకు మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి శంకుస్థాపన చేశారు. అనంతరం నేరేడుచర్ల వ్యవసాయ మార్కెట్లో కార్యాలయంలో మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ రోడ్డు నిర్మాణాల్లో నాణ్యత లోపిస్తే కాంట్రాక్టర్లలను బ్లాక్ లిస్టులో పెడతామని హెచ్చరించారు. 11 నెలల్లో పది రెట్లు అభివృద్ధి చేసి చూపించామని, బడుగు, బలహీన, వర్గాల, అగ్రవర్ణాల పెద పిల్లల కోసం మంచి క్వాలిటీ విద్యను అందించడమే తమ లక్షమని, ప్రపంచ స్థాయి విద్యని అందించాలని ఉద్దేశంతో గడ్డిపల్లి గ్రామంలో 25 ఎకరాల్లో 300 కోట్లతో ఇంగ్లీష్ మీడియం స్థాయి పాఠశాలను మంజూరు చేయించి పనులు మొదలు పెట్టామన్నారు, హుజూర్ నగర్ హాస్పిటల్ లో అదనపు గదులు,నిర్మించామని, సిటీ స్కాన్ మిషన్ మంజూరు చేయించామని, రాష్ట్రంలోనే నియోజక వర్గంలో 2000 ఇండ్లను కట్టిస్తున్నామన్నారు, నియోజక వర్గంలో ఎక్కడ నిరు ఉంటే అక్కడ మంజూరు చేస్తామని, నియోజకవర్గంలో ప్రతి ఎకరానికి నీరు అందించే విధంగా ప్రయత్నం చేస్తు న్నామని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కంటే, భారతదేశంలో అన్ని రాష్ట్రాల కంటే తెలంగాణ రాష్ట్రం లో 66 లక్షల ఎకరాల్లో 153 లక్షల మెట్రిక్ టన్నుల వరి పండిందని,అన్నారు. రైతు పండిన సన్న ధాన్యానికి మద్దతు ధరతో పాటు 500 రూపాయల బోనస్ ఇస్తున్నామని, ఎన్నికల హామీలలో మహిళలకు ఉచిత ప్రయాణం, ఉచిత కరెంటు, రైతు రుణమాఫీ, చేశామన్నారు, రాష్ట్రంలో తెల్ల రేషన్ కార్డు కలిగి ఉన్న ప్రజలందరికీ ఆరోగ్యశ్రీ ద్వారా 10 లక్షల వైద్యం అందిస్తామన్నారు, కొత్తగా రేషన్ కార్డులు,ఇండ్లు ఇవ్వబోతున్నామని ,అది త్వరలో సన్న బియ్యం, ఈ రబీ పంటకు రైతు భరోసా, ఇవ్వబోతున్నామని, రుణమాఫీ కింద 25 లక్షల మంది రైతులకు 18000 కోట్ల రూపాయలు మాఫీ చేశామని, త్వరలో 2 వేల 700 కోట్లు రూపాయిలు మిగత రుణ మాఫీ చేస్తామని, బీసీలకు సామాజిక న్యాయం అందించేందుకు కులగనన చేస్తున్నామని, సమగ్ర కుటుంబ సర్వే 90% పూర్తయిందని, సుప్రీంకోర్టు తీర్పు అనుగుణంగా ఎస్సీ వర్గీకరణ చేస్తున్నామని, మూసి ప్రక్షాళన చేస్తుంటే ప్రతిపక్షాలు ఏడుస్తుందని,రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని ఓర్వలేక ఈ ప్రతిపక్షాలు పసలైని ఆరోపణ చేస్తున్నారని మంత్రి ఉత్తమ్ మండిపడ్డారు. ఈ కార్యక్రమం లో సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవర్, ఆర్డీవో శ్రీనివాసులు, మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్, మార్కెట్ చైర్మన్ బెల్లంకొండ విజయలక్ష్మి నరసింహారావు, మండల పట్టణ అధ్యక్షులు కోణతం చిన వెంకట్ రెడ్డి,నూకల సందీప్ రెడ్డి,మున్సిపల్ వైస్ చైర్మన్ అలక సరిత సైదిరెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ తాళ్ళ సురేష్ రెడ్డి,మున్సిపల్ కమిషనర్ అశోక్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్స్ జితేందర్ రెడ్డి,నాగయ్య, భాష,నూకల సుగుణమ్మ,లలిత, నాగవేణి, కాంగ్రెస్ నాయకులు, కృష్ణమూర్తి, మోతీలాల్, గోపాల్ నాయక్,రమేష్ బాబు, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.



## ఆహారం ఆరోగ్య కరమైనదిగా ఉండాలి

- ఫుడ్ సేఫ్టీ ఫాస్ట్రాక్ట్ ట్రైనింగ్ లో జిల్లా కలెక్టర్ హ్యన్మంత్ రావు



**భువనగిరి కలెక్టరేట్, నవంబర్ 29 (జనంసాక్షి):**
ఆరోగ్య కరమైన జీవన శైలిని ప్రోత్సహిస్తూ ప్రభుత్వ హాస్టల్ లోని విద్యార్థులకు సురక్షితమైన ఆహారం అందించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు. శుక్రవారం రోజున కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ హనుమంతురావు ఆధ్వర్యంలో జిల్లాలోనే మొదటిసారిగా పైలెట్ ప్రాజెక్టుగా గురుకుల పాఠశాలల మరియు హాస్టల్ లోని వార్డెన్లకు, వంట చేసే సిబ్బంది మరియు సహాయ సిబ్బందికి చాగంటి ఆంజనేయులు, వివేక్ ఎఫ్ ఎస్ ఎస్ ఏ ఐ ట్రైనిస్ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. వంట చేసే విధానము, శుచి శుభ్రత, మరియు విద్యార్థులకు శుభ్రమైన ఆరోగ్య కరమైన ఆహారం అందించే విధానముపై ఫుడ్ సేఫ్టీ ఫాస్ట్ ట్రాక్ ట్రైనింగ్ నిర్వహించడం జరిగింది. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ హాస్టల్స్ లోని విద్యార్థులకు మరియు గురుకుల పాఠశాలలోని విద్యార్థులకు అందించే ఆహారము శుభ్రమైనదిగా ఆరోగ్యకరమైనదిగా ఉండాలని సూచించారు. ఈ విషయాలలో ఎవరైనా అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ట్రైనీస్ చెప్పే విషయాలను శ్రద్ధగా విని పాటించాలని తెలియజేశారు. ట్రైనీలు మాట్లాడుతూ వంట చేయడానికి సేకరించే కూరగాయలు, ఆకుకూరలు,నూనె, పిండి, పప్పులు, మొదలైన ఆహార పదార్థాలు శుభ్రమైనవిగా ఆరోగ్యకంమైనవిగా FSSAI గుర్తింపు ఉండేటట్లు చూసుకోవాలని, ఎక్సపైరీ డేట్లు చూసుకోవాలని నాణ్యత లోపం లేకుండా చూడాలని అన్నారు. వంట చేసే సామాగ్రిని శుభ్రంగా కడగాలని, తాగడానికి అందించే నీరు శుభ్రమైనదిగా ఉండేటట్లు చూసుకోవాలని ఎప్పటికప్పుడు క్లోరినేషన్ కూడా చెక్ చేస్తూ ఉండాలని , వంటగది, భోజనశాల కూడా ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ,ఈగలు, దోమలు, ఎలుకలు బొద్ధింకలువంటి కీటకాలు లేకుండా జాగ్రత్తగా ఉంచుకోవాలని, కూరగాయలకు గాలి వెలుతురు తాకేటట్లు ఉండాలని కుళ్ళిన కూరగాయలు, ఆకుకూరలు వాడకూడదని వంట చేసే సిబ్బంది వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని కాళ్లకు గోర్లు, చేతులకు గోర్లు ఉండకూడదని వంట వండేటప్పుడు, వడ్డించేటప్పుడు తప్పకుండా చేతులు సబ్బు తో శుభ్రపరుచుకోవాలని అన్నారు. వంటగదిలో ఉన్నప్పుడు తలకు వస్త్రము (టోపి ) ధరించాలని చేతులకు గ్లౌజులు వేసుకోవాలని శుభ్రంగా ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి , స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్, జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ మనోహర్ , అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ జ్యోతిర్మయి , ఫుడ్ సేఫ్టీ డిజిగ్నేటెడ్ ఆఫీసర్ డాక్టర్ ఎం సుమన్ కళ్యాణ్ , ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ స్వాతి తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్ తెలంగాణ కొరకు ఊపిరిగా జీవించాడు

- నల్లగొండ దిక్ష దివాస్ లో మాజీ మంత్రి జగదీష్ రెడ్డి



**నల్లగొండ బ్యూరో,నవంబర్ 29,(జనంసాక్షి)**
తెలంగాణ కొరకు కెసిఆర్ ఊపిరిగా జీవించాడని మాజీ మంత్రి గుంట కండ్ల జగదీశ్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 1996లోనే తెలంగాణ చర్చ మొదలైందని ఆరోజే కెసిఆర్,నిర్మల్ కు చెందిన సత్యనారాయణగౌడ్ తో చెప్పాడని గుర్తు చేశారు. టీడీపీలోనే ఉన్నపుడే ఆ ఆలోచన చేశారన్నారు. చంద్రబాబు అండ్ కో...మీడియా దుర్మార్గపు ప్రచారం చేస్తునట్లుగా పదవీ కోసం కాదు, రైతుగా తెలంగాణ కోసంమని ఆలోచించాడని చెప్పారు. తెలంగాణ వ్యవసాయాన్ని ప్రపంచబ్యాంకుకు అప్పజెప్పినపుడు నేను అంగీకరించనని, కెసిఆర్ ఆనాడే చెప్పాడని పేర్కొన్నారు. విద్యుత్ ఛార్జిలను ఒప్పుకోనని,కెసిఆర్ దానితోనే నేను బయటికి వచి మానసికంగా, 8 నెలల పాటూ ఉద్యమకారులతో చర్చించి తెరాస ఏర్పాటు చేశారని తెలిపారు. నా ద్యేయం...నా స్వప్నం తెలంగాణ అని ఆ నాడే ప్రకటించారన్నారు. చంద్రబాబు ఆనాడే కుట్రలకు తెర లేపాడు,కేంద్రంలోని బీజేపీ ఆయన చేతుల్లో ఉన్నదని స్పష్టం చేశారు. ఆ రోజే పార్టీకి,పదవులకు పదవులకు రాజీనామా చేసి వచ్చారని తెలియజేశారు. ఆర్టికల్ 3 ద్వారా పార్లమెంట్ ద్వారా తెలంగాణ సాధించుకుందామన్నారు. అహింస మార్గంలో సాధిద్దాం అని అందర్నీ ఒప్పించారు. 2004 ఎన్నికల్లో సోనియాగాంధీ ఇచ్చిన అవకాశంతో బిఆరెస్ పొత్తుకు సిద్ధపడిందని చెప్పారు. ఉద్యమానికి ఎన్ని అటుపోట్లు ఎదురైనా నిలబెట్టుకుంటూ వచ్చారని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రమే ఊపిరిగా బతికాడు కాబట్టే రాష్ట్రం సాధించాం. ఉద్యమాన్ని అణిచివేసేందుకు అనేక కేసులు పెట్టరూ. చెరుకు సుధాకర్ పై పీడీ యాక్ట్ పెట్టారు. ఇవ్వన్నీ చూసే... నవంబర్ 29న కెసిఆర్ సచ్చుడో... తెలంగాణ వచ్చుడో అన్న నినాదం తో కెసిఆర్ ఆమరణ దీక్షకు సిద్ధపడ్డారని చెప్పారు. అయితే పార్టీ నేతలు,శ్రేణులు వద్దని వారించారు. కానీ కెసిఆర్ మొండితనం ముందు మేమే తలవంచక తప్పలేదు. ఆమరణదీక్షలోనూ కుట్రలు చేశారని,నిమ్మరసం తాగినట్లుగా దీక్ష విరమించినట్లుగా ప్రభుత్వం ప్రకటన చేసిందని,కెసిఆర్ దీక్ష కొనసాగుతుంద కెసిఆర్ తరుపున నేను ప్రకటించిన చేశానని పేర్కొన్నారు. కెసిఆర్ దిక్ష విరమించకుండా మొండికి వేయడంతో కేంద్రం దిగి వచ్చిందని, కానీ హైదరాబాద్ లేకుండా తెలంగాణ ఇస్తామన్నారు. దీనికి కెసిఆర్ ఒప్పుకోలేదు,తెలంగాణ లేకుండా కెసిఆర్ బయటకు రానూ అన్నారని తెలిపారు. దీనితో కేంద్రం దిగిరాక తప్పలేదు,దీనికి కెసిఆర్ దీక్షనే కారణం,ఇది చరిత్ర అన్నారు. జిల్లా పార్టీ అధ్యక్షులు దేవరకొండ మాజీ శాసనసభ్యులు రవీంద్ర కుమార్ అధ్యక్షతన,ఈ సభలో దీక్షా దివస్ ఇంచార్జ్ మహబూబ్నగర్ మాజీ పార్లమెంటు సభ్యులు శ్రీనివాస్ రెడ్డి,మాజీ శాసనసభ్యు డు,కంచర్ల భూపాల్ రెడ్డి, నల్లమోతు భాస్కరరావు,చిరుమర్తి లింగయ్య,నోముల భగత్ కుమార్,సీనియర్ నాయకులు,చకిలం అనిల్ కుమార్,చెరుకు సుధాకర్,పాల్వాయి స్రవంతి,దూదిమెట్ల బాలరాజు యాదవ్, మాలే శరణ్య రెడ్డి,రామచంద్రనాయక్,కటికం సత్తయ్య గౌడ్,బొర్ర సుధాకర్,రేగట్టె మల్లికార్జునరెడ్డి,నల్గొండ మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి పట్టణ పార్టీ అధ్యక్షులు భువనగిరి దేవేందర్ పలువురు మాజీ ఎంపీపీలు జడ్పిటిసిలు, సర్పంచులు,ముఖ్య నాయకులు తదితరులు భారీ సంఖ్య లో పాల్గొన్నారు.

## విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించటం అభినందనీయం..

- భద్రాచలం ఐటిడిఎ, పి.ఓ. బి.రాహుల్



**భద్రాచలం, నవంబర్ 29 (జనంసాక్షి):**
విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించటం అభినందనీయమని భద్రాచలం ఐటీడీఏ పీవో బీ రాహుల్ అన్నారు. శుక్రవారం పిఓ ఛాంబర్ లో రేగళ్ల తండాకు చెందిన సాయి కిరణ్ ఈనెల ఒకటో తేదీ నుండి నాలుగో తేదీ వరకు మంచిర్యాల జిల్లా గాంధారి లో జరిగిన రాష్ట్రస్థాయి హాకీ పోటీలలో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి హాకీ పోటీల్లో పాల్గొనడం సంతోషకరమన్నారు. జార?ండ్ రాష్ట్రంలోని రాయపూర్ లో జరిగే జాతీయస్థాయి హాకీ పోటీల్లో పాల్గొనే సాయి కిరణ్ ను అభినందిస్తూ రూ. 10వేల విలువగల హాకీ కిట్టును అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుమ్ముగూడెం మండలం గిరిజన ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న సాయికిరణ్ తో పాటు విద్యార్థిని, విద్యార్థులు చదువులోనే కాదు ఆటల్లో కూడా అద్వితీయమైన ప్రతిభను ప్రదర్శిస్తున్నారని కొనియాడారు. క్రీడాకారుడు ప్రతిభ కనబరిచి శిక్షణ అందించిన కోచ్ లకు, ఉపాధ్యాయులకు, మీ గ్రామానికి, తల్లిదండ్రులకు, మీరు చదువుతున్న పాఠశాలకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకొని రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో క్రీడల అధికారి గోపాలరావు, ఏ ఎస్ ఓ నాగేశ్వరరావు, ఈ ఏం ఆర్ ఎస్ పి ఈ టి మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వకార్యాలయాలకు కేటాయించిన స్థలాలను పరిశీలించిన కలెక్టర్



**మాద్గులపల్లి, నవంబర్ 29 (జనంసాక్షి):**
మండల కేంద్రంలోని సర్వే నంబరు 257 లో ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణానికి సేకరించిన స్థలాన్ని శుక్రవారం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి పరిశీలించారు. మాద్గులపల్లి మండల కేంద్రంలో తహసిల్దార్ కార్యాలయం, మండల అభివృద్ధి అధికారి కార్యాలయం,పోలీస్ స్టేషన్, శాశ్వత భవనాలనిర్మాణాలకు గాను మండల కేంద్రంలోని 257 సర్వే నెంబర్ లోని ప్రభుత్వ భూమిలో ఒక్కో కార్యాలయానికి ఒక ఎకరం చొప్పున మూడు ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని కేటీయించి కలెక్టర్ కు ప్రతిపాదనలు పంపించడంజరిగింది. ఈవిషయమై ప్రభుత్వ కార్యాలయాలకు కేటాయించిన స్థలాన్ని కలెక్టర్ ఇలా త్రిపాఠి పరిశీలించారు. ఈకార్యక్రమం లో మాద్గులపల్లి మండల తహసిల్దార్ పద్మ, ఎంపీ డీవో తిరుమలస్వామి,మండలవిద్యాధికారి వెంక టమ్మ, మండల రెవెన్యూఇన్స్ పెక్టర్ రేణుక, సర్వేయర్ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతిలో నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలి

### విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలి

### పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

### జిల్లా కలెక్టర్ తేజాస్ నంద్ లాల్ పవార్





**హుజూర్ నగర్, నవంబర్ 29 (జనంసాక్షి):**
పదవ తరగతిలో విద్యార్థులు నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించే దిశగా ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ తేజాస్ నంద్ లాల్ పవార్ సూచించారు. శుక్రవారం హుజూర్ నగర్ బాలికల ఉన్నత పాఠశాలను సందర్శించి పదవ తరగతి ఇంగ్లీష్ మీడియం క్లాసులోకి వెళ్లి హాజరు రిజిస్టర్ పరిశీలించి, విద్యార్థుల కనీసం సామర్ధ్యాలను పరిశీలించారు. ఫిజిక్స్ నందు విద్యార్థులను కొన్ని ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టారు. రాబోవు పదవ తరగతి వార్షిక పరీక్షల నందు ప్రతి విద్యార్థి డిస్టిక్షన్ తో నూటికి నూరు శాతం ఫలితాలు సాధించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని, అందుకు అనుగుణంగా విద్యార్థులకు ఉదయం, సాయంత్రం ప్రత్యేక క్లాసులు తీసుకోవాలని, చదువులో వెనుకబడిన విద్యార్థులను ప్రత్యేక శ్రద్ధ తీసుకొని చదివించాలన్నారు. అనంతరం కలెక్టర్ వంటగదిని పరిశీలించి , వంటగది ప్రతిరోజు శుభ్రంగా ఉంచుకోవాలని, వంట పాత్రను డిటర్జెంట్ తో శుభ్రంగా చేసుకోవాలని, వంట తయారు చేయు మహిళలు చేతులను శుభ్రంగా కడుక్కొని వంట చేయాలని, వంట చేయుటకు పరిశుభ్రమైన నీటిని వాడాలని, బియ్యంలో పురుగులు ఉన్నాయో లేవో పరిశీలించినక మాత్రమే వంటకు ఉపయోగించాలని, బియ్యాన్ని ఎల్లప్పుడూ వెలుతురు తగిలే విధంగా నిలువ చేసుకోవాలని సూచించారు. బియ్యాన్ని కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు జయప్రద, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# దుబాయ్‌లా భారత్‌లో టాక్స్ ఫ్రీ స్టేట్



న్యూఢిల్లీ, నవంబర్ 29 (జనంసాక్షి) : కేంద్ర ప్రభుత్వం కొంత కాలంగా పన్ను విధానంలో మార్పులు చేయలేదు. అయితే కొత్త పన్ను విధానంలో మాత్రం.. కీలక మార్పులు చేస్తోంది. ఇటీవల స్టాండర్డ్ డిడక్షన్ కూడా పెంచింది. ఇదే సమయంలో పన్ను శ్లాబుల్ని కూడా సవరించింది. మరింత సరళీకృతం చేసింది. దీంతో మధ్య తరగతి ప్రజలకు, మధ్య ఆదాయ వర్గానికి ఉపశమనం కలిగింది. మన దేశంలో నిర్దిష్ట పరిమితికి మించి సంపాదించే డబ్బుపై ప్రభుత్వానికి ఇన్‌కంటాక్స్ చెల్లించాల్సి వస్తుంది. ఇక ఎంత ఆదాయంపై టాక్స్ ఎంత కట్టాలి అనేది .. ఆయా టాక్స్ శ్లాబులపై ఆధారపడి ఉంటుంది. పాత పన్ను విధానంలో.. కొన్ని టాక్స్ సేవింగ్ ఇన్వెస్ట్‌మెంట్లతో పన్ను మినహాయింపులు పొందొచ్చు. ప్రపంచంలోనే అత్యంత ధనిక నగరాల్లో ముందు వరుసలో ఉన్న దుబాయ్‌లో టాక్స్ ఉండదన్న సంగతి తెలిసిందే. ఇక మన దేశంలో కూడా ఇలాంటి ఒక రాష్ట్రం ఉంది. సిక్కిం రాష్ట్ర ప్రజలు.. కేంద్ర ప్రభుత్వానికి ఎలాంటి పన్ను కట్టాల్సిన పని లేదు. వీరికి టాక్స్ పేమెంట్స్ నుంచి మినహాయింపు ఉంది. మన దేశంలో అత్యంత తక్కువ జనాభా ఉన్న రాష్ట్రం కూడా ఇదే. భారత్‌లో 22వ రాష్ట్రంగా గతంలో విలీనమైంది. 1975లో ప్రత్యేకంగా ఒక రెఫరెండం నిర్వహించి మరీ సిక్కింను దేశంలో విలీనం చేశారు. అప్పుడే సిక్కింను పరిపాలిస్తున్న రాజు.. విలీనం కోసం ఒక షరతు పెట్టారు. ఇప్పటివరకు అంటే 1975కు ముందు పన్ను చెల్లింపుల్లో తాము ఎలాంటి చట్టాలు, నిబంధనలు పాటిస్తున్నామో.. విలీనం అయిన తర్వాత కూడా అలాగే ఉండాలని సూచించారు. అంటే.. ఒక ప్రత్యేక హోదా కింద దేశంలో విలీనానికి ఒప్పుకుంది. 1975కు ముందు నుంచే సిక్కిం.. తమ సొంత పన్ను చట్టం- 1948 అనుసరిస్తూ వస్తుంది. దీని ప్రకారమే కేంద్రానికి వీరు పన్ను చెల్లించరు. 2008లో మాత్రం కేంద్రం.. సిక్కింలో ఉన్న ఇన్‌కంటాక్స్ యాక్ట్‌ను రద్దు చేసింది. రాష్ట్రంలో ప్రత్యేకంగా ఆర్టికల్ 371 (ఎఫ్) విధించింది. టాక్స్ పేమెంట్స్ కోసం కొత్తగా సెక్షన్ 10 (26 ఏఏఏ) తెచ్చింది. దీని ప్రకారం కూడా.. సిక్కింలోని 94 శాతం జనం పన్ను చెల్లింపుల నుంచి మినహాయింపులు పొందుతున్నారు. ఈ సెక్షన్ ప్రకారం.. ఇతర ప్రాంతాల నుంచి స్వీకరించే డివిడెండ్లు, సెక్యూరిటీలపై కూడా వడ్డీల వంటి విషయంలో సిక్కిం ప్రజలు టాక్స్ బెనిఫిట్స్ పొందుతున్నారు. సిక్కింతో పాటుగా.. ఇతర ఈశాన్య రాష్ట్రాలైన త్రిపుర, మణిపుర్, నాగాలాండ్, అసోం, అరుణాచల్ ప్రదేశ్, జమ్ముకశ్మీర్, లద్దాఖ్ వంటి ప్రాంతాల్లో నివసిస్తున్న షెడ్యూల్ తెగల ప్రజలకు కూడా పన్ను చెల్లింపుల నుంచి మినహాయింపు ఉంది. సెక్షన్ 10(26) ప్రకారం కొన్ని ప్రత్యేక ప్రాంతాల ప్రజలకు ఈ టాక్స్ వర్తించదు.





## ఇకపై వృద్ధులు ఆదాయపు పన్ను చెల్లించక్కర్లేదు!

న్యూఢిల్లీ, నవంబర్ 29 (జనంసాక్షి) : దేశంలో పన్ను చట్టాల ప్రకారం నిర్థేశించిన ఆదాయం కంటే ఎక్కువ సంపాదిస్తున్న ప్రతి ఒక్కరూ సంబంధిత టాక్స్ స్లాబ్ రేట్ల ప్రకారం వార్షిక పన్ను చెల్లించాల్సి ఉంటుందని అందరికీ తెలిసిందే. అయితే ఇకపై దేశంలో 75 ఏళ్లు పైబడిన వ్యక్తులు ఎలాంటి పన్ను చెల్లించాల్సిన అవసరం లేదనే వార్తలు వైరల్ అవుతున్నాయి. దీనికి సంబంధించి కేంద్ర ప్రభుత్వం నుంచి ఒక సర్క్యులర్ రిలీజ్ అయ్యిందని ఒక పోస్ట్ ఇంగ్లీషులో వైరల్ అవుతోంది. భారతదేశ పన్ను వ్యవస్థలో మార్పులకు సంబంధించిన ఒక సందేశం అనేక సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లలో తెగ వైరల్ అవుతోంది. జనాభాలోని ఒక వర్గానికి పన్నులు చెల్లించకుండా కేంద్ర ప్రభుత్వం మినహాయింపును ప్రకటించినట్లు అందులో పేర్కొనబడింది. అయితే ఈ వార్తలో ఎలాంటి నిజం లేదని తేలింది. ఈ విషయంలో అసలు నిజానిజాలను బయటకు తీసుకొచ్చేందుకు ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో వైరల్ పోస్ట్‌పై ఫ్యాక్ట్ చెక్ నిర్వహించింది. విచారణలో ఈ మెసేజ్ ఫేక్ అని తేలింది. పీఐబీ ఇలా రాసింది.. 'భారతదేశం స్వాతంత్ర్యం 75వ వార్షికోత్సవాన్ని జరుపుకుంటున్నందున, 75 ఏళ్లు పైబడిన సీనియర్ సిటిజన్లు ఇకపై పన్ను చెల్లించాల్సిన అవసరం లేదని సోషల్ మీడియాలో సర్క్యులేట్ అవుతున్న సందేశం పూర్తిగా నకిలీది' అని వెల్లడించింది. సెంట్రల్ బోర్డ్ ఆఫ్ డైరెక్ట్ టాక్సెస్ అందించిన సమాచారం ప్రకారం కేంద్ర ప్రభుత్వం 75 ఏళ్లు దాటిన సీనియర్ సిటిజన్లను పన్ను నుంచి మినహాయిస్తూ అందుకోసం చట్టసవరణలు చేపట్టిందని కొన్ని సెక్షన్లను మెన్షన్ చేశారు. ఈ ప్రయోజనాన్ని పొందటానికి సీనియర్ సిటిజన్లు ముందు 12 బీబీఏ అప్లికేషన్ బ్యాంకులకు అందించటం ద్వారా టాక్స్ ఎగ్జెమ్షన్ పొందుతారని సూచించబడింది.

## లాభాలతో ముగిసిన ఈక్విటీ మార్కెట్లు!

న్యూఢిల్లీ, నవంబర్ 29 (జనంసాక్షి) : దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం పాజిటివ్ నోట్‌తో ముగిశాయి. బీఎస్ఈ ఇండెక్స్ సెన్సెక్స్ 703.38 పాయింట్లు లాభంతో 79,747.12 పాయింట్ల వద్ద ముగిసింది. అంతర్గత ట్రేడింగ్‌లో 79,923.90 పాయింట్ల నుంచి 79,026.18 పాయింట్ల మధ్య తచ్చాడింది. మరోవైపు ఎన్ఎస్ఈ సూచీ నిఫ్టీ 216.95 పాయింట్లు పుంజుకుని 24,131.10 పాయింట్ల వద్ద ముగిసింది. ఎన్ఎస్ఈ-50లో 43 స్టాక్స్ లాభాలతో స్థిర పడ్డాయి. భారతీ ఎయిర్ టెల్, సిప్లా, సన్ ఫార్మా, మహీంద్రా అండ్ మహీంద్రా, టాటా కన్జూమర్ స్టాక్స్ 4.40 శాతం వరకూ లాభ పడ్డాయి. మరోవైపు పవర్ గ్రిడ్ కార్పొరేషన్, శ్రీరాం ఫైనాన్స్, హీరో మోటో కార్ప్, హెచ్డీఎఫ్సీ లైఫ్, నెస్లే ఇండియా 1.35 శాతం వరకూ నష్టపోయాయి. ఇదిలా ఉంటే రిలయన్స్ షేర్ 1.63 శాతం లాభంతో ముగిసింది.నిఫ్టీ మిడ్ క్యాప్ 0.16 శాతం, నిఫ్టీ స్మాల్ క్యాప్ 0.75 శాతం వృద్ధి చెందాయి. నిఫ్టీ పీఎస్‌యూ బ్యాంకు, నిఫ్టీ రియాల్టీ మినహా అన్ని ఇండెక్సులు లాభ పడ్డాయి. నిఫ్టీ ఫార్మా 2.35 శాతం, నిఫ్టీ హెల్త్ కేర్ 2.04శాతం లాభాలతో ముగిశాయి. బీఎస్ఈ ఇండెక్స్ సెన్సెక్స్-30లో భారతీ ఎయిర్ టెల్, మహీంద్రా అండ్ మహీంద్రా, అల్ట్రా టెక్ సిమెంట్, అదానీ పోర్ట్స్ లాభ పడితే, పవర్ గ్రిడ్ కార్పొరేషన్, నెస్లే ఇండియా, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇన్ఫోసిస్ నష్టాలతో స్థిర పడ్డాయి. అంతర్జాతీయంగా బ్రెంట్ క్రూడాయిల్ ధర 72.67 డాలర్లు, ఔన్స్ బంగారం 2662 డాలర్ల వద్ద ట్రేడవుతున్నాయి.

## ఈజీగా పిఎఫ్ డబ్బులు విత్‌డ్రా చేసుకోవచ్చు




న్యూఢిల్లీ, నవంబర్ 29 (జనంసాక్షి) : ఉద్యోగం చేసే ప్రతిఒక్కరికి ప్రావిడెంట్ ఫండ్ అకౌంట్ ఉంటుంది. దీనిని మీరు ఉద్యోగం చేసే కంపెనీ లేదా సంస్థా అందిస్తుంది. అయితే మీ జీతం నుండి కొంత ప్రావిడెంట్ ఫండ్ కట్ అవుతుంది. ఈపీఎఫ్ డబ్బుకు సంబంధించి కీలక ప్రకటన వెలువడింది. దింతో భారత ప్రావిడెంట్ ఫండ్ వ్యవస్థలో కేంద్ర ప్రభుత్వం భారీ మార్పులు చేసేందుకు సిద్ధమవుతోంది. 2025 సంవత్సరం మధ్య నాటికి ఈపీఎఫ్‌వో అకౌంట్ ఉన్నవారికి ఏటీఎం నుండి డెబిట్ కార్డ్ ద్వారా పీఎఫ్ డబ్బును విత్‌డ్రా చేసుకునే సదుపాయాన్ని తీసుకొస్తున్నారు. అయితే ఈ విత్ డ్రా పై పరిమితి ఉంటుంది అలాగే అత్యవసర పరిస్థితుల్లో డబ్బు విత్‌డ్రాతో పాటు రిటైర్మెంట్ సమయంలో ఎక్కువ మొత్తాన్ని ఒకేసారి పొందవచ్చు. ఈ సదుపాయం ప్రభుత్వ ఈపీఎఫ్వో 3.0 ప్రణాళికలో భాగంగా వస్తుంది. ఉద్యోగుల పీఎఫ్‌పై మరింత నియంత్రణను ప్రభుత్వం కల్పించాలన్నారు. ఈపీఎఫ్వో 3.0లో ప్రభుత్వం ఉద్యోగులకు మరిన్ని సౌకర్యాలను అందించాలని కోరుకుంటుంది. నివేదికల ప్రకారం పిఎఫ్‌కి ఉద్యోగుల సహకారంపై 12 శాతం పరిమితిని ప్రభుత్వం తొలగించవచ్చు. ఇందులో ఉద్యోగులు వారి సేవింగ్స్ ప్రకారం కంట్రిబ్యూషన్ ఇవ్వడానికి అవకాశం ఇవ్వవచ్చు. అలాగే ఉద్యోగులు ఎక్కువ మొత్తాన్ని పీఎఫ్‌లో డిపాజిట్ ద్వారా పెద్ద ఫండ్‌ను జమ చేయవచ్చు. ప్రస్తుతం ఉద్యోగుల ప్రాథమిక వేతనంలో 12 శాతం మాత్రమే పీఎఫ్‌లో డిపాజిట్ అవుతుంది. కానీ ఈపీఎఫ్వో 3.0లో ఎక్కువ సహకారం అందించవచ్చు. ఈపీఎఫ్వో 3.0లో భాగంగా ఉద్యోగులు ఏటీఎం ద్వారా పీఎఫ్ డబ్బును విత్‌డ్రా చేసుకునే సదుపాయం లభిస్తుంది. ప్రస్తుతం ఉద్యోగులు పీఎఫ్ విత్ డ్రా కోసం అప్లయ్ చేసుకోవాల్సి వస్తుంది. అలాగే ఉద్యోగులు కొన్ని ప్రత్యేక పరిస్థితుల్లో మాత్రమే పీఎఫ్ డబ్బును విత్‌డ్రా చేసుకోవచ్చు. ఉద్యోగులు ఈపీఎఫ్‌వో వెబ్‌సైట్ (https://www.epfindia.gov.in) లేదా ఉమంగ్ యాప్ ద్వారా పీఎఫ్ డబ్బును విత్‌డ్రా చేసుకోవచ్చు. ఈపీఎఫ్‌లో పెన్షన్ మొత్తాన్ని పెంచాలని చాలా కాలంగా ఉద్యోగుల సంస్థలు డిమాండ్ చేస్తున్నాయి. ఇంకా ఈపీఎఫ్వో 3.0లో పెన్షన్ మొత్తాన్ని పెంచే పని జరగాలని కూడా భావిస్తున్నారు. ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమం వల్ల కోట్లాది మంది ఉద్యోగులు లబ్ధి పొందనున్నారు.

## భారీగా పెరిగిన బంగారం వెండి ధరలు!

ముంబై, నవంబర్ 29 (జనంసాక్షి) : దేశీయ బులియన్ మార్కెట్లో బంగారం, వెండి ధరలు దోబూచులాడుతున్నాయి. ఒకరోజు ధర పెరిగితే, మరొక రోజు తగ్గుముఖం పడుతున్నాయి. దేశ రాజధాని ఢిల్లీలో శుక్రవారం తులం బంగారం (24 క్యారట్స్) ధర రూ.700 వృద్ధితో రూ.79,400 పలికింది. అంతర్జాతీయ పరిణామాలకు అనుగుణంగా దేశీయంగా స్థానిక జ్యువెల్లరీల నుంచి తాజా కొనుగోళ్ల మద్దతు లభించడంతో బంగారం ధర పెరిగింది. 99.5 శాతం స్వచ్ఛత గల బంగారం తులం ధర రూ.700 పెరిగి రూ.79 వేలు పలికింది. గురువారం తులం బంగారం (99.9 శాతం స్వచ్ఛత) ధర రూ.78,700 వద్ద స్థిర పడింది. గురువారం 99.5 శాతం స్వచ్ఛత గల బంగారం తులం ధర రూ.78,300 పలికింది. శుక్రవారం కిలో వెండి ధర రూ.1,300 వృద్ధితో రూ. 92,200 వద్ద నిలిచింది. గురువారం రూ.4,900 పతనమై రూ.90,900 లకు పరిమిత మైంది. మల్టీ కమోడిటీ ఎక్స్చేంజ్ (ఎంసీఎక్స్)లో డిసెంబర్ డెలివరీ బంగారం తులం ధర రూ.602 వృద్ధి చెంది రూ.76,326లకు చేరుకున్నది. కిలో వెండి కాంట్రాక్ట్స్ డిసెంబర్ డెలివరీ ధర రూ.1,049 పుంజుకుని రూ.89,051లకు పెరిగింది.

# జాతీయం అంతర్జాతీయం

## అబద్ధాల్లో జగన్‌కు ఆస్కార్ ఇవ్వొచ్చు

**పలు అంశాలపై ప్రశ్నలు గుప్పించిన ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి**




అమరావతి, నవంబర్ 29 (జనంసాక్షి) : అబద్ధాలను అందంగా అల్లటంలో మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి ఆస్కార్ అవార్డు ఇవ్వాల్సిందే అని ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి ఎద్దేవా చేశారు. శుక్రవారం మీడియాతో మాట్లాడిన షర్మిల.. జగన్ వ్యాఖ్యలపై పలు ప్రశ్నలు సంధించారు. శాలువలు, సన్మానాలు, అవార్డులు కోరుకొనే ముందు జగన్ కొన్ని ప్రశ్నలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. 2021, మే నెలలో సెకీ వేసిన వేలంలో యూనిట్ ధర గరిష్టంగా రూ.2.14 పైసలు ఉంటే, తమరు రూ.2.49 పైసలకు కొన్నందుకు శాలువలు కప్పాలా అంటూ వ్యాఖ్యలు చేశారు. "అదానీ వద్ద గుజరాత్ రాష్ట్రం యూనిట్ ధర రూ 1.99 పైసలకే కొంటే.. అదే కంపెనీ నుంచి 50పైసలు ఎక్కువ పెట్టి, రూ.2.49 పైసలకు కొన్నందుకు మీకు సన్మానాలు చేయాలా . అదానీతో ఒప్పందానికి దేశంలో ఏ రాష్ట్రం ముందుకు రాకుంటే.. ఆగమేఘాల మీద ఒప్పందానికి మీరు ముందుకు వచ్చినందుకు మీకు అవార్డులు ఇవ్వాలా. ట్రాన్స్మిషన్ ఛార్జీల భారం అక్కడ ఇక్కడ లేకుంటే గుజరాత్‌కి ఇచ్చిన రేటు ప్రకారం ఏపీకి రూ 1.99 పైసలకు అదానీ ఎందుకు ఇవ్వలేదు?.. రూ.2.49 రేటుకు మీరెందుకు ఒప్పుకున్నారు? ట్రాన్స్మిషన్ ఛార్జీలు గరిష్ఠంగా యూనిట్ రూ.1.70 పైసలు పడతాయని.. మీ హయాంలోనే ఇంధన శాఖ చెప్తుంటే ఎటువంటి ఛార్జీలు లేవని చెప్పే మీ మాటలు శుద్ధ అబద్ధం కాదా? ఒక ముఖ్యమంత్రిని ఒక వ్యాపారవేత్త అధికారికంగా కలిస్తే గోప్యత పాటించడం దేశంలో ఎక్కడైనా ఉందా? దమ్ముంటే జగన్ మోహన్ రెడ్డి సమాధానం చెప్పాలి" అంటూ షర్మిల ప్రశ్నల వర్షం కురిపించారు.

## బిర్సా ముండా ముని మనవడు రోడ్డు ప్రమాదంలో మృతి

రాంచీ, నవంబర్ 29 (జనంసాక్షి) : ఆదివాసీల ఆరాధ్యదైవం, గిరిజన వీరుడు బిర్సా ముండా ముని మనవడు మంగల్ ముండా శుక్రవారం మృతిచెందారు. రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ అతను ఓ ఆస్పత్రిలో చికిత్స పొందారు. అయితే గుండెపోటు రావడంతో ఆయన ప్రాణాలు విడిచారు. మంగల్ ముండా వయసు 45 ఏళ్లు. అర్ధరాత్రి 12.30 నిమిషాలకు ఆయన తుదిశ్వాస విడిచారు. రాంచీలో ఉన్న రాజేంద్ర ఇన్స్‌టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌లో ఆయన మృతిచెందారు. జార్ఖండ్‌లోని ఖుంతి జిల్లాలో జరిగిన ప్రమాదంలో.. వాహనం రూఫ్ మీద నుంచి మంగల్ ముండా కిందపడిపోయారు. నవంబర్ 25వ తేదీన ఆ ప్రమాదం జరిగింది. తీవ్రంగా గాయపడ్డ అతనికి వెంటిలేటర్‌పై చికిత్స అందించారు. ప్రాణాలను కాపాడేందుకు ప్రయత్నించామని, కానీ సక్సెస్ కాలేకపోయినట్లు రిమ్స్ సూపరింటెండెంట్ డాక్టర్ హీరన్ బిరువా తెలిపారు. ప్రధాన మంత్రి కార్యాలయం, కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి, జార్ఖండ్ సీఎంవో.. రిమ్స్ ఆస్పత్రితో టచ్‌లో ఉన్నారు.

## డోనాల్డ్ ట్రంప్ సేఫ్‌గా లేరు..

- పుతిన్ ఆందోళన



మాస్కో, నవంబర్ 29 (జనంసాక్షి) : అమెరికా కాబోయే అధ్యక్షుడిగా ఎన్నికైన డోనాల్డ్ ట్రంప్.. సురక్షితంగా లేరన్న అభిప్రాయాన్ని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ వ్యక్తం చేశారు. ట్రంప్ క్షేమంగా లేరన్నారు. కజకస్తాన్‌లోని అస్తానాలో జరిగిన సీఎస్టీవో సదస్సులో పుతిన్ మాట్లాడారు. అమెరికా అధ్యక్ష ఎన్నికలు జరిగిన తీర పట్ల పుతిన్ ఆశ్చర్యాన్ని వ్యక్తం చేశారు. ట్రంప్‌కు వ్యతిరేకంగా ఆ ఎన్నికల్లో అనాగరిక పద్ధతిలో పోరు జరిగిందన్నారు. అనేక మార్లు ట్రంప్‌పై హత్యాయత్నాలు కూడా జరిగినట్లు చెప్పారు. నా దృష్టిలో ట్రంప్ సేఫ్‌గా లేరని పుతిన్ పేర్కొన్నారు. అమెరికా చరిత్రలోనే ఎన్నడూ జరగని రీతిలో అనేక సంఘటనలు ఇటీవల జరిగినట్లు తెలిపారు. ట్రంప్‌పై ప్రశంసలు కురపించారు పుతిన్. ఆయన అనుభవం ఉన్న, ఇంటెలిజెంట్ నాయకుడన్నారు. ట్రంప్ జాగ్రత్తగా ఉంటారని ఆశిస్తున్నట్లు పుతిన్ పేర్కొన్నారు. పెన్సిల్వేనియాలో జూలై 13వ తేదీన ట్రంప్‌పై హత్యాయత్నం జరిగిన విషయం తెలిసిందే. ఓ బుల్లెట్ ఆయన చవిలోంచి దూసుకెళ్లింది. ఆ ఘటనలో ఓ షూటర్‌ను అదుపులోకి తీసుకున్నారు. మళ్లీ సెప్టెంబర్‌లో రెండోసారి ట్రంప్‌పై హత్యాయత్నం జరిగింది. ఫ్లోరిడా గోల్ఫ్ కోర్సులో ఓ వ్యక్తి నుంచి ఆయుధాలను సీజ్ చేశారు.

## 13 రోజుల తరువాత మళ్లీ తెరచుకున్న పాఠశాలలు



ఇంఫాల్, నవంబర్ 29 (జనంసాక్షి) : కుకీ, మైతీ జాతుల మధ్య ఘర్షణలతో రగులుతున్న మణిపూర్‌లో క్రమంగా సాధారణ పరిస్థితులు నెలకొంటున్నాయి. హింసాత్మక సంఘటనలు చోటుచేసుకోకుండా రాష్ట్రంలో భారీగా సైనికులను కేంద్ర ప్రభుత్వం మోహరించింది. ఈ నేపథ్యంలో ఇంఫాల్, జిరిబామ్ జిల్లాల్లో గత 13 రోజులుగా మూతబడిన పాఠశాలలు, కాలేజీలు తిరిగి తెరచుకున్నాయి. శుక్రవారం నుంచి రెగ్యులర్ తరగతులు ప్రారంభిస్తున్నట్లు డైరెక్టరేట్ ఆఫ్ ఎడ్యుకేషన్ వెల్లడించింది. దీంతో ప్రభుత్వ ఎయిడెడ్ కాలేజీలు, రాష్ట్ర విశ్వవిద్యాలయాలు పునఃప్రారంభమయ్యాయి. గత కొంతకాలంగా నిరుగప్పిన నిప్పులా ఉన్న మణిపూర్‌లో ఈ నెల 16న మళ్లీ హింస చెలరేగింది. అల్లరి మూకలు మంత్రులు, ఎమ్మెల్యేల ఇండ్లకు నిప్పంటించాయి. ముఖ్యమంత్రి బీరేన్ సింగ్ ఇంటిపై దాడి చేయడానికి యత్నించాయి. కర్ఫ్యూ విధించినా ఇండ్లను దగ్ధం చేశారు. ముఖ్యంగా రాష్ట్రంలోని ఇంఫాల్ లోయలో తీవ్ర అశాంతి నెలకొంది. దీంతో ఇంఫాల్ వ్యాలీలోని 5 జిల్లాల్లో స్కూళ్లు, కాలేజీలను నవంబర్ 23 వరకు మూసివేసి ఉంచుతామని అధికారులు ప్రకటించారు. ఈ నేపథ్యంలో ఇంఫాల్ వెస్ట్, ఇంఫాల్ ఈస్ట్, తౌబాల్, బిష్ణుపూర్, కక్చింగ్ జిల్లాలలోని ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలలన్నీ మూతబడి ఉంటాయని చెప్పారు. దానిని శుక్రవారం వరకు పొడిగించారు. శాంతి భద్రతలను పరిరక్షించేందుకు కేంద్ర ప్రభుత్వం భారీగా సైన్యాన్ని మోహరించింది. దీంతో కేంద్ర బలగాల మొత్తం కంపెనీల సంఖ్య 288కు చేరింది.

## కాకినాడలో ఇల్లీగల్ వ్యవహారాల అంతు తేలుస్తాం

- అధికారులు అలసత్వం వహిస్తే ఊరుకునేదిలేదు
- డిప్యూటీ సీఎంగా ఉన్న నాకే సహకరించడం లేదు..
- కేంద్రానికి లేఖ రాస్తా: పవన్ కల్యాణ్ ఆగ్రహం
- యాంకరేజ్ పోర్టులో పర్యటించిన పవన్ కల్యాణ్

అమరావతి, నవంబర్ 29(జనంసాక్షి) : కాకినాడ యాంకరేజ్ పోర్టు అక్రమార్కులకు అడ్డాగా మారింది. కొన్ని ముఠాలు రేషన్ బియ్యం సహా పలు రకాల వస్తువులను ఓడలో విదేశాలకు తరలిస్తున్నాయి. ఈ విషయం తెలుసుకున్న కాకినాడ కలెక్టర్ షాన్ మోహన్ రెండు రోజుల క్రితం సముద్రంలో బియ్యంలోడ్ వెళ్తున్న ఓడను ఛేజ్ చేశారు. సినీఫక్కీలో సముద్రంలోనే ఓడను నిలిపివేసి తనిఖీలు చేశారు. 5 కంటైనర్లలో విదేశాలకు తరలిస్తోన్న 38వేల టన్నుల బియ్యాన్ని పట్టుకున్నారు. వీటిలో 640 టన్నుల రేషన్ బియ్యాన్ని గుర్తించారు. ఓడను కస్టమ్స్ అధికారుల బోట్లకు కట్టేసి కాకినాడ పోర్టుకు తీసుకొచ్చి దర్యాప్తు చేస్తున్నారు. ఓడలో భారీ ఎత్తున రేషన్ బియ్యం పట్టుబడ్డ విషయం తెలుసుకున్న డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కాకినాడ పోర్టును సందర్శించారు. మంత్రి నాదెండ్ల మనోహర్‌తో కలిసి బోటులో సముద్రం లోపలికి వెళ్లారు. కలెక్టర్ షాన్ మోహన్ పట్టుకున్న రేషన్ బియ్యాన్ని పరిశీలించారు. యాంకరేజ్ పోర్టు నుంచి టన్నుల కొద్దీ రేషన్ బియ్యం అక్రమంగా రవాణా అవుతుంటే ఏం చేస్తున్నారని అధికారులపై మండిపడ్డారు పవన్ కల్యాణ్. పోర్ట్ ఆఫీసర్ ధర్మ శాస్త్ర, డీఎస్పీ రఘు వీర్, సివిల్ సప్లై డీఎస్‌వో ప్రసాద్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక ఎమ్మెల్యే వనమాడి కొండబాబుకి సైతం పవన్ కల్యాణ్ చురకలు అంటించారు. పోర్టులో అక్రమాలు జరుగుతుంటే మౌనంగా ఉంటే ఎలా అని ప్రశ్నించారు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.. అధికారుల తీరుపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అసహనం వ్యక్తం చేశారు. పట్టుబడ్డ బియ్యాన్ని పరిశీలించేందుకు వెళ్లిన తనకు అధికారులు సరిగా సహకరించలేదన్నారు పవన్ కల్యాణ్. బియ్యం అక్రమ రవాణా ముఠా వేళ్లూనుకుపోయినట్టు కనిపిస్తుందన్నారు. కాకినాడ తీరంలో భద్రత పేలవంగా ఉందన్న డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.. భద్రతపై కేంద్రానికి లేఖ రాస్తానన్నారు.. అధికారుల పేర్లను సేకరించాలని అధికారులను ఆదేశించారు.. కాకినాడ పోర్టు స్మగ్లింగ్‌కు అడ్డాగా మారిందని.. స్మగ్లింగ్ అనేది కేవలం బియ్యంతో ఆగదంటూ పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. వంద కిలోల ఆర్డీఎక్స్ తీసుకొస్తే పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. తాను కాకినాడకు వస్తానంటే రావొద్దని కొందరు మెసేజ్‌లు చేశారని.. మంత్రి చెప్పినా చర్యలు చేపట్టడం లేదంటూ అధికారులపై మండిపడ్డారు. డిప్యూటీ సీఎంగా ఉన్న తనకే అధికారులు సహకరించడం లేదన్నారు.. ఏపీ గంజాయికి అడ్డాగా మారిందంటూ ఫైర్ అయ్యారు.. రూపాయి పెట్టుబడి లేకుండా రేషన్ బియ్యాన్ని తీసుకెళ్లి ఆఫ్రికా దేశాల్లో కిలో 70కి అమ్ముతున్నారని పవన్ మండిపడ్డారు. అక్రమ బియ్యాన్ని తరలిస్తోన్న వారిపై చర్యలు తప్పవన్నారు మంత్రి నాదెండ్ల మనోహర్. మరోవైపు మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ వల్లే కాకినాడ పోర్టుకు చెడ్డపేరు వచ్చిందని ఎమ్మెల్యే వనమాడి కొండబాబు ఆరోపించారు.

## వైఎస్ భాస్కర్ రెడ్డికి సుప్రీం కోర్టు నోటీసులు జారీ

న్యూఢిల్లీ,నవంబర్ 29 (జనంసాక్షి) : వైఎస్ భాస్కర్ రెడ్డికి సుప్రీం కోర్టు నోటీసులు జారీ చేసింది. వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో నిందితుడు భాస్కర్ రెడ్డికి తెలంగాణ హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. ఈ క్రమంలో భాస్కర్ రెడ్డికి హైకోర్టు ఇచ్చిన బెయిల్ రద్దు చేయాలని కోరుతూ సీబీఐ సుప్రీంలో పిటీషన్ దాఖలు చేసింది. దీనిపై శుక్రవారం సిజెఐ సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని ధర్మాసనం ముందు విచారణ జరిగింది. అనంతరం భాస్కర్ రెడ్డికి నోటీసులు జారీచేస్తూ... తదుపరి విచారణ మార్చికి వాయిదా వేసింది. కాగా వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసును సీబీఐ విచారిస్తోంది. దాదాపు హత్య జరిగి ఐదేళ్లు గడిచినా ఈ దారుణానికి ఒడిగట్టింది ఎవరనే దానిపై అధికారికంగా స్పష్టత రాలేదు. ఈ హత్య చేసిందేవరో కోర్టు తుది తీర్పు తర్వాతనే తేలనుంది. సీబీఐ సుదీర్ఘకాలంగా కేసును విచారిస్తోంది. కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి తండ్రి భాస్కర్ రెడ్డి అరెస్ట్ తర్వాత ఈ కేసు విచారణలో స్పీడ్ తగ్గింది. వాస్తవానికి వైఎస్ అవినాష్ రెడ్డిని సీబీఐ అధికారులు అరెస్ట్ చేయడానికి ప్రయత్నించినా.. కుదరలేదు. చివరికి తెలంగాణ హైకోర్టులో ఆయన ముందస్తు బెయిల్ పొందడంతో అవినాష్ అరెస్ట్ విషయం వెనక్కి వెళ్లిపోయింది. ఇంత జరుగుతున్నా.. వివేకానంద రెడ్డి హత్య ఎందుకు జరిగింది.. ఈ హత్యలో ఎవరు పాత్రదారులు.. ఎవరు సూత్రదారులు అనేది రాష్ట్ర ప్రజలందరికీ తెలిసిన బహిరంగ రహస్యమే. చట్టప్రకారం దర్యాప్తు సంస్థలు విచారణ పూర్తి చేసి సాక్ష్యాధారాలను కోర్టులో సమర్పించిన తర్వాత.. న్యాయస్థానం తీర్పు తర్వాత ఈ హత్యలో దోషులు ఎవరో అధికారికంగా తేలుతుంది. సార్వత్రిక ఎన్నికలకు ముందు సీబీఐ విచారణ మందగించింది. ఓవైపు ఎన్నికల సమయం కావడంతో కొంత గ్యాప్ ఇచ్చినట్లు తెలుస్తోంది. గత ఐదేళ్లుగా సీబీఐ ఈ కేసులో అసలు నిందితులను అరెస్ట్ చేసే ప్రయత్నం చేసినా.. గత వైసీపీ ప్రభుత్వం ఏదో విధంగా వారి విధులకు ఆటంకం కలిగిస్తూనే ఉందనే ఆరోపణలు ఉన్నాయి. నిందితులను కాపాడేందుకు జగన్ తీవ్రంగా ప్రయత్నించారనే ఆరోపణలు ఉన్నాయి. దర్యాప్తు సక్రమంగా జరగకుండా మాజీ సీఎం జగన్ కుట్రలు చేసినట్లు ప్రచారం జరిగింది. ఏకంగా సీబీఐ అధికారులపై కేసులు నమోదు చేసిన సందర్భాలు చూశాము. దర్యాప్తు సంస్థల అధికారుల నైతికతను, ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసే ప్రయత్నం గత వైసీపీ ప్రభుత్వం చేసినట్లు తెలుస్తోంది.

## సంక్షిప్తంగా..

### గణిత పోటీలో పోతుగల్ విద్యార్థుల ప్రతిభ



**ముస్తాబాద్(జనంసాక్షి):** పదవ తరగతి విద్యార్థుల కోసం మండల స్థాయిలో నిర్వహించిన గణిత ప్రతిభాపాటవ పోటీలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పోతుగల్ విద్యార్థులు మంచి ప్రతిభని చాటడం జరిగింది.ప్రథమ స్థానంలో రాగుల చరణ్ మరియు తృతీయ స్థానంలో లకావత్ గణేష్ నిలవడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు సురభి రాధాకిషన్ రావు గారు, గణిత ఉపాధ్యాయులు కృష్ణమాచారి, మంజుల విద్యార్థులను అభినందించారు.

### మల్లాపూర్ మండల్ లో జువ్వాడి నర్సింగరావు సుడిగాలి పర్యటన



**మల్లాపూర్ నవంబర్ 29(జనంసాక్షి)** మాల్లాపూర్ మండలం లో కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు పర్యటన భాగంగా శుక్రవారం చిట్టాపూర్ గ్రామంలోని అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తులను పరామర్శించారు .వడ్డెర కాలనీలో కమ్యూనిటీ హాల్ భవనం గురించి వారికి మంజూరు చేయిస్తానని మాట ఇచ్చారు. గుండంపల్లి గ్రామంలోని అంగన్వాడి సెంటర్కు శంకుస్థాపన చేశారు. సాతారం గ్రామంలోని గల్ఫ్ లో చనిపోయిన వ్యక్తికి కుటుంబానికి 5 లక్షల ప్రొసిడింగ్ పత్రాలను అందజేసారు. రేగుంట గ్రామంలో వాగు మార్ట్ సందర్శించి, అదే గ్రామంలో వేంపల్లి వెంకట్రావు పేట బైపాస్ రోడ్డుకు మంజూరు చేస్తానని మాట ఇవ్వడం జరిగింది. తర్వాత గొర్రెపల్లి గ్రామంలో పెద్ద చెరువు అధికారులతో కలిసి సందర్శించడం జరిగింది గ్రామ పెద్ద మనుషులకు చేయిస్తానని మాట ఇవ్వడం జరిగింది. తదుపరి మల్లాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. రైతులతో పలుసమస్యలతో ముఖాముఖి మాట్లాడడం జరిగింది .జిల్లా కిషన్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎల్లాల జలపతి రెడ్డి, మల్లాపూర్ ఏఎంసి చైర్మన్ అనితడుపుల పుష్పలత నర్సయ్య, నల్ల రాజన్న మాజీ ఎంపీపీ, పుంద్ర శ్రీనివాసరెడ్డి మండల అధ్యక్షులు, మరి పెల్లి సత్తమ్మ మల్లయ్య ,కోటగిరి ఆనంద్ గౌడ్ ,నల్ల బాపురెడ్డి, మిట్టపల్లి జీవన్ రెడ్డి ,గోపిడి రాజశేఖర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### ప్రజాపాలన కళాయాత్ర



**వీర్నపల్లి(జనంసాక్షి):**తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ఆరు గ్యారంటీ ల పై తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు ప్రజాపాలన కళా యాత్ర 19 రోజులు చేపట్టిన కళా యాత్రలో భాగంగా శుక్రవారం వీర్నపల్లి మండల కేంద్రంతో పాటు గర్జనపల్లి, వన్పల్లి గ్రామాల్లో నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పథకాలతో మహిళలు ఆర్థికంగా ఎదగాలని వారికీ ఆర్థిక సహాయం అందించడం జరుగుతుంది, నైపుణ్యత ఉన్న యువత అన్ని రంగాల్లో రాణినీచాలని స్కిల్ యూనివర్సిటీ తో పాటు ఆటల్లో రాణినీచాలని స్పోర్ట్స్ యూనివర్సిటీ ని రాష్ట్రము లో ప్రారంభం చేయడం జరిగిందని కొనియాడారు.మండల సీనియర్ కాంగ్రేస్ నాయకులు, జిల్లా తెలంగాణ సాంస్కృతిక సారథి కళాబృందం టీం లీడర్ ఎడమల శ్రీధర్ రెడ్డి, కళాకారులు పొత్తూరి రాజు, శ్రీరాముల రామచంద్రం, గడ్డం శ్రీనివాస్, వంతడుపుల గణేష్, , పూడూరు సంజీవ్, అంతడుపుల ఝాన్సీ, అంతడుపుల లావణ్య, కిన్నెర శ్రీలత, అనుముల శిరీష, ఆయా గ్రామాల ప్రజలు పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### ఫోక్సో చట్టంపై విద్యార్థులకు అవగాహన

గాంధారి(జనంసాక్షి):మానవ అక్రమ రవాణా నిరోధక విభాగం కామారెడ్డి జిల్లా పోలీసు శాఖ సంయుక్తంగా గాంధారి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం సదస్సు నిర్వహించారు. జిల్లా శిశు సంక్షేమ శాఖ పోలీసు శాఖ నిర్వాహకులు హాజరై విద్యార్థులకు బాల్య వివాహాలు ఫోక్సో చట్టం డ్రగ్స్ మానవుల అక్రమ రవాణా తదితర చట్టాలపై అవగాహన కల్పించారు అధికారులు మోహన్ నాయక్ వీణ కళాశాల ప్రిన్సిపాల్ గడ్డం గంగారం, శిశు సంక్షేమ శాఖ, పోలీస్ శాఖ అధికారులు, వీణ, మోహన్ నాయక్ ,రాజేందర్ అధ్యాపకులు పాల్గొన్నారు.



# బోనస్ ఘనత కాంగ్రెస్‌దే



- కోతలు లేకుండా వడ్లు కొనుగోలు చేస్తున్నాం
- ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మఖాన్ సింగ్

రామగుండం(జనంసాక్షి):రైతుల వడ్లను తూకంలో ఎలాంటి కోతలు లేకుండా కొనుగోచేయటంతో పాటు. సన్న దాన్యానికి రూ 500 బోనస్ ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మఖాన్ సింగ్ అన్నారు. అంతర్గం మండలంలోని గోలివాడ గ్రామ ఐకేపీ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం అయన చేతులమీదుగా ప్రారంభించి మాట్లాడారు .రైతులు కష్టపడి పండించిన పంట దళారుల పాలు కావద్దని సూచించారు. గ్రామ సమాఖ్య సంఘం నిర్వాహకులు. మాజీ ప్రజాప్రతినిధులు. నాయకులు. అధికారులు రైతులు పాల్గొన్నారు.

**విద్యార్థులను సొంతపిల్లల్లా చూసుకోవాలి..**

గురుకులాలు. ప్రభుత్వ హాస్టళ్ళలోని విద్యార్థిని విద్యార్థులను ఉపాధ్యాయులు స్వంత పిల్లలలాగా వఃసుకోవాలని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మఖాన్ సింగ్ అన్నారు. అంతర్గం మండలంలోని మొర్మూర్ గ్రామంలోని కస్తూరిభా హాస్టల్ ను శుక్రవారం ఆకస్మిక తనిఖీ చెసి మాట్లాడారు. హాస్టల్ లోని వంట గదిని వండిన వంటలను పరిశీలించి. వంట చేసే సిబ్బందికి పలు సూచనలు సలహాలు ఇచ్చారు. వంట చేసిన అనంతరం సేఫ్టీ అధికారులు తిని పరిశీలించిన తరువాతనే విద్యార్థులకు భోజనం వడ్డించాలని. జిల్లా స్థాయి అధికారులను పర్యవేక్షకులుగా నియమించాలని.కలెక్టర్‌ను సి ఎస్ అదేశించరాన్నారు. మాజీ ప్రజా ప్రతినిధులు, కార్పొరేటర్లు, నాయకులు ఉన్నారు.

**రోడ్డుకు మరమ్మత్తులు**

రామగుండం నుంచి అంతర్గాంకు వెళ్లే రోడ్డు గత కొన్ని సంవత్సరాలుగా పూర్తి స్థాయిలో చెడిపోయి ఉంది. రోడ్డు గుంత గుంతలుగా మారడంతో గుంతల్లో నీరు నిలిచి అటు వెళ్లే వాహనాదారులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యే వారు ప్రమాదాలూ జరిగిన సంఘటనలు ఉన్నాయి. ఈ విషయాన్ని గురుకుల కళాశాల పేరంట్స్ కమిటీ చైర్మన్ కాంపల్లి సతీష్ ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ దృష్టికి తీసుకురాగా వెంటనే ఆయన స్పందించి రోడ్డును స్వయంగా వచ్చి పరిశీలించి మొరం పోయించి, రోడ్డుపై ఉన్న గుంతలను పూడ్చారు.రామగుండం గురుకుల కళాశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులకు, ఐటిఐ, మోడల్ స్కూల్‌కు వెళ్లే విద్యార్థులకు, ఉపాధ్యాయులకు చక్కటి సౌకర్యంగా మారింది. గురుకుల కళాశాల పేరంట్స్ కమిటీ చైర్మన్ కాంపల్లి కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామికి, రామగుండం సిఐ ప్రవీణ్‌కు, అంతర్గాం ఎస్ఐ వెంకట్, రామగుండం ఎస్ఐ గుండేటి సంధ్యలకు గురుకుల ఇన్‌ఛార్జి వైస్ చైర్మన్ గాదె క్రాంతి, జనరల్ సెక్రటరీ మురళీధర్, సెక్రటరీ సంకె సతీష్, కోశాధికారి రాజేశ్వర్ రావు, జాయింట్ సెక్రటరీ స్వాతి, అడ్వైజర్స్ శేఖర్, భాగ్యలక్ష్మి, తిరుమల, మాధవి, పల్లె శ్రీనివాస్, శివ, మంగ, సమ్మన్న తదితరులు కృతజ్ఞతలు తెలిపారు.



### డీ-విన్నర్ జనులిరీని సన్మానించిన ఎమ్మెల్యే..

గోదావరిఖని, జనంసాక్షి : ఈటీవీ-డీ సెలబ్రేషన్ డాన్స్-2024 కంటెస్ట్ రామగుండం పారిశ్రామిక ప్రాంత ముద్దుబిడ్డ జనులిరీ డీ-విన్నర్ ట్రోఫీని గెలుచుకున్నారు.శుక్రవారం గోదావరిఖని వచ్చిన సందర్భంగా సినీ అభిమానుల సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో పెద్దఎత్తున స్వాగతం పలికారు.అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ సన్మానం చేశారు రామగుండం గడ్డ కళాకారులకు నిలయంగా మారిందన్నారు. అభిమాన సంఘం నాయకులు నెలకంటి రాము, అభిమాన సంఘాల ఐక్యవేదిక జిల్లా చైర్మన్ గుండేటి రాజేష్, గట్ల రమేష్, కాంపెల్లి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# అడ్డగోలుగా ఇసుక అక్రమ రవాణా

- మూడు పువ్వులు ఆరు కాయలుగా దందా
- నిమ్మకు నీరెత్తినట్టు అధికారుల వ్యవహారం



**జగిత్యాల క్రైమ్ (జనంసాక్షి)** జగిత్యాల జిల్లాలోని రాయికల్, మేడిపల్లి, కోరుట్ల, కథలాపూర్, ధర్మపురి, వెల్గటూరు, భీమారం, తదితర మండలాలలో అక్రమ ఇసుక రవాణా కొనసాగుతున్న సంబంధిత అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నట్లు పలు ఆరోపణలు ఉన్నాయి. ఇటీవల పలువురు మైనర్లు ఇస్తానుసారంగా ట్రాక్టర్ల లో యంత్రము ద్వారా ట్రిప్పుకు కొంత సొమ్ము చేసుకుంటూ అర్ధరాత్రి పోలీస్ స్టేషన్ ముందు నుండి యదేచ్ఛగా అక్రమ ఇసుక రవాణా చేస్తున్న సంబంధిత అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. పలు ట్రాక్టర్లకు నెంబర్ ప్లేట్లు లేకపోవడం, మైనర్లు చరవానిని వాడడం, అతి వేగంగా వాహనాలు నడపడం వంటి సంఘటనలతో అక్రమ ఇసుక రవాణా దారులు దందాలు మూడు పువ్వులు ఆరు కాయలు అన్న చందంగా సొమ్ము చేసుకుంటున్నారు. ఇటీవల ఇసుక అక్రమ రవాణా తో సంబంధమున్న ఓ మండల ఎస్సై ఏసీబీకి చిక్కి త్రుటిలో తప్పించుకున్నట్లు సమాచారం. పలువురు అధికారులు అక్రమ ఇసుక రవాణా దారులతో కుమ్మక్కై సమాచారాన్ని చేరవేస్తూ వారిని సురక్షితంగా గమ్యాన్ని దాటవేస్తున్నారు. ట్రాక్టర్లు, టిప్పర్ల ద్వారా రాత్రి పగలు తేడా లేకుండా ఇస్తా రాజ్యాంగ ట్రాక్టర్లలో మహిళల అండ దండలతో పలుర్ని బెదిరింపులకు పాల్పడుతూ దందాను కొనసాగిస్తున్నారు. రాత్రి వేళలో గస్తీకి వచ్చిన అధికారులను రాజకీయ నాయకుల అండదండలతో యదేచ్ఛగా రవాణాను కొనసాగిస్తున్నారు. పలు వాగులు టార్గెట్ చేసుకొని తోడేళ్లు తోడినట్లు అక్రమ ఇసుకను తరలిస్తున్నారు. జిల్లా ఉన్నత అధికారి స్పందించి అక్రమ ఇసుక రవాణా దారులపై కేసులు నమోదు చేయాలని జిల్లా ప్రజలు కోరుచున్నారు.

# ఆర్‌టీఐ కమిషనర్లను నియమించాలి



**గోదావరిఖని, జనంసాక్షి :** సమాచార హక్కుచట్టం కమిషనర్లను నియమించాలని వింజమూరి గణేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సమాచార హక్కు చట్టం సాధన కమిటీ గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శిగా ఆయన ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ మేరకు శుక్రవారం హైదరాబాద్‌లోని సమాచార హక్కు చట్టం సాధన కమిటి జాతీయ కార్యాలయంలో జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ చంటి ముదిరాజ్, రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు సూర స్రవంతి నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా వింజమూరి గణేష్ మాట్లాడుతూ ఆర్టిఐ కమిషనర్ ఆఫీస్‌లో కమిషనర్‌లు లేక వేల దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని అన్నారు .ప్రభుత్వం వెంటనే ఆర్టిఐ కమిషనర్లను నియమించాలని అన్నారు. ప్రభుత్వ కార్యాలయలలో ఎన్నో ఆర్టీఐ దరఖాస్తులకు సరైన సమాధానాలు ఇవ్వకుండా ఆర్టీఐ కార్యకర్తలకు అధికారులు స్పందించక నిర్లక్ష్యం చేస్తూ దరఖాస్తులు వేలల్లో పెండింగ్ లో ఉన్నాయి అని అన్నారు. ఆర్టీఐ దరఖాస్తులకు స్పందించి తక్షణమే పరిష్కారం చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేశం,తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి గుండెల రాయుడు, తెలంగాణ మహిళా కార్యనిర్వాహక అధ్యక్షురాలు గంగాప్రియ రెడ్డి, లక్ష్మిప్రియ, యాదగిరిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

- ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు



**నాగిరెడ్డిపేట్(జనంసాక్షి):**మండలంలోని తాండూర్ గ్రామంలో గల త్రిలింగ రామేశ్వర ఆలయానికి రాష్ట్ర దేవాదాయ శాఖ ద్వారా నిధులు మంజూరు చేయించి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని ఎల్లారెడ్డి శాసనసభ్యుడు మదన్ మోహన్ రావు అన్నారు.శుక్రవారం మండలంలోని తాం దూరు త్రిలింగేశ్వరాలయం వద్ద జరిగిన మహా రుద్రహోమం కార్యక్రమానికి ముఖ్యఅ తిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహా రుద్రాభిషేకం కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు మాట్లాడుతూ మంజీరా నది శివారు ప్రాంతంలో అత్యంత ప్రాముఖ్యత కలిగిన శివాలయం అభివృద్ధి కోసం రాష్ట్ర దేవదాయ శాఖ ద్వారా నిధులు మంజూరు చేసి ఆలయాన్ని అభివృద్ధి చేయాలని లేఖ రాసినట్లు తెలిపారు. త్రిలింగ రామేశ్వరాలయం వద్దకుమంత్రి కొండ సురేఖను తీసుకొస్తానని తెలిపారు.ఆలయ పునరుద్ధరణ కోసం ఆలయాన్ని కెమికల్ వాష్ చేసేందుకు దాతల నుండి 7 లక్షల రూపాయల విరాళాలు సేకరించడం జరిగిందని,ఆలయాన్ని తళ తళా మెరిసేలా చేసి లక్ష మంది భక్తులతో శివరాత్రి ఉత్సవాలు జరిగేలా తీర్చిదిద్దుతానని పేర్కొన్నారు.ఆలయం వద్దకు 10 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు నిర్మాణం,5 లక్షల రూపాయలతో వాష్ రూముల నిర్మాణం చేపట్టేందుకు నిధులు మంజూరు చేస్తానని తెలిపారు. ఆర్డీవో మన్నె ప్రభాకర్, నాగిరెడ్డిపేట్ ఎంపీడీవో ప్రభాకర్ చారి,నాగిరెడ్డిపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీధర్ గౌడ్,ఎల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సాయిబాబా,ఎల్లారెడ్డి మున్సిపాలిటీ మాజీ చైర్మన్ కుడుముల సత్యం, త్రిలింగేశ్వర ఆలయ చైర్మన్ కొమ్మ దత్తు,ఆలయ కమిటీ సభ్యులు, నాగిరెడ్డిపేట, ఎల్లారెడ్డి మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు భక్తులు పాల్గొన్నారు.

### ముగిసిన జిల్లా స్థాయి క్రీడా పోటీలు

**బహుమతులు అందించిన మున్సిపల్ చైర్మన్**



బోధన్(జనంసాక్షి): నిజామాబాద్ బి.సి. వసతి గృహ విద్యార్థిని విద్యార్థుల జిల్లా స్థాయి క్రీడల పోటీలు శుక్రవారంతో ముగిసాయి. ఈ మేరకు ముగింపు కార్యక్రమానికి బోధన్ మున్సిపల్ చైర్మన్ తూము పద్మ హాజరై విజేతలకు బహువతులు అందించారు. ఈ క్రీడల పోటీలకు జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రీ పోస్ట్ మెట్రిక్ 33 హాస్టల్ల నుండి విద్యార్తిని, విద్యార్థులు పాల్గొన్నారు. జిల్లా స్థాయిలో గెలిచిన క్రీడాకారులకు వచ్చేనెల రాష్ట్రస్థాయిలో క్రీడల పోటీలు, హైదరాబాదులో నిర్వహించబడునట్లు జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారిని స్రవంతి వివరించారు. క్రీడలను సంగీత్ రావు, పిజికల్ డైరెక్టర్ వ్యాయామ ఉపాధ్యాయుల సమక్షంలో నిర్వహించారు. సహాయ వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారులు నర్సయ్య, గంగాధర్, స్టడీ సర్కిల్ డైరెక్టర్ వెలకన్న, అధికారులు పాల్గొన్నారు.

### విద్యార్థులతో కలిసి భోజనం చేసిన మున్సిపల్ కమిషనర్



ఆర్మూర్(జనంసాక్షి): ఆర్మూర్ పట్టణ కేంద్రంలోని కస్తూరిబా గాంధీ పాఠశాలలో మంగళవారం మున్సిపల్ కమిషనర్ సందర్శించి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. శుక్రవారం పాఠశాలలోని తరగతి గదులను పరిశీలించి, విద్యార్థులకు వసతి సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు.ముఖ్యంగా పిల్లలకు వడ్డించే భోజనాల వంట గది, బాత్రూంలను క్షుణ్ణంగా పరిశీలించారు.పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రిన్సిపాల్ కు సూచించారు.

# పేదలకు అండగా మంత్రి శ్రీధర్‌బాబు



మంథని(జనంసాక్షి) :మంత్రి శ్రీధర్ బాబు సీఎంఆర్ఎఫ్ ద్వారా మంథని నియోజకవర్గ పరిధిలోని రామగిరి మండలంలోని కల్వచర్ల గ్రామానికి చెందిన రోడ్డ శంకర్ కు 2.50 లక్షల ఎల్ ఓ సి మంజూరు చేసి ఇప్పించారు. శంకర్ నిమ్స్ ఆసుపత్రి లో ఊపిరితిత్తుల అనారోగ్యంతో చికిత్స పొందుతున్నట్లు సహాయం కొరకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కి తెలుపగా వెంటనే సీఎం సహాయ నిధి ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తనీ వీరికి 2.50 లక్షల రూపాయలు మంజూరు చేయించారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆస్పత్రి సహాయకులు శుక్రవారం వారికి ఎల్ఓసి మంజూరు కాపీని హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఎల్ఓసి మంజూరు చేయించిన మంత్రి శ్రీధర్ బాబుకు సదరు బాధిత కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు.

### లగచర్ల భూసేకరణ నిలిపివేత

హైదరాబాద్(జనంసాక్షి):గిరిజన, దళిత పేద రైతులకు మద్దతుగా బీఆర్ఎస్ చేసిన పోరాటంతో రేవంత్ రెడ్డి సర్కార్ దిగొచ్చింది. లగచర్ల భూసేకరణను నిలిపివేసింది. ఈ మేరకు శుక్రవారం నాడు ఒక ప్రకటన విడుదల చేసింది. లగచర్ల ఫార్మాపై అభిప్రాయ సేకరణకు వెళ్లిన కలెక్టర్, అధికారులపై రైతుల దాడి ఘటనను ముందుగా పసిగట్టలేకపోవడం నిఘా వైఫల్యమేనన్న విమర్శలు వెల్లువెత్తాయి. లగచర్ల ఘటన అనంతరం అరెస్టులు, పోలీసుల మోహరింపులతో పరిస్థితి ఇంకా ఉద్రిక్తంగానే ఉన్నది. అర్ధరాత్రి వేళ రేవంత్ సర్కార్ అండతో పోలీసులు చేసిన దమనకాండతో రాష్ట్రం అట్టుడికింది. దీంతో బాధితులకు బీఆర్ఎస్ అండగా నిలిచింది. వారిని జాతీయ మానవ హక్కుల కమిషన్ దగ్గర వరకూ తీసుకెళ్లింది. ఈ క్రమంలోనే ఎన్‌హెచ్ఆర్సీ దీనిపై విచారణ కూడా చేపట్టింది. ఇలాంటి సమయంలో రాష్ట్ర ప్రభుత్వం వెనక్కి తగ్గడం గమనార్హం.



### లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణం

**- హాజరైన ప్రభుత్వ విప్**

**రుద్రంగి (జనంసాక్షి):**మానాల గ్రామంలోని లక్ష్మీనరసింహస్వామి వారి కళ్యాణ మహోత్సవంలో ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, తెలంగాణ కోపరేటివ్ యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి తో కలిసి పాల్గొన్నారు.వారికి ఆలయ అర్చకులు కమిటీ సభ్యులు బాజా భజంత్రీలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం వారిని ఘనంగా సత్కరించారు. ఆ స్వామివారి ని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆ స్వామి వారి ఆశీస్సులు ప్రజలపై ఉండాలని ప్రజలంతా సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ చేలుకల తిరుపతి, మాజీ జెడ్పిటిసి గట్ల మీనయ్య, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు తూమ్ జలపతి, మానాల మాజీ సర్పంచ్ మానస, నాయకులు గడ్డం శ్రీనివాస్ రెడ్డి, ఎర్రం గంగ నరసయ్య, కొమిరే శంకర్, లక్కాకుల రమేష్, కొమ్ముల రవీందర్ రెడ్డి, జూల దిలీప్, సూర యాదయ్య,మాడిశెట్టి అభిలాష్,ఇప్ప మహేష్ తో పాటు పెద్ద ఎత్తున కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### కొత్తపల్లి పోలీస్ స్టేషన్‌లో సీపీ ఆకస్మిక సందర్శన



**కరీంనగర్ బ్యూరో, నవంబర్ 29 (జనంసాక్షి) :** కరీంనగర్ కమిషనరేట్ పరిధిలోని కొత్తపల్లి పోలీస్ స్టేషన్ ను శుక్రవారం రోజు కరీంనగర్ పోలీస్ కమిషనర్ అభిషేక్ మొహంతి ఆకస్మిక తనిఖీ చేసారు. పోలీస్ స్టేషన్ లో గల పెండింగ్ కేసులపై సమీక్ష చేసారు. వాటికి గల కారణాలు తెలుసుకుని త్వరితగతిన వాటిని పూర్తి చేయాలనీ సూచించారు. విసిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్ల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలని ప్రతి నెల వారికి సంబందించిన నూతన సమాచారం ఎప్పటికప్పుడు సేకరించి నమోదు చేసుకోవాల న్నారు. సైబర్ నేరాల బారిన పడకుండా పరిధి పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామ ప్రజల్లో అవగాహన పెంచాలని పెండింగ్ వారెంట్ల అమలు చేయాలన్నారు. గంజాయి రవాణా, అక్రమ ఇసుక రవాణా మరియు పి.డి.ఎస్. బియ్యం, పేకాట వంటి వాటిపై ఉక్కుపాదం మోపాలన్నారు. కొత్తపల్లి పోలీస్ స్టేషన్ ఎస్సై సాంబమూర్తి, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

### రైతుల డాటాను త్వరగా ఎంట్రీ చేయాలి



పెద్ద కొడప్గల్ (జనంసాక్షి): మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన వరి రైతుల సమాచార నమోదుని తహసిల్దార్ దశరథ్ పరిశీలించారు.త్వరగా తప్పులు లేకుండా రైతుల సమాచారాన్ని నమోదు చేయాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

# రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం



**మంథని,(జనంసాక్షి):**రైతుల సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందని కమాన్ పూర్ పిఏసిఎస్ చైర్మన్ ఇనగంటి భాస్కరరావు అన్నారు. కమాన్ పూర్ మండల కేంద్రంలోని పిఏసిఎస్ కార్యాలయం ముందు శుక్రవారం పలువురు బోనస్ పొందిన రైతులతో కలిసి రైతు పండుగ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన హామీలను ఆచరణలో అమలు చేస్తూ రైతుల మన్ననలు పొందుతుందన్నారు. ఇప్పటికే దాదాపు 80 శాతం మందికి రైతులకు రుణమాఫీ జరగగా త్వరలో మిగిలిన 20 శాతం మంది రైతులకు రుణమాఫీ చేసే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. సన్న రకాల ధాన్యాలకు క్వింటాలుకు రూ, 500 చొప్పున బోనస్ రైతులకు అందజేస్తూ వారికి అదనపు ఆదాయాన్ని సమకూరస్తుందన్నారు. రైతులకే కాకుండా కౌలు రైతులకు కూడ బోనస్ అందజేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మద్దతు ధరతో పాటు అదనంగా అందజేస్తున్న బోనస్ తో రైతులు ఆనంద పరవశం చెందుతున్నారన్నారు. పీఏసీఎస్ సీఈవో తిమ్మరాజు సంతోష్ కుమార్, బోనస్ పొందిన రైతులు, కౌలు రైతులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రోగులకు మెరుగైన సేవలు అందించాలి

- పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి(జనంసాక్షి):**వైద్యం కోసం ప్రభుత్వ ఆసుపత్రి లోకి వచ్చే రోగులకు మెరుగైన సేవలు అందించాలనిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శుక్రవారం పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రి లోని ఆయుష్మాన్ భారత్ ఓపి రిజిస్ట్రేషన్, కంటి శస్త్ర చికిత్సల థియేటర్, ల్యాబ్, జనరల్ వార్డు, ఆపరేషన్ థియేటర్, డెంటిస్ట్ విభాగం, ఫిజియో థెరపీ విభాగాలను కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ఆస్పత్రి ఎంట్రన్స్ వద్ద హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ తెలిపారు. ఫిజియోథెరపీ క్రింద ప్రతి రోజు 15 రోగులకు చికిత్స అందిస్తున్నామని, ఈ సంఖ్య రెట్టింపు చేసే దిశగా పనిచేయాలని కలెక్టర్ సూచించారు. ఆర్థోపెడిక్, ఆపరేషన్లు జరిగిన రోగులకు అవసరమైన ఫిజియోథెరపీ మన వద్ద జరిగే విధంగా చూడాలని, ఫిజియోథెరపీ ఆర్థోపెడిక్ విభాగాలు సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ తెలిపారు.ఈ తనిఖీల్లో జిల్లా కలెక్టర్ వెంట ఆర్.ఎం.ఓ రవీందర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



**జిల్లా ఆసుపత్రిలో వయోవృద్ధులకు ఫిజియో థెరపీసేవలు**

జిల్లా ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన ఉచిత వయోవృద్ధుల ఫిజియో థెరపీ సేవా కేంద్రం ను అవసరమైన ప్రజలు ఉపయోగించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి జిల్లా ఆసుపత్రి తనిఖీలో భాగంగా ఉచిత వయోవృద్ధుల ఫిజియో థెరపీ సేవా కేంద్రం ను ప్రత్యేకంగా పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ఆపరేషన్ జరిగిన వారికి, నడుం నొప్పి, మెడ నొప్పి, దీర్ఘకాలిక నొప్పులు బారిన పడిన వారు, పక్షవాతం, వెన్నపూస సమస్యలు, డిస్క్ సమస్యలు ఉన్నవారు ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన వయోవృద్ధుల ఫిజియో థెరపీ సేవా కేంద్రం ను ఉపయోగించుకోవాలని అన్నారు. ఆర్.ఎం.ఓ రవీందర్, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

**డిసెంబర్ 2 నుంచి టాస్క్ సెంటర్ లో టెక్నికల్ ట్రైనింగ్ బ్యాచ్**

జిల్లాలో ఏర్పాటు చేసిన టాస్క్ కేంద్రంలో మొదటి బ్యాచ్ శిక్షణ తరగతులు డిసెంబర్ 2 తారీఖు నుంచి ప్రారంభమవుతాయని, ఆసక్తిగల యువతీ యువకులు టాస్క్ రీజనల్ సెంటర్ లో క్లాసులకు హాజరు కావాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఒక ప్రకటనలో తెలిపారు.టాస్క్ అనేది పరిశ్రమకు నాణ్యమైన మానవ వనరులు, సేవలను అందించే లక్ష్యంతో పరిశ్రమలకు %డ% అకాడెమియా మధ్య సమన్వయాన్ని తీసుకురావడానికి తెలంగాణ ప్రభుత్వం రూపొందించిన లాభాపేక్ష లేని సంస్థ టాస్క్.పెద్దపల్లి రీజినల్ సెంటర్ లో డిసెంబర్ 2 నుండి బ్యాచ్ డిగ్రీ / బిటెక్ ఉత్తీర్ణులైన విద్యార్థిని విద్యార్థులు శిక్షణ కోసం పేరు నమోదు చేసుకొని, తరగతులకు హాజరు కావాలని టాస్క్ రీజినల్ హెడ్ సవీన్ రెడ్డి తెలిపారు.టాస్క్ ద్వారా 10 రోజులు సాఫ్ట్ స్కిల్స్ , ప్రోగ్రామింగ్ స్కిల్స్ పై శిక్షణ పూర్తి అయిన తరువాత ఉద్యోగ అవకాశాన్ని కల్పించడం జరుగుతుంది అని టాస్క్ ప్రతినిధులు తెలిపారు. మరిన్ని వివరాలకు సంప్రదించండి.తెలంగాణ అకాడమీ ఆఫ్ స్కిల్ అండ్ నాలెడ్జ్ - టాస్క్ పెద్దపల్లి (పాత జాగృతి మండల సమాఖ్య భవనం)9182117078,9395113738.

# పాకిస్థాన్‌లో భారత్ పర్యటించదు

## విదేశాంగ శాఖ కీలక ప్రకటన

- భారత మ్యాచ్‌లను తటస్థ వేదికల్లో నిర్వహించాలి
- ఐసీసీకి భారత క్రికెట్ నియంత్రణ మండలి సూచన



ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025 కోసం టీమిండియా.. పాకిస్థాన్ పర్యటనకు వెళ్లదని భారత విదేశాంగ శాఖ ప్రకటించింది. ఓవైపు ఛాంపియన్స్ ట్రోఫీ నిర్వహణపై ఐసీసీ సమావేశం జరుగుతున్న వేళ.. భారత విదేశాంగ శాఖ ప్రకటన చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఇప్పటికే పాకిస్థాన్‌లో పర్యటించలేమని, తమ మ్యాచ్‌లను తటస్థ వేదికల్లో నిర్వహించాలని ఐసీసీకి భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ) సూచించింది. భద్రతాపరమైన కారణాలతోనే పాక్‌లో పర్యటించలేమని స్పష్టం చేసింది. దాంతో హైబ్రిడ్ మోడల్‌లో టోర్నీని నిర్వహించేందుకు ఐసీసీ ప్రయత్నాలు చేస్తుండగా.. అందుకు పాకిస్థాన్ క్రికెట్ బోర్డు(పీసీబీ) అంగీకరించడం లేదు. ఈ క్రమంలోనే ఐసీసీ శుక్రవారం కీలక సమావేశం ఏర్పాటు చేసింది. టోర్నీ నిర్వహణపై మరికొద్ది గంటల్లో తుది నిర్ణయం తీసుకోనుంది. ఇంతలోనే పాక్‌కు భారత జట్టును పంపించలేమని భారత విదేశాంగ శాఖ స్పష్టం చేసింది. 'ఛాంపియన్స్ ట్రోఫీ కోసం పాకిస్థాన్‌లో పర్యటించే విషయంపై ఇప్పటికే బీసీసీఐ తమ ప్రకటనను విడుదల చేసింది. అక్కడ భద్రతాపరమైన సమస్యలు తలెత్తుతాయని ఆందోళన వ్యక్తం చేసింది. అందుకే భారత జట్టును పంపించలేమని పేర్కొంది. వీటన్నింటినీ పరిగణలోకి తీసుకున్నాం. కాబట్టి, టీమిండియా పాకిస్థాన్‌కు వెళ్లే అవకాశం లేదు.'అని భారత విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణ్‌ధీర్ జైశ్వాల్ పేర్కొన్నారు. మరోవైపు హైబ్రిడ్ మోడల్‌కు అంగీకరించవద్దని పీసీబీకి ఆ దేశ ప్రభుత్వం సూచించింది. అవసరమైతే టోర్నీ నుంచి తప్పుకోవాలని కూడా సలహా ఇచ్చినట్లు వార్తలు వచ్చాయి. ఒకవేళ ఐసీసీ హైబ్రిడ్ మోడల్‌కు పీసీబీ అంగీకరించకపోతే పాకిస్థాన్‌కు తీవ్ర నష్టం జరగనుంది.

# కొనసాగుతోన్న తిలక్ వర్మ జోరు



టీ20 క్రికెట్‌లో టీమిండియా యువ బ్యాటర్ తిలక్ వర్మ జోరు కొనసాగుతోంది. సౌతాఫ్రికా గడ్డపై వరుసగా రెండు శతకాలు నమోదు చేసిన ఈ హైదరాబాద్ బ్యాటర్.. ప్రతిష్టాత్మక దేశవాళీ టీ20 టోర్నీ సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలోనూ అదే జోరు కొనసాగిస్తున్నాడు. తొలి మ్యాచ్‌లోనే శతకం బాది పొట్టి ఫార్మాట్‌లోనే హ్యాట్రిక్ సెంచరీలు బాదిన తొలి బ్యాటర్‌గా తిలక్ వర్మ చరిత్రకెక్కిన విషయం తెలిసిందే. ఈ టోర్నీలో హైదరాబాద్ జట్టుకు సారథిగా వ్యవహరిస్తున్న తిలక్ వర్మ.. మేఘాలయతో జరిగిన తొలి మ్యాచ్‌లో 151 పరుగులతో చెలరేగాడు. బెంగాల్‌తో జరిగిన తదుపరి మ్యాచ్‌లో 57 పరుగులతో రాణించాడు. రాజస్థాన్‌తో 13 పరుగులే చేసి విఫలమైన తిలక్ వర్మ.. బిహార్‌తో తాజాగా జరిగిన మ్యాచ్‌లో అజేయ హాఫ్ సెంచరీతో చెలరేగాడు. సౌతాఫ్రికా గడ్డపై అందుకున్న ఫామ్‌ను కొనసాగిస్తున్నాడు. విధ్వంసకర బ్యాటింగ్‌తో ఐపీఎల్ 2025 సీజన్‌కు ముందు ప్రత్యర్థి జట్లను హెచ్చరిస్తున్నాడు. తిలక్ వర్మను ముంబై ఇండియన్స్ రూ.8 కోట్లకు రిటైన్ చేసుకున్న విషయం తెలిసిందే. బిహార్‌తో తాజాగా జరిగిన మ్యాచ్‌లోనూ హైదరాబాద్ 9 వికెట్ల తేడాతో గెలుపొందింది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన బిహార్.. నిర్ణీత 20 ఓవరల్లో 9 వికెట్లకు 118 పరుగులు చేసింది. హైదరాబాద్ బౌలర్లలో రవి తేజ(4/26) నాలుగు వికెట్లతో సత్తా చాటగా.. సీవీ మిలింద్, అజయ్ దేవ్ గౌడ్ రెండేసి వికెట్లు పడగొట్టారు. నితిన్ సాయి యాదవ్‌కు ఓ వికెట్ దక్కింది. అనంతరం హైదరాబాద్ 12.3 ఓవర్లలో వికెట్ నష్టానికి 119 పరుగులు చేసి ఘన విజయాన్నందుకుంది. ఓపెనర్ తన్మయ్ అగర్వాల్(8) విఫలమైనా.. రోహిత్ రాయుడు(33 బంతుల్లో 7 ఫోర్లు, సిక్స్‌తో 56 నాటౌట్), తిలక్ వర్మ(31 బంతుల్లో ఫోర్, 4 సిక్స్‌లతో 51 నాటౌట్) అజేయ హాఫ్ సెంచరీలతో రాణించారు. ఈ టోర్నీలో గ్రూప్-ఏలో ఉన్న హైదరాబాద్.. 4 మ్యాచ్‌లకు రెండు గెలిచి రెండు ఓడి నాలుగో స్థానంలో కొనసాగుతోంది.

# రెండో టెస్టుకు శుభమన్ గిల్ రెడీ !

కాన్‌బెరా: ఇండియన్ ఓపెనింగ్ బ్యాటర్ శుభమన్ గిల్.. మళ్లీ బ్యాట్ పట్టాడు. కాన్‌బెరాలో ఇవాళ ప్రాక్టీస్ సెషన్‌లో పాల్గొన్నాడు. ఇటీవల అతనికి బొటన వేలుకు గాయం అయ్యింది. ఆ గాయం నుంచి అతను కోలుకున్నాడు. గాయం వల్ల పెర్త్‌లో జరిగిన తొలి టెస్టుకు అతను దూరం అయ్యాడు. అయితే ఇవాళ ప్రాక్టీస్‌లో పాల్గొనడం వల్ల.. అతను రెండో టెస్టులో ఆడే అవకాశాలు ఉన్నట్లు కనిపిస్తోంది. తొలి టెస్టులో 295 రన్స్ తేడాతో భారత్ నెగ్గడం వల్ల.. గిల్ అవసరం పెద్దగా తెలియలేదు. ప్రాక్టీస్ సెషన్‌లో యశ్ దయాల్, ఆకాశ్ దీప్ బౌలింగ్‌లో గిల్ ప్రాక్టీస్ చేశాడు. శనివారం నుంచి కాన్‌బెరాలో ఆస్ట్రేలియా ప్రైమ్‌మినిస్టర్స్ లెవన్ జట్టుతో భారత్ తలపడనున్నది. గిల్ గైర్హాజరీలో దేవదత్ పడిక్కల్.. అతని స్థానంలో ఫస్ట్ టెస్టులో ఆడాడు. కానీ పడిక్కల్ భారీ స్కోరు చేయడంలో విఫలం అయ్యాడు. ఒకవేళ రెండో టెస్టుకు గిల్ సిద్దమైతే, అప్పుడు బ్యాటింగ్ పొజిషన్స్‌లో మార్పులు జరిగే అవకాశాలు ఉన్నాయి. ఫస్ట్ టెస్టులో ఓపెనర్‌గా రాహుల్ కొంత వరకు రాణించాడు.

కానీ పెర్త్ టెస్టుకు కెప్టెన్ రోహిత్ శర్మ గైర్హాజరు కావడంతో.. ఇప్పుడు రెండో టెస్టులో ఆ ప్లేస్ కీలకం కానున్నది. జైస్వాల్‌తో రోహిత్ ఓపెనింగ్ చేసే ఛాన్సు ఉన్నది. ఇక వన్‌డౌన్‌లో రాహుల్ వస్తాడనుకుంటున్నారు. అదే జరిగితే గిల్ అయిదో స్థానంలో బ్యాటింగ్ చేయాల్సి వస్తుంది.

# అశ్విన్, జడేజా అలకబూనారా..

ముంబై: పెర్త్ వేదికగా ఆస్ట్రేలియాతో జరిగిన తొలి టెస్టులో సీనియర్ ప్లేయర్లు అశ్విన్ రవిచంద్రన్, రవీంద్ర జడేజా లేకుండానే ముగించారు. దీంతో సెలక్టర్ల వైఖరిపై వీరిద్దరూ కోపంగా న్నారని ఆ మధ్య వార్తలు పుట్టుకొచ్చాయి. సీనియర్లైన తమను పక్కన పెట్టి వాషింగ్టన్ సుందర్ కు తుది జట్టులో అవకాశం కల్పించడపై వీరు అసహనం వ్యక్తం చేసినట్టు వార్తలు వచ్చాయి. తాజాగా ఈ విషయంపై టీమ్ ఇండియా అసిస్టెంట్ కోచ్ అభిషేక్ నాయర్ క్లారిటీ ఇచ్చారు. క్యాన్ బెర్రాలో రెండు రోజుల పాటు జరగనున్న పింక్ బాల్ టెస్టు మ్యాచ్ కు ముందు అభిషేక్ నాయర్ విలేకరుల సమావేశంలో పలు ప్రశ్నలకు సమాధానమిచ్చారు. టీమిండియా చర్య అశ్విన్, జడేజాలకు కోపం తెప్పించిందా అనే ప్రశ్నపై వివరణ ఇస్తూ ఆ ఇద్దరికీ అసలేమాత్రం గర్వం లేదని తెలిపారు. ఇలాంటి పరిస్థితుల్లో జట్టు ప్రయోజనాలన్ను తప్ప మరే ఆలోచన చేయరన్నారు. అలాంటి ఆటగాళ్లు దొరకడం తమ అదృష్టం అంటూ వ్యఖ్యానించాడు. ఎలాంటి పరిస్థితుల్లోనైనా జట్టు అవసరాల గురించే ప్లేయర్లు ఆలోచిస్తారన్నారు.

జట్టులో సీనియర్ ఆటగాళ్లు ఉన్నా వారు మన పరిస్థితులను అర్థం చేసుకోలేనప్పుడు అది చాలా కష్టంగా మారుతుంది. జడ్డూ, అశ్విన్ లాంటి తెలివైన ఆటగాళ్లు మాకున్నారు. గౌతం భాయ్ నమ్మినదాన్నే టీమ్ మొత్తం అనుసరిస్తుంది. ప్రస్తుతం మాకు ఎలాంటి సాయం కావాలన్నా చేస్తున్నారనే విషయం చాలా సంతోషంగా ఉంది. ఎలా గెలవాలనే విషయంపైనే మా ఆటగాళ్ల ఫోకస్ మొత్తం ఉంటుందన్నారు.

అశ్విన్, జడేజాలను రంగంలోకి దింపాలని జట్టు కెప్టెన్ జస్ప్రీత్ బుమ్రా నిర్ణయం తీసుకున్నాడు. అలాంటి పరిస్థితుల్లో ఈ ఇద్దరు బౌలర్లు లేకపోవడంతో వాషింగ్టన్ సుందర్ జట్టులోకి వచ్చాడు. అశ్విన్ జడేజా చివరిసారిగా జనవరి 2021లో గాబా టెస్టులో ఆడిన సంగతి తెలిసిందే. జడేజాకు ఫ్రాక్చర్ కాగా, అశ్విన్‌కు వెన్ను నొప్పి కారణంగా జట్టుకు దూరమయ్యాడు. అశ్విన్ టెస్టుల్లో 3474 పరుగులు, 470 వికెట్లు తీశాడు. జడేజా 3235 పరుగులు చేశాడు. ఇలాంటి పరిస్థితుల్లో అడిలైడ్ టెస్టులో టీమిండియా ఏ కాంబినేషన్లో ఆడుతుందో చూడాలి.




# గుండెపోటుతో మైదానంలోనే క్రికెటర్ మృతి



పుణె: ఓ క్రికెటర్ గుండెపోటు రావడంతో.. మైదానంలోనే కుప్పకూలి ప్రాణాలు వదిలాడు. ఈ ఘటన పుణెలో జరిగింది. నగరంలోని గర్వారి స్టేడియంలో గురువారం జరిగిన మ్యాచ్‌లో.. ఈ ఘటన చోటుచేసుకున్నది. 35 ఏళ్ల బ్యాటర్ ఇమ్రాన్ పటేల్ అకస్మాత్తుగా గుండె నొప్పితో కుప్పకూలాడు. ఓపెనర్‌గా వెళ్లి బ్యాటింగ్ చేస్తున్న సమయంలో.. ఇమ్రాన్ పటేల్ తన ఛాతిలో నొప్పి వస్తున్నట్లు పేర్కొన్నాడు. అంపైర్లకు ఆ విషయాన్ని చెప్పాడు. ప్లేయర్లు కొంత సేపు ఆట నిలిపివేశారు. ఆ తర్వాత మైదానం బయటకు వెళ్తున్న సమయంలో అతను కుప్పకూలాడు. హుటాహుటిన అతన్ని ఆస్పత్రికి తీసుకెళ్లారు. కానీ అప్పటికే ఇమ్రాన్ పటేల్ మృతిచెందినట్లు డాక్టర్లు నిర్ధారించారు. మ్యాచ్‌ను లైవ్ స్ట్రీమ్ చేస్తున్న నేపథ్యంలో.. ఆ ఘటన కెమెరాలకు చిక్కింది. బ్యాటర్ ఇమ్రాన్ పటేల్ కిందపడిపోగానే, ప్లేయర్లు అందరూ అతని వైపు పరుగులు తీశారు. గుండెపోటుతో మృతిచెందిన ఇమ్రాన్‌కు ఎటువంటి ఆరోగ్య సమస్యలు లేవని తోటి జట్టు సభ్యులు వెల్లడించారు. ఆల్‌రౌండర్ అయిన అతను చాలా ఫిట్‌గా ఉంటాడని తెలిపారు. ఏ కారణం చేత అతనికి కార్డియాక్ అరెస్టు అయినట్లు స్పష్టంగా తెలియదు. ఇమ్రాన్ పటేల్‌కు భార్య, ముగ్గురు కూతుళ్లు ఉన్నారు. ఇమ్రాన్‌కు తన ఏరియాలో మంచి గుర్తింపు ఉన్నది. అతనికి ఓ క్రికెట్ జట్టు ఉన్నది. రియల్ ఎస్టేట్ బిజినెస్‌లో కూడా ఉన్నాడతను. ఓ జ్యూష్ షాపును కూడా నడిపిస్తున్నాడు.

# సల్మాన్ నిజార్ అద్భుత ఇన్నింగ్స్




కేరళ తరపున ఆడుతున్న సంజూ శాంసన్ దేశవాళీ టీ20 టోర్నీ సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో ముంబైపై ఓడిపోయాడు. నవంబర్ 29న హైదరాబాద్‌లో జరిగిన ఈ మ్యాచ్‌లో 4 పరుగులు మాత్రమే చేసి పెవిలియన్‌కు చేరుకున్నాడు. ఐపీఎల్ మెగా వేలంలో అమ్ముడుపోకుండా నిలిచిన శార్దూల్ ఠాకూర్ చేతిలో చిక్కి పెవిలియన్ చేరాడు. ఠాకూర్ తొలి ఓవర్‌లోనే శాంసన్‌ను బౌల్డ్ చేశాడు. శాంసన్ తక్కువ పరుగులకే పెవిలియన్ చేరిన తర్వాత.. అతని సొంత జట్టు సల్మాన్ నిజార్ అద్భుత ఇన్నింగ్స్‌తో ఘన విజయం సాధించింది. అతను కేవలం 49 బంతుల్లో 202 స్ట్రైక్ రేట్‌తో 99 పరుగులు చేశాడు. ఈ సమయంలో, అతను 8 సిక్సర్లు, 5 ఫోర్లు కొట్టాడు. అతని బలమైన బ్యాటింగ్ కారణంగా కేరళ జట్టు 234 పరుగుల భారీ స్కోరు చేయగలిగింది.ముంబైపై బ్యాట్‌తో విధ్వంసం సృష్టించిన 27 ఏళ్ల సల్మాన్ నీజర్ ఐపీఎల్ మెగా వేలంలో అమ్ముడుపోలేదు. అతను తన బ్రేస్ ధరను కేవలం రూ. 30 లక్షల వద్ద ఉంచాడు. అయినప్పటికీ, అతని కోసం ఏ జట్టు కూడా వేలం వేయలేదు. ఇప్పుడు సల్మాన్ తన ప్రదర్శనతో అందరికీ సమాధానం చెప్పాడు. కేరళ జట్టు 3.5 ఓవర్లలో 40 పరుగుల స్కోరు వద్ద రెండు వికెట్లు కోల్పోయింది. ఆ తర్వాత, అతను 4వ నంబర్‌లో బ్యాటింగ్‌కి వచ్చాడు. రోహన్ కున్నుమ్మల్‌తో కలిసి తదుపరి 13 ఓవర్లలో 140 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. ఈ భాగస్వామ్యంలో, రోహన్ 181 స్ట్రైక్ రేట్‌తో 48 బంతుల్లో 87 పరుగులు చేయడం ద్వారా కీల సహకారం అందించాడు. 7 సిక్సర్లు, 5 ఫోర్లు కొట్టాడు. అతను ఔట్ తర్వాత కూడా, సల్మాన్ దూకుడు ప్రదర్శించాడు. అజేయంగా 99 పరుగులు చేశాడు. దీనికి సమాధానంగా, ముంబై జట్టు 191 పరుగులకే ఆలౌటైంది. కేరళ 43 పరుగుల తేడాతో సులభంగా విజయం సాధించింది. ఐపీఎల్‌లో అమ్ముడుపోని అజింక్యా రహానే అద్భుతంగా బ్యాటింగ్ చేసి 35 బంతుల్లో 68 పరుగులు చేశాడు. అయితే, అతని ఇన్నింగ్స్ ముంబైకి పని చేయలేదు. అతనితో పాటు శ్రేయాస్ అయ్యర్, పృథ్వీ షాలు కూడా తమ ప్రయత్నం చేశారు. ముంబైకి ఓపెనింగ్ బాధ్యతలు పృథ్వీ షా తీసుకున్నాడు. 235 పరుగుల ఛేదనకు వచ్చిన షా.. 13 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్సర్ల సాయంతో 23 పరుగులు చేశాడు. ముంబైకి తుఫాను ఆరంభం ఇచ్చి ఔట్ అయ్యాడు. మెగా వేలంలో అతను కూడా అమ్ముడుపోకుండా మిగిలిపోయిన సంగతి తెలిసిందే. ఐపీఎల్ 2025లో రెండవ అత్యంత ఖరీదైన ఆటగాడు అయిన శ్రేయాస్ అయ్యర్ 18 బంతుల్లో 32 పరుగులు చేసిన తర్వాత అబ్దుల్ బాసిత్‌కు బలి అయ్యాడు.

# భయపెడుతున్న ఎలక్ట్రానిక్ వేస్టేజ్ ఇంజనీరింగ్

## అంతర్జాతీయ సమావేశంలో పలువురు వక్తలు



**ఖైరతాబాద్, నవంబర్ 29 (జనం సాక్షి) :** ఈ వెస్ట్ మేనేజ్ మెంట్ లో గత మూడు దశాబ్దాలుగా చేసిన పరిశోధనలో 2022 చివరి నాటికి ప్రపంచంలో 66 బిలియన్ టన్నుల ఈ వెస్ట్ ఉత్పత్తి కాగా, ఇం దులో 31 బిలియన్ టన్నుల మెటల్స్, 21 బిలియ న్ టన్నుల ప్లాస్టిక్ వేస్టేజ్ మరొక 14 బిలియన్ టన్నుల మెటీరియల్స్ వెస్టేజ్ ఉందని, ఏటా 2.6 మిలియన్ టన్నుల ఎలక్ట్రానిక్ వెస్టేజ్ ఉత్పత్తి కావడం వలన భూమి, సముద్రాలూ, నదులు, చెరు వులు అన్నీ కూడా కలుషితం అవుతున్నాయని వచ్చే రెండవ తరానికి ఈ వేస్టేజ్ తప్ప మనం భూమి మీద పండించే ఆహార పదార్థాలు ఏమీ ఉండవని డాక్టర్ భక్తియార్ చౌదరి అన్నారు. గచ్చి బౌలి లోని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ అఫ్ ఇండియాలో ఇన్నోవేషన్స్ ఇన్ ఇంజనీరింగ్ టెక్నాలజీ మీద రెండు రోజులుగా జరుగుతున్న అంతర్జాతీయ సమావేశంలో డాక్టర్ భక్తియార్ మాట్లాడుతూ ప్రపంచానికి ఎలక్ట్రానిక్ డివైసెస్ ద్వారా జరుగుతు న్న నష్టం అపారంగా ఉందన్నారు.ఇందుకోసం గ్రీన్ కల్టివేషన్ మాత్రమే భవిష్యత్ తరాన్ని కాపాడుతుందని డాక్టర్ భక్తియార్ చౌదరి అన్నారు, ఇటీవలి లెక్కల ప్రకారం ఇండియాలో 1.2 బిలియన్ మొబైల్ ఫోన్లు ఉన్నాయని, వీటిలో 69 బిలియన్లు స్మార్ట్ ఫోన్లు కాగా, ప్రపంచం మొత్తంలో మొబైల్ ఫోన్ల వినియోగం ఇండియాలోనే ఎక్కువగా ఉందన్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర మినరల్ డెవ లప్ మెంట్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ బివిఆర్ సుశీల్ కుమార్, కాలేజ్ డైరెక్టర్ డాక్టర్ జి, రామేశ్వర్ రావు హాజరైన ఈ కార్యక్రమంలో డీప్‌సీ మైనింగ్‌పై డాక్టర్ వి.బలరాం, నేవిగేటింగ్ పై డాక్టర్ ఆర్. ఎన్.శుక్లా, వాటర్ క్వాలిటీస్ పై డాక్టర్ హరి సర్వో త్తమ్, జియో స్పెషియల్ పై డాక్టర్ గుమ్మలూరి కృష్ణ, పర్యావరణంపై ప్రో.జయ కుమార్, క్వాలిటీ ఎయిర్ పై డాక్టర్ టివి.రజనీకాంత్, వాటర్ డిస్ట్రి బ్యూషన్ నెట్ వర్క్ పై డాక్టర్ ఎస్ఎం.పూజ, రిమోట్ సెన్సింగ్‌పై డాక్టర్ హరి ప్రసాద్, ఆటోమేషన్‌పై డా. కె.శ్రీనివాస్, ఇన్నోవేషన్స్ ఇన్ మైనింగ్ పై డాక్టర్ మహేష్ కుమార్, ఎలెక్ట్రిక్ వెహికల్స్ పై మౌనికశ్రీ, ఇండస్ట్రియల్ ఫ్లోర్స్ పైపి.నవీన్ భూగ ర్భ జలాల కలుషితంపై డాక్టర్ వి.రామకృష్ణ, ఎనర్జీ పవర్ పై మౌనిక చక్రవర్తి, ఇంకా డాక్టర్ ఉమాపతి, డా.ప్రణీత్ రావు, డాక్టర్ రమేష్ కన్నెగంటి, అమర్ నాథ్, విద్యాసాగర్, ప్రశాంత్, కృష్ణ మోహన్ రావు, లక్ష్మి కాంత రావు పాల్గొన్నారు.

# వీఆర్వోల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయ్యాలి

## తెలంగాణ వీఆర్వోల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉపేంద్ర రావు



శామీర్ పేట్ (జనంసాక్షి ): తెలంగాణ గ్రామ రెవెన్యూ అధికారుల సంక్షేమ సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో డిసెంబర్ ఒకటో తేదీన తూంకుంట మున్సిపాలిటీలోని మొగుళ్ల వెంకటరెడ్డి గార్డెన్ లో జరిగే వీఆర్వోల ఆత్మీయ సమ్మేళనంకు రాష్ట్రంలోని వీఆర్వోలు భారీగా తరలిరావాలని తెలంగాణ గ్రామ రెవెన్యూ అధికారుల సంక్షేమ సంఘం రాష్ట్ర కమిటి అధ్యక్షులు గరికె ఉపేంద్ర రావు పిలుపు నిచ్చారు. శుక్రవారం తుంకుంట మున్సిపాలిటీలోని మొగుళ్ళ వెంకట్ రెడ్డి ఫంక్షన్ హలులో మీడియా సమావేశం లో వీఆర్వోల రాష్ట్ర అధ్యక్షులు ఉపేంద్ర రావు మాట్లాడుతూ..కేసీఆర్ ప్రభుత్వం తీసుకువచ్చిన జీఓఎంఎస్ నెంబర్ 29 ద్వారా వీఆర్వో వ్యవస్థ రద్దు చేసి మా బతుకులను బుగ్గిపాలు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం తీసుకున్న అశాస్త్రీయమైన విధానాల వలన 178 మంది వీఆర్వోలు మృతి చెందారనీ, ఇవన్నీ గత ప్రభుత్వ హత్యలేనని ఆరోపించారు.ఈ ప్రభుత్వం పైన అపార విశ్వాసం ఉందని,తెలంగాణ రాష్ట్రం లోని 5139 మంది వీఆర్వోలను ఎటువంటి షరతులు లేకుండా రెవెన్యూ శాఖలో సర్దుబాటు చేయ్యాలని పే ప్రొటక్షన్ సర్వీస్ ప్రొటక్షన్ కల్పించాలని తెలంగాణ గ్రామ రెవెన్యూ అధికారుల సంక్షేమ సంఘం రాష్ట్ర కమిటి అధ్యక్షులు గరికె ఉపేంద్ర రావు డిమాండ్ చేశారు. వీఆర్వో, వీఆర్ఏల అందరిని తిరిగి ఆప్షన్ పద్దతిలో రెవెన్యూ శాఖలోకి సర్దుబాటు చేయ్యాలనీ, కామన్ సీనియారిటీ ద్వారా పదోన్నతులు కల్పించాలని ఆయన మీడియా ద్వారా ప్రభుత్వానికి విన్నవించారు. డిసెంబర్ ఒకటో తేదిన తూంకుంట గ్రామంలోని మొగుళ్ల వెంకటరెడ్డి గార్డెన్ లో జరిగే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రెవిన్యూ ఉద్యోగుల జే ఎ సి అధ్యక్షులు లచ్చిరెడ్డి విచేస్తున్నందున బహిరంగ సభను వీఆర్వోలు విజయవంతం చెయ్యాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు పీవీ మోహన్,మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షులు దేశ్ పాండే ప్రకాష్ రావు,కామారెడ్డి జిల్లా అధ్యక్షులు దుబాసి మాణిక్యం,జిల్లా నాయకులు కనకాల సత్యం, ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు టిఎంఎం కిషోర్ కుమార్, మేడ్చల్ జిల్లా నాయకులు మన్నె నగేష్, ఇ లక్ష్మణ రాజు,తదితరులు పాల్గొన్నారు.

# నాటి ఉద్యమ స్మృతులు నేటి తరానికి తెలియాలి

- దీక్షా చేపట్టి తెలంగాణ సమాజాన్ని ఏకం చేసిన రోజును మరువద్దు
- కేసీఆర్ దీక్షతోనే తెలంగాణ రాష్ట్రం వచ్చింది
- దీక్షతో ప్రాణాలను పణంగా పెట్టిన కేసీఆర్
- మాజీ మంత్రి, ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్





**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** నాటి ఉద్యమ స్మృతులు నేటి తరానికి తెలియాల్సిన అవసరం ఉందని, దీక్షా చేపట్టి తెలంగాణ సమాజాన్ని ఏకం చేసిన రోజును ఎవరు మరువద్దని, కేసీఆర్ దీక్షతోనే తెలంగాణ రాష్ట్రం వచ్చిందని మాజీ మంత్రి, ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్ అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాకేంద్రంలో శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ఆధ్వర్యంలో దీక్ష దివాస్ కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ తల్లి, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో మాజీమంత్రి సత్యవతి రాథోడ్ పాల్గొని మాట్లాడుతూ నాలుగు కోట్ల మంది తెలంగాణ ప్రజల ఆకాంక్ష మేరకు టీఆర్ఎస్ పార్టీని కేసిఆర్ స్థాపించి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం తగినరీతిలో అన్ని వర్గాల వారితో కలిసి ఉద్యమం చేపట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడం జరిగిందని అన్నారు. అంతేకాక చివరి క్షణంలో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా, దీక్ష చేపట్టి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును సాకారం చేసిన మహనీయుడు కేసీఆర్ అని కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం రాష్ట్రంలో 10 సంవత్సరాల పాటు అధికారంలోకి వచ్చి రాష్ట్ర అభివృద్ధికి నిరంతరం పాటుపడి రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్లాడని పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ భూపాలపల్లిని ప్రొఫెసర్ జయశంకర్ సార్ పేరుతో జిల్లాగా ఏర్పాటు చేసి ఈ ప్రాంతాన్ని ఎంతగానో అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లడం జరిగిందని అన్నారు. సింగరేణి ప్రాంతంలో ఏనాడు కనివిని ఎరుగని విధంగా అన్ని రంగాలలో ముందుకు తీసుకోవడం జరిగిందని అన్నారు. ఉద్యమ ఆకాంక్షతో ఏర్పడిన టిఆర్ఎస్ పార్టీని కేసీఆర్ తనదైన రీతిలో ముందుకు నడుపుతూ ఉమ్మడి జిల్లాలను 33 జిల్లాలుగా విభజించి అన్ని జిల్లాలను అభివృద్ధి చేసి ప్రజలకు పాలన చేరువచేసిన మహానుభావుడు అని చెప్పారు. తెలంగాణ తెచ్చిన కేసీఆర్ ను ఎవరైనా విమర్శిస్తే వారికి పుట్టగతులు ఉండవని ఈ సందర్భంగా పేర్కొన్నారు. తెలంగాణ దీక్ష దివాస్ కార్యక్రమంలో పెద్ద ఎత్తున బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు పాల్గొనగా ఉద్యమ పాటలతో హోరెత్తించారు.

దీక్ష దివాస్‌లో జరిగిన తీరుతెన్నులు ఉద్యమ తీరును ఫోటోల రూపంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ అర్బన్ అధ్యక్షుడు కటకం జనార్ధన్, మహిళా అర్బన్ అధ్యక్షురాలు తిరుపతమ్మ, మున్సిపల్ చైర్ పర్సన్ వెంకటరాణి, వైస్ చైర్మన్ గండ్ర హరీష్ రెడ్డి, కౌన్సిలర్లు, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ కళ్ళెపు శోభ రఘుపతిరావు, మాజీ జెడ్పిటిసి లు గొర్రె సాగర్, జోరుక సదయ్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నరసింహ రావు, రూరల్ అధ్యక్షుడు పిన్ రెడ్డి రాజిరెడ్డి, నియోజకవర్గం లోని వివిధ మండలాల సర్పంచులు, ఎంపీపీలు, సొసైటీ చైర్మన్లు తదితర నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన పథకం కాకూడదు

# మిధ్యాహ్న భోజన పథకం

- మధ్యాహ్న భోజన ఏజెన్సీలకు బకాయిలు వెంటనే చెల్లించాలి
- నాణ్యమైన బియ్యం, సరుకులు సరఫరా చేయాలి
- బాలల హక్కుల సంక్షేమ సంఘం(బిహెచ్ఎస్ఎస్)



**హయత్ నగర్, నవంబర్ 29 (జనం సాక్షి) :** మధ్యాహ్న భోజన పథకంలో సరఫరా చేస్తున్న బియ్యం నాణ్యత సరిగా ఉండడం లేదు. ముక్కిపోయిన, రీసైక్లింగ్ చేసిన దొడ్డు బియ్యాన్ని సరఫరా చేస్తున్నారు. ఫలితంగా లక్క పురుగు, తెల్ల పురుగులు పట్టిన బియ్యాన్ని వండి పెడుతున్నారు. కోడిగుడ్లు చిన్నవిగా, నాణ్యత లేనివిగా ఉంటున్నాయి. మధ్యాహ్న భోజనము వండి పెట్టే ఏజెన్సీలకు సక్రమంగా బిల్లులు చెల్లించక పోవడం వల్ల వాళ్లు అప్పులు చేసి సరుకులు తెచ్చుకుంటున్నారు. ఆర్థిక ఇబ్బందులతో నాణ్యతలేని సరుకులు అగ్గువ ధరలో తెచ్చి వంటచేసి పెడుతున్నారు. ఉడికీ ఉడకని అన్నం పెట్టడం వలన తిన్న విద్యార్థులకు స్టమక్ అప్ సెట్ కావడం, అజీర్ణం కావడం తో కడుపునొప్పి, వాంతులు అవుతున్నాయి. సైకాలజీ ప్రకారం ఒకరిద్దరు వాంతులు చేసుకోగానే మిగతావారికి కూడా దాని ఎఫెక్ట్ తో వాళ్లకు కుడా వికారంతో వాంతులు చేసుకోవడం జరుగుతుంది. చిన్న చిన్న జాగ్రత్తలు తీసుకుంటే ఇబ్బందులు ఉండవు. మధ్యాహ్న భోజన ము వండే ప్రదేశం, వడ్డించే ప్రదేశం కూడా శుభ్రంగా ఉండేలా చూడాలి. ఇవన్నీ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పర్యవేక్షణ చేస్తే ఏజెన్సీ వారు కూడా బాధ్యతగా పనిచేస్తారు. మండల స్థాయిలోని అన్ని విద్యాసంస్థలు, పాఠశాలలు, హాస్టళ్లు, గురుకులాలు, కస్తూర్బా స్కూళ్ళు, ఆదర్శ పాఠశాలలను అన్నీ తహసీల్దార్, మండల విద్యాధికారి, మండల అభివృద్ధి అధికారులను బాధ్యులుగా చేసి పర్యవేక్షణా బాధ్యతలు అప్పగించాలని బాలల హక్కుల సంక్షేమ సంఘం (బిహెచ్ఎస్ఎస్) కోరుతుంది. మధ్యాహ్న భోజనం బియ్యం, వంట సరుకులు, పరిసరాలు అన్నీ ఆకస్మిక తనిఖీలు చేయాలనీ అప్పుడే ఏజెన్సీలు బాధ్యతగా వండి పెడుతారని బాలల హక్కుల సంక్షేమ సంఘం(బిహెచ్ఎస్ఎస్) రాష్ట్ర అధ్యక్షులు డా. గుండు కిష్టయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇంజమూరి రఘునందన్ తెలిపారు.

# హుజూర్‌నగర్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దుతాం

- ప్రయివేట్ కళాశాలలకు దీటుగా డిగ్రీ కళాశాలను తీర్చిదిద్దుతాం
- త్వరలో డిగ్రీ కళాశాల అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తాం
- డిగ్రీ, జూనియర్ కళాశాలల టాపర్ లకు గోల్డ్ మెడల్ అందిస్తాం
- రాష్ట్ర పౌర సరఫరాల, భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి




**హుజూర్‌నగర్, నవంబర్ 29 (జనంసాక్షి) :** హుజూర్ నగర్ నియోజకవర్గాన్ని రాష్ట్రంలో ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామని తెలంగాణ రాష్ట్ర పౌర సరఫరాల, భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కళాశాలలను సందర్శించి కళాశాలల మౌలిక వసతులు గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ నియోజకవర్గంలో విద్య, వైద్యం, కరెంటుతో సహా అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తామన్నారు. ప్రైవేట్ కళాశాలలకు దీటుగా హుజూర్ నగర్ డిగ్రీ కళాశాలను తీర్చిదిద్దుతాం అన్నారు. నిరుపేద విద్యార్థులకు విద్య అతి ముఖ్యమైనది. మంచి విద్యను అందిస్తే విద్యార్థులు జీవితంలో ఉన్నత లక్ష్యాలకు చేరుకుంటారు. డిగ్రీ కళాశాలలో నూతన క్లాస్ రూమ్స్, లైబ్రరీ, కంప్యూటర్ ల్యాబ్ సహా అన్ని మౌలిక సదుపాయాలను కల్పించాలని నా ఆకాంక్ష అన్నారు. ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కాలేజ్ లలో అన్ని గ్రూప్ లలో టాపర్ లకు గోల్డ్ మెడల్ అందిస్తాం అన్నారు. కాలేజికి అవసరమైన తరగతి గదులకు ఎస్టిమేట్ తయారు చేసి అందించాలని ఎడ్యుకేషన్ అధికారులను ఆదేశించారు. డిజిటల్ క్లాస్ రూమ్ కాంపౌండ్ వాల్ ఏర్పాటు కొరకు అందరితో చర్చించి నిర్ణయం తీసుకోవాలన్నారు. త్వరలో డిగ్రీ కళాశాల అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తామన్నారు. అభివృద్ధి కొరకు ఎస్టిమేట్ అందిస్తే ప్రభుత్వం నుండి నిధులు మంజూరయ్యేలా కృషి చేస్తామన్నారు. కాలేజి లో వాకింగ్ ట్రాక్, రన్నింగ్ ట్రాక్ ఏర్పాటు చేయాలి. బాయ్స్, గర్ల్స్ కొరకు సెపరేట్ టాయిలెట్ లను ఏర్పాటు చేయాలన్నారు. గ్రౌండ్ లో మంచి స్టేడియం ఏర్పాటు చేసేందుకు ప్రయత్నం చేస్తామన్నారు. మంచి క్వాలిటీ మెయింటైన్ చేసి ప్రభుత్వ కాలేజీల్లో విద్యార్థులను చేర్పించి విద్యార్థుల భవిష్యత్ కు బాటలు వేయాలి. నిరుపేద పిల్లలకు మంచి విద్యను అందించేందుకు కృషి చేస్తామన్నారు. డిజిటల్ క్లాస్ రూమ్, కాంపౌండ్ వాల్ ఏర్పాటు కొరకు అందరితో చర్చించి నిర్ణయం తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తేజస్ నందులాల్ పవర్, ఎస్పీ సన్ ప్రీత్ సింగ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు, ఆర్డీవో శ్రీనివాసులు, తాసిల్దార్ నాగార్జున రెడ్డి, మున్సిపల్ చైర్పర్సన్ గెల్లి అర్చనరవి, వైస్ చైర్మన్ సంపత్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు తన్నీరు మల్లికార్జున్, దొంతగాని శ్రీనివాస్ గౌడ్, గూడెపు శ్రీనివాస్, యరగాని నాగన్న గౌడ్, కస్తాల శ్రావణ్ కుమార్, కోల్లపూడి యోహాన్, కళాశాలల ప్రిన్సిపాల్ రామారావు, జానయ్య, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# మహిళలు, పిల్లల సంక్షేమానికి శుక్రవారం సభ





- ప్లాస్టిక్ నిషేధాన్ని ఈ సభ ద్వారా ప్రచారం చేయాలి
- రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

**కరీంనగర్ బ్యూరో, నవంబర్ 29 (జనంసాక్షి) :** కరీంనగర్ జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాల పరిధిలో ప్రతి శుక్రవారం నిర్వహిస్తున్న శుక్రవారం సభ మహిళలు, పిల్లల సంక్షేమానికి ఎంతో దోహదపడుతోందని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. చిగురు మామిడి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల జూనియర్ కళాశాల ప్రాంగణంలో నూతన అంగన్వాడి భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మంత్రి అనంతరం శుక్రవారం సభ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా అంగన్ వాడీ పిల్లలకు యూనిఫాం పంపిణీ చేశారు. బాల్య వివాహ్ ముక్త భారత్ పోస్టర్ ఆవిష్కరించి గర్భిణీలకు సీమంతం కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం మంత్రి పొన్నం మాట్లాడుతూ... ప్రతి మహిళా తన ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అప్పుడే కుటుంబం ఆరోగ్యంగా ఉంటుందని అన్నారు. గర్భిణీ, బాలింతల ఆరోగ్యం పట్ల శుక్రవారం సభలో చక్కటి అవగాహన కల్పిస్తున్నారని తెలిపారు. మహిళా సమస్యల పరిష్కారానికి ఈ సభ వేదికగా నిలుస్తోందని, ప్లాస్టిక్ నియంత్రించాలని నినాదాన్ని కూడా శుక్రవారం సభ ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లాలని జిల్లా కలెక్టర్ ను కోరారు. ప్రతి గ్రామంలో స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేయడం ద్వారా ప్లాస్టిక్ వినియోగానికి చెక్ పెడతామని తెలిపారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ గ్రామస్థాయిలో అధికారులందరి సమన్వయంతో గత ఆరు నెలలుగా ఈ శుక్రవారం సభ నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సభ ద్వారా గర్భిణీలు, బాలింతలు చిన్నారులు తీసుకోవాల్సిన ఆహారాన్ని సూచిస్తారని తెలిపారు. పిల్లలు ఎత్తుకు తగిన బరువు ఉండేలా అంగన్వాడి, ఆరోగ్యశాఖ సిబ్బంది ఎప్పటికప్పుడు సమన్వయంతో తల్లులకు తగు సూచనలు ఇస్తారని తెలిపారు. ఆరోగ్య మహిళ కార్యక్రమం ద్వారా మహిళలకు సుమారు రూ.50 వేలు ఖర్చయే 60 రకాల పరీక్షలను ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో నిర్వహిస్తున్నామని తెలిపారు. దీనివల్ల ప్రమాదకరమైన వ్యాధులను ముందే గుర్తించి నివారించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, ఆర్డీవో మహేశ్వర్, హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ అజరామర చరిత్రకు వీరోచిత సంతకం దీక్షాదివస్

- నేడు కేసీఆరే కావాలని అన్ని వర్గాల ప్రజలు కోరుకుంటున్నారు
- రేవంత్ రెడ్డి ప్రభుత్వం 9నెలల్లో ప్రజల విశ్వాసాన్ని కోల్పోయింది
- మాజీ ఎమ్మెల్సీ, దీక్ష దివస్ జగిత్యాల జిల్లా ఇంచార్జ్ మహమ్మద్ సలీం ఘాటు విమర్శలు




**జగిత్యాల, నవంబర్ 29 (జనంసాక్షి) :** తెలంగాణ గతిని మలుపు తిప్పిన ఘట్టం దీక్షా దివస్ అని, నేడు ఆనాటి ఉద్యమ చైతన్యాన్ని మరోసారి గుర్తుకు తెచ్చుకుందామని, తెలంగాణ అజరామర చరిత్రకు.. వీరోచిత సంతకం దీక్షా దివస్ అని మాజీ ఎమ్మెల్సీ మహమ్మద్ సలీం తెలిపారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో నిర్వహించిన దీక్ష దివస్ కార్యక్రమానికి బిఆర్ఎస్ రాష్ట్ర పార్టీ పరిశీలకుడిగా విచ్చేసిన మాజీ ఎమ్మెల్సీ మహమ్మద్ సలీం, జగిత్యాల జిల్లా టిఆర్ఎస్ అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ తో కలిసి ముందుగా ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి, తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం దీక్ష దివస్ కార్యక్రమాన్ని ఉద్దేశించి మహమ్మద్ సలీం మాట్లాడుతూ రాష్ట్ర స్వీయ రాజకీయ అస్తిత్వం కోసం.. దీక్షా దివస్ స్ఫూర్తిగా పునరంకితం అవ్వాలని పిలుపునిచ్చారు. తెలంగాణ గతిని మలుపు తిప్పిన ఘట్టం దీక్షా దివస్ అని చెప్పారు. నాటి ఉద్యమ చైతన్యాన్ని మరోసారి గుర్తుకు తెచ్చుకుందామని తెలిపారు. కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు దేశ రాజకీయ వ్యవస్థను ఒప్పించి మెప్పించి కుల మతాలకతీతంగా తెలంగాణ రాష్ట్రం కోసం ఏకం చేసిన ఘనత కేసిఆర్ కే దక్కుతుందన్నారు.

తెలంగాణలోని అధికార కాంగ్రెస్ ప్రభుత్వం పై మాజీ ఎమ్మెల్సీ సలీం తీవ్ర విమర్శలు చేశారు. కాంగ్రెస్ కబంధ హస్తాల నుంచి నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలను కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఇందుకోసం మరో సంకల్ప దీక్ష కూడా చేపట్టాల్సిన తరుణమాసన్నమైంది అన్నారు. తెలంగాణలోని అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్ పాలనలో అణచివేత భయాందోళనలకు గురవుతున్నారని ఆరోపించారు. రేవంత్ రెడ్డి పాలనలో ఉమ్మడి రాష్ట్రం నాటి నిర్బంధాలు మళ్లీ వచ్చాయని ఆరోపించారు. తొమ్మిది ఏళ్లలో టిఆర్ఎస్ పార్టీ పాలన తెలంగాణ రాష్ట్ర ప్రజల కోసం స్వర్ణ యుగమైతే, రేవంత్ రెడ్డి ప్రభుత్వం తొమ్మిది నెలల కాలంలో ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందని ఘాటుగా విమర్శించారు. హైదరాబాదును ప్రపంచ పటంలో అమెరికా లండన్ మాదిరిగా తీర్చిదిద్దిన ఘనత టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కే దక్కుతుందన్నారు. ఆటో డ్రైవర్ల నుంచి భవన నిర్మాణ కార్మికుల వరకు దారిద్రరేఖకు దిగువనున్న వారి నుంచి సంపన్న వర్గాల వరకు అన్ని వర్గాల ప్రజలు అణచివేత భయాందోళన గురవుతున్నారని విమర్శించారు. కేసీఆర్ ఇచ్చిన స్ఫూర్తితో నేడు మళ్ళీ బిజెపి, కాంగ్రెస్ పార్టీల మెడలు వంచాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఆనాడు వలస పాలకుల వివక్షపై స్వరాష్ట్రం కోసం తెలంగాణ పోరాటం చేశామని ఇప్పుడు మరో పోరాటం చేసేందుకు సిద్ధంగా ఉండాలన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో అసమర్ధ పాలన చేస్తుందని విమర్శించారు. కేసీఆర్ నామస్మరణ లేకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ఏమీటింగ్ జరగడం లేదని, రేవంత్ రెడ్డి ప్రతి సభలో కేసిఆర్ స్మరణ చేయడం తప్ప, ఆయన ప్రజలకు ఏంచేస్తాడో చెప్పడం లేదని దుయ్యబట్టారు. దీక్ష దివస్ లో జయప్రదం చేసిన ప్రతి ఒక్క కార్యకర్తకు కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి పడకేసిందని హామీలు నీటి మూటలు అయ్యాయని వాటిని ఎండగడతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జడ్పి మాజీ చైర్మన్ దావా వసంత సురేష్, జగిత్యాల పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షుడు గట్టు సతీష్ కుమార్, వివిధ మండలాల కార్యకర్తలు పార్టీ అన్ని విభాగాల బాధ్యులు, మండల పార్టీ, పట్టణ పార్టీ అధ్యక్షులు, బిఆర్ఎస్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# ఆర్ఎస్ ప్రవీణ్‌తో గురుకులాల్లో కుట్రలు

- ఫుడ్ పాయిజన్ దుష్ప్రచారపు ఘటనల్లో ఆర్ఎస్పీ పాత్ర
- ప్రభుత్వం సమగ్రంగా విచారిస్తోంది
- కేసీఆర్ కుటుంబంలోనే పదవుల కోసం గొడవలు
- టైం వచ్చినప్పుడు కేసీఆర్, కేటీఆర్ అరెస్టు ఖాయం
- మీడియాతో మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యలు



**హైదరాబాద్, నవంబర్ 29 (జనంసాక్షి) :** ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌తోగురుకులాల్లో సైకోరావు కేటీఆర్ కుట్రలు చేస్తున్నారని తెలంగాణ అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యానించారు. రాష్ట్రవ్యాప్తంగా గురుకులాల్లో ఫుడ్ పాయిజన్ అంటూ దుష్ప్రచారపు ఘటనల్లో ఆర్ఎస్పీ పాత్ర ఉందని మంత్రి చెప్పారు. ఈ విషయంపై తమకు అన్ని విషయాలు తెలుస్తున్నాయని, అందుకే, దీనిపై సమగ్రంగా విచారణ జరిపిస్తున్నామని వివరించారు. కుట్రలెన్ని చేసినా.. రాష్ట్రంలో ఐదేండ్లు రేవంతన్న పాలనే అంటూ ఉద్ఘాటించారు. తెలంగాణ ప్రజలు ఆశీర్వదిస్తే.. మరో పదేండ్లు కాంగ్రెస్ పాలనే అంటూ చెప్పుకొచ్చారు. ఇక బీఆర్ఎస్ పార్టీలో కవిత, హరీష్ ఏకమై, కేటీఆర్ ని పక్కనబెడుతున్నారనీ, కేటీఆర్‌తో పార్టీకి నష్టం జరుగుతున్నదనే భావనలో కేసీఆర్ ఉన్నారని చెప్పారు. ప్రస్తుతం కేసీఆర్ కుటుంబంలోనే పదవుల కోసం గొడవలు జరుగుతున్నాయని చెప్పారు. శుక్రవారం ఆమె డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో మీడియాతో మాట్లాడారు. మొన్న అసెంబ్లీ ఎన్నికల్లో అధికారం పోవడం.. నిన్న పార్లమెంట్ ఎన్నికల్లో మొత్తం బీఆర్ఎస్ తుడిచిపెట్టుకపోవడంతో సైకోరావు కేటీఆర్ పిచ్చిపట్టినట్టు ప్రవర్తిస్తున్నాడని మంత్రి విమర్శించారు. రేవంత్ రెడ్డి ప్రజా పాలనపై బురద జల్లే కుట్రలో భాగంగా రాష్ట్ర ప్రజలకు లేని పోని అపోహలు కల్పిస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం మంచి చేస్తుంటే, కేటీఆర్ తన పెయిడ్ సోషల్ మీడియాతో ప్రభుత్వానికి చెడ్డ పేరు వచ్చేలా కుటీల యత్నాలు పన్నుతున్నారని విమర్శించారు. వాంకిడి ఘటనలో చనిపోయిన విద్యార్థి శైలజ మరణం బాధాకరం అని, ఆమె మరణం తర్వాత కుటుంబానికి రూ. రెండు లక్షల పరిహారం, ఒక ఇందిరమ్మ ఇల్లు, ఇంట్లో ఒకరికి ఉద్యోగం ఇస్తున్నామని చెప్పారు. అయినా, గురుకుల విద్యార్థిని మరణాన్ని రాజకీయ లబ్ధి కోసం ఉపయోగించుకోవాలని చూస్తున్నారని మంత్రి ఆగ్రహించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇది మొదటి ఇన్సిడెంట్ అని, అయినా తమకు ఈ అంశంలో చాలా బాధ ఉందని మంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. నిమ్స్ ఆసుపత్రిలో ఆ అమ్మాయికి స్పెషల్ ట్రీట్ మెంట్ ఇచ్చామని, అయినా, ఆ అమ్మాయి చనిపోవడం బాధాకరం అన్నారు. అసలు బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఇలాంటి ఘటనలు జరిగితే ఎవరినైనా ఆదుకున్నారా? ఒక్కసారైనా బాధిత కుటుంబాలను పరామర్శించారా? అని మంత్రి సురేఖ నిలదీశారు. అంత బాధ మీకుంటే ఆ అమ్మాయి కుటుంబానికి సైకోరావు ఒక కోటి రూపాయలు ఇవ్వాలని సూచించారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ హయాంలో జరుగుతున్న ప్రగతిని ఓర్వలేక గురుకులాలలో ఫుడ్ పాయిజన్ వెనుక ఒక అదృశ్య శక్తి పనిచేస్తుందని మంత్రి కొండా సురేఖ అనుమానం వ్యక్తం చేశారు. ఈ అంశంపై పూర్తి స్థాయి విచారణ చేస్తున్నామని స్పష్టం చేశారు. వికారాబాద్ లగచర్లలో కలెక్టరును మర్డర్ చేయాలని చూశారని అన్నారు.

ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కోట్ల రూపాయలు దుర్వినియోగం చేశారని పేర్కొన్నారు. గతంలో ఆయనపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే బాల్క సుమన్, గ్యాదరి కిషోర్ లు స్వయంగా అసెంబ్లీలోనే ఫిర్యాదు చేశారని గుర్తు చేశారు. రూ. 99 కోట్ల టెండర్లు ప్రభుత్వ అనుమతి లేకుండా ఖర్చు చేశారని, అందులో పెద్ద ఎత్తున అవకతవకలు జరిగినట్టు సురేఖ వ్యాఖ్యానించారు. గురుకులాల్లో అవినీతిపై లోతుల్లోకి వెళ్లి ఆరా తీస్తున్నామన్నారు. ఇక మంత్రి కేటీఆర్ అరెస్ట్.. అరెస్ట్ అంటూ నిద్రలో కలవరిస్తున్నాడని,ఎవరికి సమయం వస్తే వాళ్ళు అప్పుడు అరెస్ట్ అవుతారని మంత్రి సురేఖ చెప్పారు. ఆయన చెల్లె కి సమయం వచ్చినప్పుడు ఆమె అరెస్ట్ కాలేదా అని వ్యాఖ్యానించారు. ఇక కేటీఆర్ కి పిచ్చి ముదిరిందని, మంచి సైక్రియా టిస్ట్ కు చూపించుకోవాలని సలహానిచ్చారు.

## కేసీఆర్ పోరాటం ఎప్పటికీ గుర్తుండిపోతుంది

- ఎర్రబెల్లి దయాకర్‌రావు



**హైదరాబాద్, నవంబర్ 29 (జనంసాక్షి) :** కేసీఆర్ పోరాటం ఎప్పటికీ గుర్తుండిపోతుందని, తెలంగాణ ఉద్యమ చరిత్రను మలుపు తిప్పిన రోజు అని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. ప్రత్యేక రాష్ట్రం కోసం ప్రాణాలను ఫణంగా పెట్టిన వ్యక్తి కేసీఆర్ అని తెలిపారు. తెలంగాణను అద్భుతంగా అభివృద్ధి చేసిన నాయకుడు కేసీఆర్ అని కొనియాడారు. కానీ ఇవాళ తెలంగాణ సాధించిన కేసీఆర్‌ను కేసీఆర్‌ను ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. తెలంగాణ బిడ్డలపై తుపాకీ పట్టుకుని తిరిగి.. నేడు తుపాకీరాముడు ముచ్చట్లు చెబుతున్నారని మాజీ మంత్రి ఎర్రబెల్లి మండిపడ్డారు. త్వరలోనే తుపాకీ రాముడి తుప్పును ప్రజలు వదలగొడతారని విమర్శించారు.

# ములుగులో ఉద్రిక్తత

## బీఆర్ఎస్ జెండాలను తొలగించిన గ్రామ పంచాయతీ అధికారులు



**ములుగు, నవంబర్ 29 (జనంసాక్షి) :** ములుగు జిల్లా కేంద్రంలో ఉద్రిక్తత ఏర్పడింది. దీక్షా దివస్ నేపథ్యంలో టౌన్‌లోని బస్టాండ్ నుంచి సాధన స్కూల్ వరకు జాతీయ రహదారి డివైడర్‌కు ఇరువైపులా బీఆర్ఎస్ నాయకులు బీఆర్ఎస్ జెండాలు, తోరణాలు కట్టారు. అయితే అనుమతి లేకుండా జెండాలు పెట్టారనే కారణంతో శుక్రవారం తెల్లవారుజామున గ్రామపంచాయతీ అధికారులు తొలగించారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ నాయకులు అక్కడి చేరుకుని.. సిబ్బందిని అడ్డుకున్నారు. దీంతో వారు తోరణాలను తొలగించడాన్ని ఆపేశారు. ఈ క్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బందికి, పార్టీ నాయకులు పోరిక గోవింద్ నాయక్, విజయరామ్ నాయక్, పట్టణ అధ్యక్షుడు చెన్న విజయ్ మధ్య వాగ్వాదం చోటుచేసుకున్నది. ప్రభుత్వానికి, మంత్రి సీతక్కకు వ్యతిరేకంగా పెద్దపెట్టున నినాదాలు చేశారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకోవడంతో ఉద్రిక్త పరిస్థితి ఏర్పడింది. బీఆర్ఎస్ జెండాలు, కేసీఆర్ ఫొటోల తొలగింపుపై తెలంగాణ వాదులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చంద్రబాబు వస్తే బ్యానర్లు ఉంటయి, రాహుల్ గాంధీ వస్తే బ్యానర్లు ఉంటయి, సీఎం సోదరుల పుట్టిన రోజు బ్యానర్లు ఉంటయి, డిప్యూటీ సీఎం భార్య బ్యానర్లు ఉంటయి. వీళ్లకు పర్మిషన్లు ఉండవు, ఆంక్షలు ఉండవు. కానీ తెలంగాణ ఉద్యమాన్ని మలుపు తిప్పిన కేసీఆర్ ఆమరణ దీక్ష రోజైన దీక్షా దివస్ బ్యానర్లు మాత్రం తొలగిస్తారా అని మండిపడుతున్నారు. తెలంగాణకు అడ్డం పడ్డోళ్లకు తెలంగాణలో చోటుంటది కానీ, రాష్ట్రాన్ని సాధించిన తొలి సీఎంకి చోటు లేదా అని ప్రశ్నిస్తున్నారు.

## ప్రజల్లోకి వెళ్లనున్న జగన్

- సంక్రాంతి తర్వాత నుంచి జిల్లాల పర్యటనలు

**అమరావతి, నవంబర్ 29(జనంసాక్షి) :** జిల్లాల పర్యటనలో నేతలతో నేరుగా కార్యకర్తలతోనే జగన్ సమావేశం కానున్నారు.. సంక్రాంతి తర్వాత నుంచి జిల్లాల పర్యటనలు ప్రారంభించనున్నట్లు శుక్రవారం ప్రకటించారు. ఈ పర్యటనలో ప్రతి బుధ, గురువారం కార్యకర్తలతోనే జగన్ సమావేశం కానున్నారు. పార్టీ బలోపేతానికి వారి నుంచే స్వయంగా సలహాలు, సూచనలు తీసుకోనున్నారు. ప్రతి పార్లమెంటు నియోజకవర్గాల వారీగా సమీక్షలు నిర్వహిస్తారు. అలాగే రోజుకు మూడు, నాలుగు అసెంబ్లీ నియోజకవర్గాల కార్యకర్తలతో భేటీ కానున్నట్లు జగన్ తెలిపారు. తాను జిల్లాల పర్యటనలకు వచ్చేలోగానే జిల్లా స్థాయి, నియోజకవర్గస్థాయి నుంచి మండలస్థాయి వరకు వివిధ విభాగాలకు సంబంధించిన అధ్యక్షులు, అన్ని కమిటీలు పూర్తి చేయాలని జిల్లా అధ్యక్షులకు ఇప్పటికే చెప్పామన్నారు. ఎక్కడ ఏ అన్యాయం జరిగినా దాన్ని వీడియో తీసి అప్ లోడ్ చేయాలన్నారు.

# సిద్దిపేటలో రాష్ట్ర సాధనలో దీక్ష చేయనివారు

- మాజీ మంత్రి హరీశ్‌రావు



**హైదరాబాద్, నవంబర్ 29 (జనంసాక్షి) :** తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం సిద్దిపేటలో దీక్ష చేయని మనిషే లేదని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు అన్నారు. ఉద్యమాల కోట దుబ్బాక, గజ్వేల్‌లోనూ దీక్ష చేశారని అన్నారు. సిద్దిపేటలో నిర్వహించిన దీక్షా దివాస్‌లో మాజీ మంత్రి హరీశ్‌రావు, ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్సీ యాదవరెడ్డి, ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డితో పాటు భారీగా బీఆర్ఎస్ కార్యకర్తలు హాజరయ్యారు. ఈ సందర్భంగా కేసీఆర్ చిత్రపటానికి హరీశ్‌రావు పాలాభిషేకం చేశారు. అనంతరం హరీశ్‌రావు మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమంలో మన భాగస్వామ్యం.. స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్నంత గొప్పదని చెప్పారు. రేవంత్ ఏనాడైనా జై తెలంగాణ అన్నాడా అని హరీశ్‌రావు ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డిపై ఒక్క ఉద్యమ కేసైనా ఉన్నదా అని అడిగారు. తమ మీద వందల కేసులు నమోదు చేశారని తెలిపారు. ఇచ్చిన తెలంగాణ ప్రకటనను కాంగ్రెస్ సర్కార్ వెనక్కి తీసుకున్నప్పుడు ఉద్యమం ఉవ్వెత్తున మొదలైందని.. అప్పుడు ఎమ్మెల్యేలంతా రాజీనామా చేయాలని తెలంగాణ ప్రజలు డిమాండ్ చేశారని గుర్తుచేశారు. అప్పుడు రాజీనామా చేయకుండా రేవంత్ రెడ్డి పారిపోయిండని విమర్శించారు. ఇప్పటి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కూడా రాజీనామా చేయలేదని తెలిపారు. రేవంత్ రెడ్డి మీద ఉద్యమ కేసులు లేవు కానీ.. ఓటుకు నోటు కేసు మాత్రం నమోదైందని హరీశ్‌రావు అన్నారు. అలాంటి రేవంత్ రెడ్డి కేసీఆర్ ఆనవాళు లేకుండా చేస్తారా అని మండిపడ్డారు. తెలంగాణలో రేవంత్ రెడ్డిపై మరకలు వెంటాడుతూనే ఉంటాయని అన్నారు.



# అదుపు తప్పి హైవే బ్రిడ్జి అంచుకు ఆర్‌టీసీ బస్సు

- ప్రయాణికులకు గాయాలు

**హైదరాబాద్, నవంబర్ 29 (జనంసాక్షి) :** జాతీయ రహదారి 161పై ఆర్టీసీ బస్సు ప్రమాదానికి గురైంది. సంగారెడ్డి జిల్లా ఆందోల్ మండలం కన్సాన్ పల్లి దగ్గర శుక్రవారం ఉదయం ఈ ఘటన చోటుచేసుకుంది. ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో 60 మంది ప్రయాణికులు ఉన్నారు. అయితే బస్సు బ్రిడ్జి రెయిలింగ్ పైకి ఎక్కి ఆగిపోవడంతో పెను ప్రమాదం తప్పింది. ప్రమాద సమాచారం అందిన వెంటన పోలీసులు ఘటనా ప్రాంతానికి చేరుకున్నారు. గాయపడిన ప్రయాణికులను జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉందని అన్నారు. ప్రమాదం నుంచి సురక్షితంగా బయటపడిన ప్రయాణికులను వేరే బస్సుల్లో వారి గమ్య స్థానాలకు చేర్చారు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370

# నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు

- అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలి
- గ్రానైట్ క్వారీలను ఎప్పటికప్పుడు తనిఖీలు చేయాలి.
- ప్రతి క్వారీ వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించాలి
- కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



కరీంనగర్ బ్యూరో, నవంబర్ 29 (జనంసాక్షి) : జిల్లాలో ఖనిజ అభివృద్ధి సంస్థ పరిధిలోకి వచ్చే కంకర, గ్రానైట్ తదితర క్వారీల నిర్వాహకులు ప్రభుత్వ నిబంధనల మేరకు నడుచుకోవాలని, నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. ఈ మేరకు అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని, నిబంధనలు అతిక్రమించకుండా చూడాలని ఆదేశించారు. శుక్రవారం కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో నీటి పారుదలశాఖ, భూగర్భ గనులశాఖ, రెవెన్యూ శాఖ, తెలంగాణ ఖనిజ అభివృద్ధి సంస్థ అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడారు. గ్రానైట్ క్వారీలను ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తూ, ఏలాంటి అక్రమాలకు తావు లేకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నిబంధనలు పాటించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కంకర గ్రానైట్ నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలోని ప్రతి క్వారీ ప్రవేశ ద్వారం, బయటకు వెళ్లే ద్వారంతో పాటు పరిసరాలు కవర్ అయ్యేలా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించాలని, జిల్లా కేంద్రంలోని కమాండ్ కంట్రోల్ రూమ్ కు అనుసంధానం చేయాలని 15 రోజుల్లో ఈ ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. వీటి మానిటరింగ్ ను నిర్వాహకులకు కాకుండా అధికారులు చూసుకోవాలని సూచించారు. డిఫాల్ట్ అయిన 67 క్వారీల్లో పనులు జరగడానికి వీల్లేదని ఆ క్వారీలకు వెంటనే విద్యుత్ సరఫరాను నిలిపివేయాలని ఆదేశించారు. వే బిల్లులు లేకుండా అక్రమంగా రవాణా చేస్తే సీజ్ చేయాలన్నారు. దీనిపై అటవీ, రవాణా, పోలీస్, రెవెన్యూ, ఖనిజశాఖ అధికారులతో టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయనున్నట్లు స్పష్టం చేశారు. క్షేత్రస్థాయిలో అధికారులు అన్ని రకాలుగా క్వారీలను తనిఖీ చేసి నివేదిక అందించాలని కలెక్టర్ సూచించారు. అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. సమావేశంలో ఆర్డిఓ మహేశ్వర్, మైనింగ్ ఏడి రామాచారి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## వేములవాడలో బ్లడ్ బ్యాంకుకు

# స్థలం కేటాయింపు



రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి నవంబర్ 29 (జనంసాక్షి) : వేములవాడలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో బ్లడ్ బ్యాంక్ ఏర్పాటు కొరకు శుక్రవారం ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రత్యేక చొరవతో రాజన్న సిరిసిల్ల జిల్లాకు సంబంధించిన బ్లడ్ బ్యాంక్ ఏర్పాటుకై ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో 1000గజాల స్థలం కేటాయింపు చేస్తూ స్థల ధ్రువీకరణ పత్రాన్ని సంబంధిత బ్లడ్ బ్యాంక్ నిర్వాహకులకు అందజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశాల మేరకు రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధులకు స్థల కేటాయింపు పత్రాలను అందజేయడం జరిగిందన్నారు.త్వరలోనే రెడ్ క్రాస్ సొసైటీ గౌరవ అధ్యక్షులు,రాష్ట్ర గవర్నర్ చేతులమీదుగా భూమి పూజ నిర్వహిస్తామన్నారు.ఈ బ్యాంక్ ఏర్పాటుతో వేములవాడ ప్రాంతంతో పాటు రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రజలకు అత్యవసర సమయంలో రక్తం కావాల్సిన వారికి కష్టాలు తప్పుతాయన్నారు. వేములవాడ ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిలో బ్లడ్ బ్యాంక్ ఏర్పాటుతో ఈ ప్రాంత ప్రజలకు, రాజన్న భక్తులకు అత్యవసర సమయాల్లో రక్తం సులువుగా దొరుకుతుందని,రాజన్న భక్తులతో పాటు ఈ ప్రాంత ప్రజలకు అందరికీ అందుబాటులో ఉండాలనే ముఖ్య ఉద్దేశ్యంతో వేములవాడలో ఈ బ్లడ్ బ్యాంక్ ఏర్పాటు చేయిస్తున్నమన్నారు.ప్రస్తుతానికి భవన నిర్మాణం కొరకు ఆసుపత్రి ఆవరణలో 1000 గజాల స్థలాన్ని కేటాయించడం జరిగిందని. భవన నిర్మాణం పూర్తయిన తర్వాత ఇంకా అవసరమైన స్థలం కేటాయించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు.ఈ బ్యాంకు ఏర్పాటుతో రక్త పరీక్షలు, ప్లాస్మా, ప్లేట్లెట్స్ తగ్గడం, పెరగడం, తలసేమియాతో బాధపడుతున్న బాధితులకు రక్త సమస్యలకు సంబంధించిన పరిష్కారం దొరుకుతుందన్నారు. స్థానికంగా బ్లడ్ బ్యాంకులు అందుబాటులో లేక ఇన్ని రోజులు కరీంనగర్, హైదరాబాద్ వంటి దూర ప్రాంతాలకు వెళ్లిన ఈ ప్రాంత ప్రజల రక్త కష్టాలు దీంతో తీరనున్నాయన్నారు. జిల్లాకు సంబంధించిన రెడ్ క్రాస్ సొసైటీ బ్లడ్ బ్యాంక్ ను వేములవాడలో ఏర్పాటు చేసేందుకు కృషి చేసిన సొసైటీ గౌరవాధ్యక్షులు రాష్ట్ర గవర్నర్ మరియు సొసైటీ అధ్యక్ష కార్యదర్శులకు ఈ ప్రాంత ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలిపారు.త్వరలోనే భవన నిర్మాణం చేపట్టి త్వరగా సేవలను అందుబాటులోకి తీసుకురావాలని రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులను కోరారు. ఆయన వెంట జిల్లా వైద్యాధికారి వసంతరావు ఏరియా ఆసుపత్రి సూపర్డెంట్ పెంచలయ్య సిబ్బంది పాల్గొన్నారు.

## బీసీ కులగణన కోసం

# దేశవ్యాప్త ఉద్యమం



- ప్రధాని బీసీ కులగణను అడ్డుకుంటున్నాడు
- యాచించే స్థాయి నుంచి శాసించే స్థాయికి చేరుకోవాలి
- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్

(ప్రత్యేక ప్రతినిధి / జనం సాక్షి)

బీసీ కుల గణన కోసం ఇక దేశ వ్యాప్త ఉద్యమానికి శ్రీకారం చుడతామని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అద్యక్షుడు జాజుల శ్రీనివాస్ పేర్కొన్నారు. ఆదిలాబాద్ వరకు నిర్వహించిన బీసీ కుల గణన చైతన్య యాత్ర ముగింపు సభను శుక్రవారం జిల్లా కేంద్రంలోని ప్రైవేటు ఫంక్షన్ హాల్లో నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ సమగ్ర కుల గణన నిర్వహించి బీసీల లెక్కలు తేల్చాలనిమూడు దశాబ్దాలుగా చేసిన పోరాటం నేడు తెలంగాణ రాష్ట్రంలో చేపట్టిన సమగ్ర కుటుం బ సర్వేతో ఫలప్రదమైందన్నారు. బీసీ కుల గణన చారిత్రాత్మకమైన అంశమని అన్నారు. బీసీల లెక్కలు తేలాక జనాభా దామాషా ప్రకారంబీసీల రిజర్వేషన్ తేలుతుందన్నారు. బీసీ కుల గణనను అడ్డుకోవాలని చూసిన కొన్ని శక్తులు ప్రయత్నాలు ఫలించలేదన్నారు. ఈ కోణంలోనే మహారాష్ట్ర, కేరళలో జరిగిన ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయ దుందుభి మోగించిందన్నారు. కాం గ్రెస్ అధినేత రాహుల్ గాంధీ కులగణన చేపట్టాలని పిలుపునివ్వడంతోనే రెండు రాషా ల్లో కాంగ్రెస్ విజయం సాధించిం దని, బీసీలంతా ఏకతాటిపై ఉన్నట్లుగా భావించవచ్చని ఈ విజయాలతో తేలిపోయిందన్నారు.60 శాతం బీసీలు ఉన్నా ఆర్థికంగా, రాజకీయంగా వెనకబాటు తనానికి గురవుతున్నామని తెలిపారు. రానున్న ఎన్నికల్లో రాజ్యాధికారమే లక్ష్యంగా ముందుకు సాగి బీసీల ఐక్యతను ప్రదర్శిస్తామన్నారు. రాష్ట్రం లోరెడ్డి, వెలమ కులాలతోనే రాజకీయాలు నడుస్తున్నాయని, ఒకరి తర్వాత ఒకరు పాలన సాగిస్తూ బీసీ, ఎస్సీలకు అవకాశం లేకుండా చేసున్నారన్నారు. ఇప్పటికైనా బీసీలందరు మేల్కొని జాగృతం కావాలన్నారు. చట్టసభల్లో బీసీలు అడుగు పెట్టేలా ప్రతి ఒక్కరు నడుకావాలన్నారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కులకచర్ల శ్రీనివాస్, జాతీయ విద్యార్థి సంఘం అధ్యక్షుడు విక్రమ్, గణేష్పురి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ నీలకం టేశ్వరౌడ్, జిల్లా అధ్యక్షుడు చంద్రమోహన్ గౌడ్, రాంశెట్టిన నరేందర్, వెంకటేష్, శంకర్, రాజన్న, రాజన్న యాదవ్, నరెడ్ల శ్రీనివాస్, రమేష్, రంజిత్ గౌడ్, రవియాదవ్, కార్తీక్, దత్తు, రమేషాచారి ప్రవీణ్ పాల్గొన్నారు.

# ఐటీ ఉద్యోగుల కోసం టి-సాట్ స్పెషల్ లైవ్స్

- సెమీకండక్టర్, సాఫ్ట్ స్కిల్స్ కోర్సులే ప్రధానం
- ఇంజనీరింగ్, పాలిటెక్నిక్, గ్రాడ్యుయేట్ విద్యార్థులకు ప్రత్యేకం
- నవంబర్ 30 నుండి 2025 ఏప్రిల్ 26 వరకు ప్రసారాలు
- టి.సాట్- సాఫ్ట్ నెట్ సీఈవో బోదనపల్లి వేణుగోపాల్ రెడ్డి



హైదరాబాద్, నవంబర్ 29 (జనంసాక్షి) : తెలంగాణ ప్రభుత్వ ఐటి శాఖ ఆధ్వర్యంలో ఐటి ఉద్యోగుల కోసం వీఎల్ఎస్ఐ అవేర్ నెస్ ప్రోగ్రాం పేరిట ఐదు నెలల పాటు ప్రత్యేక ప్రత్యక్ష ప్రసార కార్యక్రమాలుంటాయని టి-సాట్ సీఈవో బోదనపల్లి వేణుగోపాల్ రెడ్డి ప్రకటించారు. శుక్రవారం విడుదల చేసిన పత్రిక ప్రకటనలో ఐటి ఉద్యోగాల కోసం నిర్వహించే అవగాహన ప్రసార కార్యక్రమాల వివరాలు వెల్లడించారు. పీవీసీ(పొటానిక్స్ వ్యాలీ కార్పోరేషన్), టాస్క్(తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్), ఎస్ఐపి(అడ్వాన్స్డ్ సిస్టమ్ ఇన్ ప్యాకేజ్ టెక్నాలజీస్), టి-సాట్ (తెలంగాణ స్కిల్ అకడమిక్ అండ్ ట్రైనింగ్) సంయుక్తంగా డిజైన్ చేసిన కోర్సులను ప్రత్యేక ప్రత్యక్ష ప్రసార కార్యక్రమాల ద్వార అందిస్తున్నామన్నారు. ఐటి ఉద్యోగాల సాధనలో ప్రాధాన్యత కలిగిన సెమీ కండక్టర్ ఇండస్ట్రీ విభాగాలకు సంబంధించిన చిప్ డిజైనింగ్, ప్రొడక్షన్ కోర్సులపై ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నట్లు సీఈవో వివరించారు. ఇప్పటి వరకు విద్య, పోటీ పరీక్షలు, సాఫ్ట్ స్కిల్స్, వృత్తి నైపుణ్యం, వ్యవసాయం, ఆరోగ్యం తదితర ప్రధాన అంశాలపై అవగాహన కార్యక్రమాల ప్రసారాలు చేసిన టి-సాట్ ఐటీ ఉద్యోగాల కల్పనపైనా ప్రత్యేక అవగాహన కార్యక్రమాల ప్రసారాలు చేసేందుకు కార్యక్రమాలు రూపొందించామని, ఐటి ఉద్యోగాల్లో ప్రధాన భూమిక పోషించే చిప్ డిజైనింగ్, ప్రొడక్షన్ కోర్సులలో నిరుద్యోగ యువతకు ప్రత్యేక అవగాహన కల్పించాలని ఈ ప్రత్యేక ప్రసారాలు చేస్తున్నట్లు వేణుగోపాల్ రెడ్డి వివరించారు. రాష్ట్రంలోని ఇంజనీరింగ్ కళాశాలలకు చెందిన విద్యార్థులతో పాటు పాలిటెక్నిక్, డిగ్రీ విద్యార్థులకూ ఈ ప్రసారాలు ఉపయోగపడతాయని, ప్రతి యేటా ఇంజనీరింగ్ విద్యలో నాల్గవ సంవత్సరం పూర్తి చేసే సుమారు 3,00,000 లక్షల మంది విద్యార్థులకు ఈ శిక్షణ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. వీఎల్ఎస్ఐపై ప్రత్యేక అవగాన కార్యక్రమాన్ని నవంబర్ 30వ తేది శనివారం ఉదయం 10 గంటలకు తెలంగాణ ఐటి కమ్యూనికేషన్ల శాఖ డిప్యూటి సెక్రటరీ భవేశ్ మిశ్రా ప్రారంభిస్తారని, కార్యక్రమంలో టాస్క్ సీఈవో శ్రీకాంత్ సిన్హా, ఏఎస్ఐపి సీఈవో వెంకట సుధాకర్ సింహాద్రి, పీవీసీ ఇన్ ఛార్జ్ రవీందర్ రెడ్డితదితరులు పాల్గొంటారని, ఉదయం 10 నుండి 12 గంటల వరకు ప్రతి శనివారం టి-సాట్ నిపుణ ఛానల్ లో మరుసటి రోజు ఆదివారం సాయంత్రం విద్యా ఛానల్ లో ఏడు నుండి ఎనిమిది గంటలకు ప్రసారమౌతాయని, ఏప్రిల్ 26వ తేది వరకు ఐదు నెలల పాటు ఇదే విదంగా కొనసాగే షెడ్యూల్ ను యువత సద్వినియోగం చేసుకోవాలని సీఈవో వేణుగోపాల్ రెడ్డి సూచించారు.

# రమేష్ అరెస్టును ఖండించండి

- సీపీఐ ఎంఎల్ (ఎన్డీ)

(ప్రత్యేక ప్రతినిధి / జనంసాక్షి)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పార్టీ కార్యదర్శి కామ్రేడ్ పూనెం రమేష్‌ను గురువారం సాయంత్రం ఇల్లందు మండలం ఎల్లాపురం గ్రామంలో పోలీసులు నిర్బంధించారని, ఇప్పటికీ రమేష్ ఆచూకీని పోలీసులు ప్రకటించడం లేదని ఒక సంయుక్త ప్రకటనలో సిపిఐ ( ఎంఎల్ ) న్యూ డెమొక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు టి. శ్రీనివాస్, మంచిర్యాల జిల్లా కార్యదర్శి లాల్ కుమార్ పేర్కొన్నారు. ఆయన కుటుంబానికి కూడా సమాచారం ఇవ్వడం లేదు. చాలా ఆందోళనగా ఉందన్నారు. తనకు ప్రమాదాన్ని తలపెట్టేందుకు పోలీసులు పూనుకుంటారని అనుమానించాల్సి వస్తుందని, ఇలానే జరిగితే, ఇది వారు గౌరవిస్తున్నారని చెప్పుకుంటున్న రాజ్యాంగానికి, ప్రజాస్వామ్యానికి వ్యతిరేకమని అన్నారు. పూనెం రమేష్ దశాబ్దాలుగా ఆదివాసి ప్రజల కోసం, పేద ప్రజల కోసం ఉద్యమిస్తున్నాడు. వారి పోడు భూముల పట్టాల కొరకు పోరాడినాడు. ఆదివాసీలకు , పేద ప్రజలకు వ్యతిరేకంగా ప్రభుత్వం కొనసాగిస్తున్న అక్రమాలను ప్రశ్నించాడు. ప్రజల కోసం అనునిత్యం పోరాడినాడు. రమేష్ ను మానసిక ఒత్తిడికి, శారీరక దాడికి గురిచేయరాదు. కేసులు ఉంటే కోర్టుకి తక్షణమే అప్పగించాలి. రమేష్ ని కోర్టు కు అప్పగించేవరకు నిరసన కార్యక్రమాలు చేయాలని ప్రజలను కోరుతున్నట్లు పేర్కొన్నారు.

## ఎన్ఆర్ఐ బీఆర్ఎస్ సెల్ బహ్రెయిన్ శాఖ ఆధ్వర్యంలో దీక్షా దివస్




హైదరాబాద్, నవంబర్ 29 (జనంసాక్షి) : ఎన్ఆర్ఐ బీఆర్ఎస్ బహరేన్ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా కేసీఆర్ దీక్షా దివస్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా శాఖ అధ్యక్షులు రాధారపు సతీష్ కుమార్, ఉపాధ్యక్షులు వెంకటేష్ బొలిశెట్టి మాట్లాడుతూ 2009, నవంబర్ 29న కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్ష తెలంగాణ ఉద్యమాన్ని మలుపుతిప్పిన మర్చిపోలేని రోజు స్వరాష్ట్ర కల సాకారానికి పునాది వేసిన రోజుగా తెలంగాణ చరిత్రలో నిలిచిపోయిందని, కొట్లాడి సాధించుకున్న తెలంగాణను మేలిమి బంగారంగా మార్చుకున్నామని తెలిపారు. కేసీఆర్ పాలనలో సబ్బండ వర్గాలు సంక్షేమ ఫలాలు అనుభవించాయని, కాంగ్రెస్ ఏడాది పాలనలో తెలంగాణ లో ఎక్కడ చుసిన అర్థ నాదాలు తప్ప సంతోషాలు లేకుండా చేస్తున్నారని అన్నారు. కేసీఆర్ గారి ఆనవాళ్లు లేకుండా చేస్తా అని, ఉద్యమ నేతను ఇష్టమొచ్చినట్లు మాట్లాడడం తప్ప అంతకంటే చేసింది ఏమీలేదన్నారు. రానున్న ఎన్నికల్లో మీకు బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా వున్నారన్నారు. ఈకార్యక్రమములో ప్రధాన కార్యదర్శి మగ్గిడి రాజేందర్, అన్నారం సుమన్, కార్యదర్శులు చెన్నమనేని రాజేందర్ , సంగేపోలు దేవన్న, ఉత్కం కిరణ్ గౌడ్, చిలుకూరి రాజలింగం, వెంకటేష్, సాగర్, మహేష్, బిఆర్ఎస్ నాయుకులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి షూటింగ్ బాల్ ఛాంపియన్షిప్ పోటీలకు

# పారమిత విద్యార్థి ఎంపిక





కరీంనగర్, నవంబర్ 29 (జనంసాక్షి) : ఈ నెల 29 నుండి డిసెంబర్ 1 వ తేదీ వరకు జాతీయ షూటింగ్ బాల్ ఆద్వర్యంలో బీహార్ రాష్ట్రం లోని బుద్ధగయ లో జరగనున్న 43వ సబ్ జూనియర్ జాతీయస్థాయి షూటింగ్ బాల్ ఛాంపియన్ షిప్ పోటీలకు స్థానిక కొత్తపల్లి మండలం పద్మనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాలకు చెందిన 9 వ తరగతి విద్యార్థి రణవీర్ రాజ్ ఎంపికయ్యాడని పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపీకృష్ణ తెలిపారు. ఇటీవల కరీంనగర్ జిల్లాలో జరిగిన 43వ రాష్ట్రస్థాయి అండర్ 16 (బాలుర) షూటింగ్ బాల్ ఛాంపియన్ షిప్ పోటీలలో రణవీర్ రాజ్ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యాడని జాతీయస్థాయికి ఎంపికైన విద్యార్థులను పాఠశాల చైర్మన్ డా. ఇ ప్రసాదరావు, డైరెక్టర్స్ ప్రసూన, అనూకర్ రావు, రశ్మిత, వి.యు.యం.ప్రసాద్, ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ టి.యస్.వి.రమణ, హన్మంతరావు, ప్రధానోపాధ్యాయులు గోపికృష్ణ, సమన్వయకర్తలు రబీంద్ర పాత్రో, భవానీ, సరిత, వ్యాయామ ఉపాధ్యాయులు యస్.రాజు, పండుగ సంతోష్ లు పాల్గొన్నారు.

### పారమిత వరల్డ్ స్కూల్ విద్యార్థుల ఔదార్యం

స్థానిక అల్గునూర్ లోని పారమిత వరల్డ్ స్కూల్ విద్యార్థులు వృద్దులకు నెలకు సరిపడా సరుకులు ఇచ్చి తమ ఉదార స్వభావాన్ని చాటుకున్నారు. తెలుగు, హిందీ పాఠ్య పుస్తకాల్లో భాగంగా 7, 9వ తరగతులకు చెందిన విద్యార్థులు స్థానిక హౌసింగ్ బోర్డ్ కాలనీ లోని వీరబ్రహ్మేంద్రస్వామి వృద్ధాశ్రమం వెళ్లి అక్కడ ఉన్న సుమారు 47 మంది వృద్దులకు 10 కిలోల నూనె, సబ్బులు, అల్లం, వెల్లుల్లి సర్ఫ్, పప్పు, జీలకర్ర, చింతపండు, చాపత్త, పంచదార, పేస్టులు, పాలు, పండ్లు మొదలగునవి నిత్యావసర వస్తువులు ఇచ్చి పెద్ద మనసు ను చాటుకున్నారు. ఈ సందర్భంగా పారమిత విద్యా సంస్థల అధినేత డా.ఇ. ప్రసాద రావు విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ ప్రసాద్ వి.యూ.ఎం. ప్రిన్సిపాల్ శ్రీకర్, తెలుగు ఉపాధ్యాయులు గిరిమఠం నాగరాజు, మామిడి మాధవి, హిందీ ఉపాధ్యాయుడు ఎం.డి సాజిద్, వృద్ధాశ్రమం నిర్వాహకుడు వీరమాధవ్, పి.ఈ.టి జెట్టి శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


# రైతులను చైతన్య పరిచేందుకు కార్యాచరణ

- హైకోర్టు జస్టిస్ (రిటైర్డ్) చంద్రకుమార్



ఖానాపూర్ నవంబర్ 29 (జనంసాక్షి) : ప్రధానంగా రైతులను చైతన్యపరిచేందుకు త్వరలో కార్యాచరణ రూపొందించి ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ చంద్రకుమార్ తెలిపారు. శుక్రవారం మండలంలోని మస్కాపూర్ గ్రామ ప్రజలతో ఆయన ప్రత్యేక సమావేశమై మాట్లాడారు. ప్రజలతోపాటు రైతులు ఎదుర్కొంటున్న సమస్యల నివృత్తి కోసం పార్టీలకతీతంగా ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసి అందులో రైతులను బాధ్యులను చేస్తామన్నారు. ఈ కమిటీల ద్వారా నకిలీ విత్తనాలు, ఎరువుల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించే అవకాశం ఉంటుందని స్పష్టం చేశారు. డిసెంబర్ ఒకటో తేదీన హైదరాబాదు నగరంలోని సుందరయ్య భవనంలో నిర్వహిస్తున్న సదస్సుకు రైతులు హాజరు కవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో న్యాయవాది పరమేశ్వర్ యాదవ్, నాయకులు రవి, వెంకటేష్, నరసయ్య, తదితరులు ఉన్నారు.

# ఏసీబీకి చిక్కిన జూనియర్ అసిస్టెంట్, అటెండర్



నిర్మల్, నవంబర్ 29 (జనంసాక్షి) : జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో శుక్రవారం ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించారు. పట్టణంలోని సల్ల హరీష్ గత కొన్ని రోజులుగా తన భూమి సేత్వార్ కొరకు కార్యాలయం చుట్టూ చెప్పులు అరిగేలా తిరిగాడు, జూనియర్ అసిస్టెంట్ జగదీష్ రూ.10 వేలు లంచం ఇస్తేనే నీపని చేస్తాను అని అనడంతో సల్ల హరీశ్ ఏసిబి అధికారులను సంప్రదించి శుక్రవారం కార్యాలయంలో జగదీష్ అడిగిన రూ.10 వేల లంచం ఇస్తుండగా ఏసిబి అధికారులు రెడ్ హ్యాండ్ గా పట్టుకొని రిమాండ్ కు పంపారు.ఈమేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు జరుపుతామని తెలిపారు.